# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, డిశంబరు 13, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII సంబరు --5

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 22

**MONDAY, THE 13th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VII No. - 5**

22 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)
## ( రెండవ సమావేశపు ఐదవ రోజు )

## సోమ వారము, డిశంబరు 13, 2004

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**13-12-2004**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్

5. సభా సమక్షములో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

    2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు

7. లఘుచర్చ

    రాష్ట్రంలోని నీటి పారుదల ప్రజెక్టులను పూర్తిచేయుట, వాటికి సంబంధించిన టెండర్ల గురించి

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR.SPEAKER: I have received four notice of Adjournment Motions to-day.

First Adjournment Motion given notice of by Sri T. Devendar Goud and others regarding protection of interests of the depositors in the co-operative Urban Banks namely the Prudential and other banks - is disallowed.

Second Adjournment Motion given notice of by Sri Ch.Venkat Reddy and others regarding dis-connection of electricity not only to the Colonies of SCs and STs but also the street-lights in the State - is disallowed.

Third Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding increasing starvation deaths and suicides by the Handloom Weavers due to non-reaching of the relief measures - is disallowed and

Fourth Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding not finding a permanent solution for release of water from Sriramsagar Phase-II Flood Flow Canal to the minor irrigation tanks in the Metpally, Buggaram, Balconda and Armur Constituencies is also disallowed.

We will take-up the Question Hour.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): సార్, సార్ ... (దినపత్రికలో ప్రచురితమైన వార్తను చూపిస్తూ) ప్రూడెన్షియల్ బ్యాంకులో డిపాజిట్ చేసిన వారి గురించి ........

మిస్టర్ స్పీకర్ : ప్రూడెన్షియల్ బ్యాంక్ గురించి ఇదివరకే మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, డిస్‌అలౌ చేశాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సార్, మేము కూడా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు మంత్రిగారు. కాబట్టి స్టేట్‌మెంట్ ఇప్పిస్తే బాగుంటుంది.

MR.SPEAKER: Yes, similar Adjournment Motions were also given three days back and the same were disallowed.

శ్రీ చాడా వెంకట రెడ్డి : డిస్‌అలౌ చేశారు నిజమే. కాని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు మూడు రోజుల కిందట.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మీరు ఆదేశిస్తే, జీరో అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నాకేమి అభ్యంతరం లేదు.

MR.SPEAKER: The Government will make a statement on that. Now I will take-up the Question Hour.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు తొలగిస్తున్నారు. నిన్ననే దేవాదాయశాఖ మంత్రిగారి ముందు కూడా చర్చ జరిగింది. ఎస్.సి.లు అంతా ఆవేదనలో ఉన్నారు. గత ప్రభుత్వం ప్రకటించింది విద్యుత్ ఛార్జీలు మాఫీ చేస్తామని, అయితే జి.ఓ. తీయలేదు. అందువల్ల ఈ ప్రభుత్వం వెంటనే ఎస్.సి., ఎస్.టి. కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు తొలగింపు విషయమై స్పందించాలి.....

MR.SPEAKER: You please come under a different provision, so that I can allow you to speak. ఈ రోజు మనం సమయాన్ని పాటిద్దాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులు సామూహిక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, ఆకలి చావులకు గురవుతున్నారు. ..

MR.SPEAKER: Already some issues under Rule 304 and 74 are pending with me, therefore, I will take up them under these rules. I request you to kindly resume your respective seats. Question No. 1333.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ఉమ్మడి పాఠశాల క్యాలెండర్

ప్రశ్న నెం. 41(1333)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్), శ్రీ పి. శ్రీనివాసుల రెడ్డి(కోవూరు), శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)– గౌ.పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) ఉమ్మడి పాఠశాల క్యాలెండర్‌ను విద్యా విధానంలో చేర్చాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద కలదా?

ఆ)అయితే, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి? ఈ విషయంలో అవలంభించే ప్రమాణాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి):**

అ)అవునండీ.

ఆ) (i) 2004-05 సంవత్సరంలో అమలుపరచడానికి గాను పాఠశాల విద్యా క్యాలెండరును తీసుకు రావడానికి చర్యలను ఇప్పటికే తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలోని జిల్లా విద్యా శాఖ అధికార్లందరికీ పాఠశాల విద్యా క్యాలెండరును ఇప్పటికే తెలపడం జరిగింది.

(ii) పాఠశాల విద్యా ప్రమాణాలకు ఆవశ్యకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

(ఎ) నా లక్ష్యం, నా వాగ్దానం (పాఠశాల విద్యా శాఖలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులందరు చేసే ఒక ప్రతిజ్ఞ )

(బి) ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలలకు వేర్వేరుగా పాఠశాల పనివేళలు. గ్రామీణ పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రధాన కార్యస్థానాలకు వేర్వేరుగా పాఠశాల పనివేళలు.

(సి) వివిధ తరగతులకు టైం టేబుల్‌లో సబ్జెక్టు వారీ వెయిటేజి.

(డి) అనుసరించాల్సిన పని దినాలు, సెలవు దినాలు

(ఇ) ఆవశ్యక విద్యా కార్యక్రమం (నెలవారి)

(ఎఫ్) జారీ చేసిన పై ఇ.ఎ.పి. మార్గదర్శకాలను అమలుపరచడం

(జి) ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అనుసరించవలసిన సిబ్బంది విధానం (సిబ్బందిని హేతుబద్ధం చేయడం కోసం వినియోగించడం)

(హెచ్) పాఠశాలలో పాటించవలసిన వేడుకలు, నిర్వహించవలసిన ముఖ్యమైన దినాలు.

(ఐ) పర్యాలోచనం, పరీక్షల షెడ్యూలు.

(జె) హెడ్మాష్టర్లు మొదలైన వారందరికీ సమాచారం కోసం సర్వ శిక్ష అభియాన్ ఇంటర్‌వెన్షన్లు .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నేను ముఖ్యమైన ప్రశ్నే వేద్దామనుకున్నాను. కాని ఆన్సర్ ఎక్కువ అయిపోయింది.....

మిస్టర్ స్పీకర్ : సమాచారం పూర్తిగా ఇచ్చేశారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అదే సార్, మొత్తం ఇచ్చేసినందున కావలసిన దానిని అందులో నుండి ఏరుకోవడం కొంచెం కష్టంగా ఉంది.

అధ్యక్షా, మీ ద్వారా నేను మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, క్యాలెండర్ ఇష్యూ చేసినట్లయితే చాలా మేలు జరిగే అవకాశం ఉంది. కాని దానిని అమలు చేసే స్కూల్స్ ఎన్ని ఉన్నాయో మీరు ఒకసారి పరిశీలించారా అని మీ ద్వారా మంత్రిగారిని

కోరుతున్నాను. ముఖ్యంగా ప్రయివేట్ స్కూల్స్, ఏయిడెడ్ స్కూల్స్ సిలబస్‌ను ఏ విధంగా కంప్లీట్ చేస్తున్నారో చూడండి. డిసెంబరు కల్లా మీరు ఇచ్చిన సిలబస్‌ను కంప్లీట్ చేసేస్తున్నారు. దాని తరువాత రివిజన్స్ స్టార్ట్ చేస్తున్నారు. పిల్లల్లో టెన్షన్ కానివ్వండి, స్ట్రెస్ కానివ్వండి పెరిగేటటువంటి అవకాశం ఉంది. అదే విధంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు మనం ఏడు రకాల ఎగ్జామ్స్ కండక్టు చేస్తుంటాము. జనవరి రెండవ తేదీ నుండి హాఫ్ ఇయర్లీ ఎగ్జామ్స్ జరుగుతాయని మీరు ప్రకటిస్తే, రేపు 15వ తేదీ నుండే కండక్టు చేయబోతున్నారు. కాబట్టి విద్యార్థులు ఏ విధంగా రీకూప్ కాగల్గుతారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అదే విధంగా పుస్తకాలు, ఉపాధ్యాయులు లేకుండా ఏ విధంగా మీరు ఈ క్యాలెండర్ ఇయర్‌ను అమలుచేయదలచుకున్నారో చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే, ముఖ్యంగా ఏయిడెడ్ పాఠశాలల్లో ల్యాంగ్వేజ్ గ్రూప్స్ టీచర్లను ఎప్పటిలోగా భర్తీ చేసే అవకాశం ఉందో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా సిలబస్ చాలా ఎక్కువగా ఉంది. ఇంటర్మీడియేట్‌కు, డిగ్రీ పరీక్షలకు అయిదేసి పేపర్లు ఉంటే, పదవ తరగతి వారికి 11 పేపర్లు ఉన్నాయి. అదే విధంగా ఏయిడెడ్ టీచర్ల సంఖ్యను తగ్గించే ప్రతిపాదన మీ దగ్గర ఉన్నదా? అదే విధంగా ప్రయివేట్ పాఠశాలలు హాలిడేస్‌ను పాటించడం లేదు. దానిని వారు ఎప్పుడూ పాటించరు. వారానికి ఆరు రోజులు మాత్రమే పనిచేయవలసి ఉండగా, ఏడు రోజులు స్కూల్స్ నడుపుతున్నారు. అటువంటి వారి మీద ఏ విధమైన చర్యలు తీసుకోబోతున్నారు? అదే విధంగా ఈ మధ్య కొత్తగా ప్రయివేట్ పాఠశాలల్లో పి.ఆర్.ఓ. సిస్టమ్ అంటూ పెట్టి, ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థులను తమ పాఠశాలల్లో చేర్పించుకుంటున్నారు. అదే విధంగా ప్రస్తుతం విద్యా కమిటీలు ఉన్నాయా లేదా? ఉంటే వాటిని ఎప్పటిలోగా రద్దు చేయబోతున్నారు, లేకపోతే వాటిని కంటిన్యూ చేస్తున్నారా? అదే విధంగా కొఠారీ కమీషన్ రిపోర్టును మీరు అమలు చేస్తున్నారా లేదా? అదే విధంగా Neighbourhood పాఠశాలల విధానాన్ని మీరు తీసుకుని వస్తున్నారా లేదా? అదే విధంగా పాఠశాలలో మాతృభాష విధానాన్ని మీరు అమలు చేసే అవకాశం ఉందా లేదా? మీరు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు స్థాపిస్తూ .....

మిస్టర్ స్పీకర్ : ఇది స్కూల్ క్యాలెండర్ ఇష్యూకు సంబంధించినదండీ !

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : స్కూల్ క్యాలెండర్ అంటే సరిపోదు సార్, ఉపాధ్యాయులు లేకుండా స్కూల్ క్యాలెండర్ నడవదు.

ఉ.8.40

అదే విధంగా సిలబస్సుని ఎప్పటి కప్పుడు కంప్లీట్ చేసుకోకపోతే అది జరగదు. మంత్రి గారు సర్వశిక్ష అభియాన్ గురించి చెప్పేరు. అందుకోసం ఇవి అడగవలసిన పరిస్థితి ఉంది. ఇప్పుడు ఇంగ్లీషు మీడియం స్కూల్సు స్టార్టు చేశారు. వాటి భవితవ్యం ఏమిటి? వాటి వల్ల మనకు ఒనగూరే ఉపయోగం ఏమిటి? కార్పొరేట్ కళాశాలల్లో, పాఠశాలల్లో వీటి గురించి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. ఉమ్మడి పాఠశాల విద్యా విధానంలో స్కూల్ క్యాలెండర్‌ను చేర్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా అని అడిగితే 'అవునండీ ' అన్నాను. అలాగే ప్రతిపాదించిన చర్యలు ఏమిటని, ఈ విషయంలో అవలంభించే ప్రమాణాలు ఏమిటని అడిగితే నేను చెప్పాను, నా జవాబులోనే మొత్తం సమాచారం ఉంది. కాని అన్ని స్కూల్సులో ఉపాధ్యాయులు చాలినంత సంఖ్యలో లేరు కాబట్టి పాఠశాల సిలబసులను ఎలా పూర్తి చేస్తారని అడిగేరు గౌరవ సభ్యులు. టీచర్సును సరైన సమయంలో రిక్రూట్ చేసుకోవడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అందువల్ల విద్యా వాలంటీర్లను ఇవ్వడం జరుగుతోంది. వారి ద్వారా ఈ ఇబ్బందులను అధిగమించి పాఠాలు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికే

వివిధ వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు గాని, ప్రధానోపాధ్యాయులు గాని, ఎస్‌సిఇఆర్‌టిగాని, డిపెప్ గాని, సిటిఇ గాని, ఐఎఎస్ఇ గాని వాటిల్లో ఉండే ప్రొఫెసర్సు, స్కూలు అధికారులతో ఈ క్యాలెండరును రూపొందించడం జరిగింది. క్యాలెండరు ఈ విధంగా ఉంటుంది. ( క్యాలెండరును సభలో చూపించారు.) ఏ రోజు చెప్పాల్సిన పాఠాలు, తీసుకోవలసిన చర్యలు, పరీక్షలు అన్నీ తేదీల వారీగా ఇందులో ఇస్తాము. కొన్ని జిల్లాలలో ఇవి ప్రింటింగ్ లేదు. అయినప్పటికీ ఆదేశాలు మాత్రం వెళ్లి, వాటి ప్రకారం అక్షరాలా నడుస్తున్నాయి.

అలాగే పదవ తరగతిలో పేపర్లు ఎక్కువ ఉన్నాయని, ఏమైనా తగ్గిస్తారా అని అడిగేరు. దీని మీద సమీక్ష చేయడం జరిగింది. ఇంటర్మీడియెట్‌లో గాని, తక్కిన క్లాసుల్లో గాని తక్కువ ఉండి, 10వ తరగతిలో ఎక్కువ ఉంటే దాని మీద చర్య తీసుకుని తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. అలాగే ప్రైవేటు స్కూల్సులో హాలిడేస్ సరిగా పాటించడం లేదని అన్నారు. వాటి మీద తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాటిని సక్రమంగా పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అదే విధంగా, విద్యా కమిటీలు ఉన్నాయా లేవా అని కొందరి అనుమానం. కమిటీలు ఉన్నంతవరకూ ఉన్నాయి. వాటిని ఇంతవరకూ రద్దు చేయలేదు. కంటిన్యూ అవుతున్నాయి. కొఠారి కమిషన్ ఆధారంగా స్కూలు కాంప్లెక్సులు దీనిలో తీసుకుని అమలు చేయడం జరుగుతోంది.

ఈ క్యాలెండరు ముద్రణ అనేది అన్ని జిల్లాలలో మొదలు పెట్టి, పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. నెల్లూరులో కొంత ఆలస్యం అయినప్పటికీ ఆదేశాలు వెళ్లి, ఆ ప్రకారం వెళ్లి పనులు నడుస్తున్నాయి. ఇ.ఓ.లు, ఎం.ఇ.ఓ.లు పర్యవేక్షించి, నెలవారీ నివేదికలు, వివరాలు పంపుతున్నారు. ఉదాహరణకు ఈ క్యాలెండరు రూపొందించేక మొదటి యూనిట్ పరీక్ష జూలై మాసాంతంలోను, రెండవ యూనిట్ పరీక్ష ఆగస్టు మాసాంతంలోను, క్వార్టర్లీ పరీక్షలు అక్టోబరు 4 నుంచి 12 వరకూ రాష్ట్రమంతా ఏక కాలంలో నిర్వహించడం జరిగింది. ఈ క్యాలెండరులో నిర్దేశించిన అంశాలు, పనులు నిర్దేశించిన కాలంలోనే జరుగుతున్నాయి. నేను అనుకుంటున్నట్లు, ఇటువంటి సమగ్రమైన క్యాలెండరు ఇతర రాష్ట్రాలలో ఉన్న దాఖలాలు లేవు. మన రాష్ట్రం ఈ విషయంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, రోజు రోజుకీ పెరుగుతున్న కాంపిటీషన్సు మూలంగా స్టూడెంట్సు పైన ఉన్న వత్తిడి తగ్గించడానికి ప్రభుత్వం ఒక క్యాలెండరును తీసుకురావడం సంతోషించదగ్గది. కాని ఇది సరిగ్గా ఇంప్లిమెంటు కావడం లేదు. కాబట్టి ఇంప్లిమెంటేషను గురించి ఎంటువంటి చర్యలు తీసుకుంటున్నారు? స్ట్రిక్టుగా ఇంప్లిమెంటు చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? దీనిపైన ఏదైనా సూపర్‌విజన్ ఉందా? ఉంటే ఎన్ని స్కూల్సు పైన చర్యలు తీసుకున్నారు? స్కూలు సిలబస్సును ఏ టైములో ఏ పాఠం బోధించాలో నిర్ణయించడం జరిగింది. ఆ విధంగా ఇంప్లిమెంటు కావడం లేదు. దాని మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? కొన్ని స్కూల్సులో ఒక్కొక్క టీచరు ఉంటున్నారు. విద్యా వాలంటీర్లు ఉండటం లేదు. మండల్ హెడ్ క్వార్టర్సులో మీటింగు జరిగినా లేక సెలవు అవసరమై ఆ టీచరు పెట్టుకున్నా, స్కూలు మూత పడే పరిస్థితి ఉంది. ఇటువంటప్పుడు ఈ క్యాలెండరును ఏ విధంగా ఇంప్లిమెంటు చేస్తారు?

శ్రీ పి. శ్రీనివాసుల రెడ్డి : అధ్యక్షా, ఈ విధంగా క్యాలెండరును మొట్టమొదటగా మన రాష్ట్రంలో అమలు పరచడం చాలా అభినందించ దగిన విషయం. అప్పర్ ప్రైమరీ స్కూల్సును, ఎలిమెంటరీ స్కూల్సును, హైస్కూలు సిలబస్సును అన్ని కలిపి ఉమ్మడి క్యాలెండరును రూపొందించినా, ఇది సక్రమంగా అమలు జరగడం లేదు. అందుకు ప్రత్యేకంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : అధ్యక్షా, మంత్రి గారు క్యాలెండరు గురించి స్పష్టంగా చెప్పారు. ఈ క్యాలెండరు అమలు జరగాలంటే, పాఠశాల విద్యకు సంబంధించి అన్ని వసతులూ సమకూర్చ వలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. నేను స్పష్టంగా రెండు ప్రశ్నలు మంత్రి గారిని అడుగుతున్నాను.

ఈ రోజు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయుల పోస్టుల్లో విద్యా వాలంటీర్లను వేసి ఇంతవరకూ విద్యా విధానాన్ని నడిపించేవాళ్లం. అయితే స్కూల్సు ఓపెన్ అయినప్పుడు గత సంవత్సరం ఏ విధంగా విద్యా వాలంటీర్లను తీసుకున్నారో ఆ విధంగానే తీసుకోమని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దానికి అనుగుణంగా జిల్లా విద్యా శాఖ అధికారులు విద్యా వాలంటీర్లను నియమించారు. అయితే విద్యా సంవత్సరం మధ్యలో ఒక నిబంధన పెట్టి, ఉపాధ్యాయ పోస్టులు ఎక్కడ మంజూరు అయ్యాయో అక్కడ వాలంటీర్లను తీసి వేయమని ఆదేశాలు ఇచ్చారు. ఈ రోజు ఉపాధ్యాయుల పోస్టులు మంజూరు అయినప్పటికీ ఆ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. అక్కడ వాలంటీర్లను తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించ లేదు. అందువల్ల చాలా పాఠశాలలు మూతబడి ఉన్నాయి. దీని పైన మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలి. ఇది కూడా క్యాలెండరుకు సంబంధించిందే. ఇది సక్రమంగా అమలు జరగాలంటే ఉపాధ్యాయుల పోస్టులు, భవనాలు, అన్ని వసతులు ఉండాలి. వాలంటీర్లను తీసి వేస్తూ ఒక జీవో జారీ చేశారు. దయచేసి ఆ జీవోను రద్దు చేసి, మధ్యలో తీసివేసిన వాలంటీర్లను కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, మేడమ్ క్యాలెండర్ గురించి చెప్పారు. అది సక్సెస్‌ఫుల్‌గా అమలు కావాలంటే టీచర్సు కావాలి. విద్యాశాఖ మంత్రి గారు రాష్ట్రానికి అంతటికీ మంత్రి గారని నేను అనుకుంటున్నాను. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉన్నారు. మా అర్బన్ ఏరియాలలో విద్యా వాలంటీర్లను అన్ని చోట్లా అనుమతించడం లేదు. అలా అనుమతించకపోవడం వల్ల టీచర్సు లేక పాఠాలు చెప్పే వారు లేక, చిన్న పిల్లలకు పాఠాలు పూర్తి కావడం లేదు. క్యాలెండరు మంచి ఉద్దేశ్యంతోనే ఇచ్చారు. కాని పాఠాలు పూర్తి కావాలంటే టీచర్సు కావాలి. అర్బన్ ఏరియాల పట్ల వివక్షత ఎందుకు? పేదవాళ్ల పిల్లలకు పాఠాలు అవసరం లేదా? రాష్ట్ర ప్రభుత్వంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ సమన్వయంగా ఉండి, పై లెవెల్‌లో చేసుకోవాలి. అర్బన్ ఏరియాలు ఆ విధంగా సఫర్ కావడం మంచిది కాదు. విద్యా వాలంటీర్లను అర్బన్ ఏరియాలకు కూడా వేయాలి.

రెండవది, క్యాలెండరు పేరుతో సెలవులకు సంబంధించినంత వరకూ ఒకే పద్ధతి అందరికీ పెడుతున్నారు. కాని కొన్ని సంప్రదాయాలున్నాయి. ఉదాహరణకు, ఉర్దూ మీడియం స్కూల్సు ఉన్నాయి. వారికి రంజాన్‌కు ఎక్కువ సెలవలు ఇస్తారు. దసరాలలో ఎక్కువ వర్కింగ్ డేస్ పెడతారు. అయితే కామన్ సిలబస్ పేరుతో దసరా, సంక్రాంతి పెట్టుకుని, రంజాన్‌కు ఒకటి రెండు రోజులు మాత్రమే సెలవలు ఇస్తున్నారు. దయచేసి ట్రాడిషన్సును పాటించి, దీనిని రెక్టిఫై చేయాలని కోరుతున్నాను.

ఉ 8 . 50

డా జి కుతూహలమ్మ (వేపంజేరి): అధ్యక్షా, మంత్రిగారు , అన్ని జిల్లాల డిఇవోలకు కమీషనర్‌గారు అదేశాలు పంపామని అంటున్నారు . డిఇవోలు ఎవరికి చెప్పాలో తెలియడంలేదు . నా నియోజకవర్గంలో 5 మండలాలు ఉంటే మూడు మండలాల్లో

ఎంఇవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి . ఎంఇవో లేకుండా, ఆర్గనైజేషన్ సూపర్‌విజన్ ఎవరు చేస్తారు ? ఉన్న టీచర్లను ఎంఎల్‌వోలుగా వేసే ఆనవాయితీ గత ప్రభుత్వం నుండి ఉంది . ఉన్న టీచర్లను ఎంఎల్‌వోలుగా కొన్ని స్కూల్స్ సెలక్ట్ చేసి సూపర్‌విజన్‌కు పెట్టారు . టీచర్ పోస్టుల భర్తీకి ఆదేశాలు లేవు . ఇది కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, గత డిఎస్‌సిలో మునిసిపాలిటీస్, అంటే అర్బన్ స్కూల్స్‌లో అపాయింట్‌మెంట్స్ గురించి అందులో పెట్టలేదు . దీనిని ప్రతి మండలంలో కూడా పెడితే, మునిసిపాలిటీలలో వెంటనే తీసుకునే దానికి అవకాశం ఉందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . ఎయిడెడ్ స్కూల్స్‌కు గత రెండు సంవత్సరాల నుండి అపాయింట్‌మెంట్స్ ఇవ్వడంలేదు . ఎవరో ఒకరిద్దరు తప్పు చేశారని కొన్ని వేల మంది విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది . కనీసం ఉపాధ్యాయులు ఉండే అవకాశం లేదు . ప్రతిపక్ష నాయకుడు లేని అసెంబ్లీ మాదిరిగా క్లాసులు ఉంటున్నాయి . ఇంగ్లీషు మీడియం స్కూల్స్ గురించి, క్లాసుల గురించి మీరు ఏ చర్య తీసుకోబోతున్నారు తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చన్నాయుడు, గఫూర్, సునీతా లక్ష్మా రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కుతూహలమ్మ, వివేకానంద రెడ్డిగార్లు చాలా అనుమానాలు వ్యక్తం చేయడం జరిగింది . ....... వినండి, నేను కూడా చెప్పేది అన్నీ వాస్తవాలే, కొంచెం ఓపికగా వినండి . విద్యా వాలంటీర్ల వ్యవస్థలో పోస్టులు ఉంటేనే తీసుకోవాలనే నిబంధన లేదు . సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు ఈ రోజు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తరువాత వేసింది కాదు . టీచర్లు గానీ ఎవరెవరి ఇబ్బందుల వలన గత 15 నెలల నుండి కోర్టులో నడుస్తున్నది . దీనివలన టీచర్ల రిక్రూట్‌మెంట్, ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్ గానీ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాము . అందువలన టీచర్ల రిక్రూట్‌మెంట్ నిలిచిపోయింది . పిల్లలు ఇబ్బంది పడుతున్న పరిస్థితిలో విద్యా వాలంటీర్ల సేవలు తీసుకోమని చెప్పడం జరిగింది . అర్బన్ ప్రాంతాలలో ఆ విధంగా చేయడం జరుగుతున్నది . ఎవరు వెళ్లినా అపాయింట్ చేసున్నారు అంటున్నారు . ముఖ్యంగా విద్యా కమిటీల ద్వారా అక్కడ ఉండే హెడ్ మాస్టరు, డిఇవో దృష్టికి తీసుకుని వెళుతూ వారిని అపాయింట్ చేసుకోమని చెప్పడం జరుగుతున్నది . టీచర్ల , సంఖ్య, విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యావాలంటీర్లను నియమించడం జరుగుతోంది . ఎయిడెడ్ స్కూల్స్‌లో అపాయింట్‌మెంట్ ఇవ్వడంలేదు చాలా ఇబ్బంది పడుతున్నారు అనే ప్రశ్న వచ్చింది . ఎయిడెడ్ పాఠశాలల్లో, మనం ఒకప్పుడు ప్రైవేటుగా పాఠశాలలు ప్రారంభించినపుడు, సపోర్ట్ చేసేదానికి టీచర్లు కొంతవరకు గవర్నమెంట్ వైపు నుండి భారం భరించాము . ఇప్పుడు వాళ్లు బాగా సెటిల్ అయ్యారు . ఇప్పుడు ఇవ్వాలా, అక్కరలేదా, కంటిన్యూ చేయాలా అనే దానిపై సమీక్ష జరుగుతున్నది . నిర్ణయం తీసుకున్న తరువాత సభలో తెలియజేస్తాను . గత రెండు సంవత్సరాల నుండి ఇది జరుగుతోంది అన్నారు . మనం వచ్చిన తరువాత జరిగిన నిర్ణయాలను చెబుతున్నాను . క్యాలండరు ప్రకారం సూచనలు పాటించకపోతే, అటువంటి స్కూల్స్ మీద తప్పకుండా చర్య తీసుకుంటాము . నెలవారీ సమీక్షలో ఈ విషయం మీద అధికారులు దృష్టి పెడుతున్నారు . రిపోర్టులు కూడా వస్తున్నాయి . మనం మొట్టమొదట తొలిప్రయత్నంగా క్యాలెండరు ప్రవేశపెట్టాము . అందువలన ప్రారంభంలో తప్పటడుగులు తప్పనిసరిగా ఉంటాయి . నడక నేర్చుకున్న తరువాత అన్నీ సక్రమంగా వస్తాయి .

శ్రీ ఎం ఏ గఫూర్ : అధ్యక్షా, ఇందులో సత్యదూరమైన సమాచారం ఉంది .

మిస్టర్ స్పీకర్ : మొదటి సంవత్సరం ఇంప్లిమెంట్ చేస్తున్నామని అంటున్నారు . లోపాలు ఉంటే సరిచేస్తామని చెబుతున్నారు . You pass on the information to the Minister. మీ దగ్గర సమాచారం ఉంటే ఇవ్వండి . Q.No. 999 has been postponed at the request of the Member.

## మైలవరం, గండికోట జలాశయాలను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధిపరచుట

ప్రశ్న నెం . 43 (1240)

శ్రీ సిహెచ్ ఆదినారాయణ రెడ్డి (జమ్మలమడుగు)– గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా ః

ఎ గండికోట, మైలవరం, రిజర్వాయర్లను పర్యాటక కేంద్రాలుగా గుర్తించినప్పటికీ ఏ విధమైన మేజర్ పనులను చేపట్టని విషయం వాస్తవమేనా ?

బి ఆస్థలాలను పెద్దఎత్తున అభివృద్ధి చేయడానికి ప్రతిపాదన ఏదైనా వుందా ?

సి అయితే, వాటిని ఎప్పటికి అభివృద్ధి చేస్తారు ?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రి (శ్రీమతి జె గీతా రెడ్డి):**

ఎ అవునండీ, గండికోట ఫోర్టును, మైలవరం రిజర్వాయరును పర్యాటక స్థలాలుగా గుర్తించడమయింది . కడప–కర్నూలు సర్క్యూట్ క్రింద ప్రస్తుత సంవత్సరంలో మేజరు పనులను చేపట్టడానికి కేంద్రప్రభుత్వం మొత్తలను మంజూరు చేసింది .

బి . అవునండీ . గండికోట ఫోర్టు, కేంద్రప్రభుత్వ భారత పురావస్తు సర్వే, పరిపాలన నియంత్రణ క్రింద ఉంది . గండికోట ఫోర్టును పరిరక్షించడానికి భారత పురావస్తు సర్వే ఇప్పటికే పనులను చేపట్టింది . ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మైలవరం రిజర్వాయరులో బోటింగు సదుపాయాల కల్పన పనులను చేపట్టింది . 18 సీట్లు గల బోటును ఇప్పటికే ప్రారభించడమయింది .

సి ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, మైలవరం వద్ద పర్యాటక సౌకర్యాలను అనగా టూరిస్టు హోం, విశ్రాంతి గదులు మొదలైన వాటిని అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నది . 2006, మార్చి నాటికి పనులు పూర్తికాగల అవకాశం ఉంది

శ్రీ సిహెచ్ ఆదినారాయణ రెడ్డి ః అధ్యక్షా, కడప జిల్లా ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి జిల్లా . గండికోట ప్రాజెక్టు , మైలవరం జలాశయం మా కడప జిల్లాలో ఈ రెండు ప్రదేశాలు చెబుతున్నారు తప్ప పెద్ద ఎత్తున నిధులు కేటాయించలేదు . 2006 నాటికి పూర్తిచేస్తామని మంత్రిగారు చెప్పారు . మొన్న ప్రాజెక్టులలో భాగంగా గండికోట ప్రాజెక్టు, మైలవరం జలాశయం కంటే పైన కడుతున్నారు . ఇది చాలా పెద్ద ప్రాజెక్టు దీనికి నిధులు ఎంత మొత్తం కేటాయించుతున్నదీ మంత్రిగారు చెప్పడంలేదు . కనీసం మైలవరం జలాశయానికి రోడ్ సౌకర్యం లేదు . ఇంతేకాకుండా, రెవిన్యూ శాఖవారిని ఈ మైలవరం జలాశయానికి 8 ఎకరాలు కేటాయించమని కోరినా ఇంతవరకు కేటాయించలేదనేది వాస్తవం కాదా ? దీనితో పాటు గండికోట చాలా పెద్ద ప్రాజెక్టు 8 ఎకరాల విస్తీర్ణంలో ఉంది . ఇక్కడ ముస్లింలు, హిందువులు, క్రిస్టియన్స్‌కు దేవాలయాలలో దొంగతనం జరుగుతున్నా కూడా కనీసం సెక్యూరిటీ పెట్టిన పాపాన పోలేదు . కావున వెంటనే సెక్యూరిటీ ఏర్పాటుచేసి వాటిని పరిరక్షించాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, ఈ గండికోట విషయాన్ని చాలాసార్లు కొన్ని సంవత్సరాల తరబడి చర్చకు వస్తున్నది . ప్రశ్న వచ్చినపుడు ప్రభుత్వాలు సమాధానం చెబుతూనే ఉన్నాయి కానీ ఆచరణ లో అక్కడ ఏమీ జరగడంలేదు . మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . గండికోట పోవాలంటే రోడ్ లేదు . 10 కిలోమీటర్లు మెటల్ రోడ్‌లో పోవాలి , దొంగతనం జరుగుతున్నది, ఏ మాత్రం రక్షణ లేదు . నామినల్‌గా గైడ్ ఉంటారు , పోయి చూస్తే కొంత చెబుతారు తప్ప అక్కడ అభివృద్ధికి నోచుకోని పరిస్థితి ఉంది . ఇంతకుముందు శాసనసభ్యులు కూడా చెప్పారు , అది

ముఖ్యమంత్రిగారి జిల్లా, పర్యాటకులు చాలామంది మైలవరం, గండికోటకు వస్తున్నారు . దీనికి భారీ నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని మీ ద్వారా అడుగుతున్నాను . గతంలో మాదిరిగా కాకుండా ఖచ్చితంగా ప్రభుత్వం దీనిపై కాన్‌సన్‌ట్రేట్ చేసి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను .

శ్రీ జి వీర శివారెడ్డి (కమలాపురం): అధ్యక్షా, కడప జిల్లాల్లో ఎన్ని పర్యాటక కేంద్రాలు గుర్తించారు ?. పర్యాటక అభివృద్ధికి కడప జిల్లాలో వెన్నెల హోటల్‌ను ప్రారంభిస్తున్నారు అని చెప్పారు . ఇంతకంటే ముఖ్యమైనది ప్రొద్దుటూరులో వెన్నెల వంటి హోటల్ ఏర్పాటుచేయాలి . ఇంతేకాకుండా మైలవరంకు పోవాలంటే ఎందో అధ్వాన్నమైన రోడ్ ఉంది . గండికోట ఎంతో పురాతనమైన స్థలం, అక్కడకు పోవాలంటే ఎటువంటి సౌకర్యాలు లేవు . ఒక్క గెస్ట్ హౌస్ కూడా మైలవరంలో లేదు .
ఉ.9.00

ఎంత అద్వాన్నంగా వుందంటే, అంత అద్వాన్నంగా వుంది. గండికోట దగ్గర, మైల వరం దగ్గర, గెస్ట్‌హౌజ్ ప్రారంభించి, పర్యాటకులను ఆకర్షించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? అట్లాసే అల్లాడిపల్లె, సంగమేశ్వర దేవళాలను కూడా పర్యాటక కేంద్రాలుగా గుర్తించాలి. అక్కడ కూడా యాత్రికులను ఆకర్షించడానికి ఏర్పాట్లు చేయాలి. కడప జిల్లాలో ఏ ఏ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా గుర్తించారు ? వాటి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? అల్లాడిపల్లి, సంగమేశ్వర దేవళాలు కూడా ప్రాచీనమైనవి. వాటిని కూడా పర్యాటక కేంద్రాలుగా గుర్తించడానికి మంత్రిగారు చర్యలు చేపట్టగలరా ?

శ్రీ ఇ.ప్రతాప రెడ్డి (ఆత్మకూరు): అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్, నాకు ఒక అవకాశం ఇవ్వాలి.

MR. SPEAKER: On some other occasion you can utilize. It is very specific. Prathap Reddy garu, please take your seat.

శ్రీమతి జె.గీతారెడ్డి : సర్, ఆదినారాయణ రెడ్డి గారు ప్రాజక్ట్ గురించి, అట్లాగే నిధులు ఏమి కేటాయిస్తున్నారని, రోడ్డు లేదని చెప్పారు. ఆర్ అండ్ బి ఇంకా రోడ్‌కు సైట్ ఇవ్వలేదు, గండికోట ఫోర్ట్ గురించి కూడా సెక్యూరిటీ లేదని, దాదాపుగా వరదరాజులు రెడ్డిగారు, వారూ, ఒకటే మాట చెప్పారు. వరదరాజుల రెడ్డి గారు కూడా ఎన్ని సైట్స్ వున్నాయి, హోటల్స్ కడుతున్నారా, మైలవరం రోడ్డు చాలా అద్వాన్నంగా వుందని, గండికోట దగ్గర ఫెసిలిటీస్ లేవని చెప్పారు. అట్లాగే ఏ సైట్ డవలప్ చేస్తున్నారని అడిగారు. కడప, కర్నూలు సర్‌క్యూట్స్ గురించి మొన్ననే సి.ఎం.గారి సమక్షంలో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ చేసాను. అది చాలా డిటెయిల్డ్‌గా వుంది. It is a master-plan for the development of Kadapa. అది కావాలంటే సభ్యులు చూసుకోవచ్చు. చాలా చిత్తశుద్ధితో, ముఖ్యమంత్రిగారి జిల్లా కాబట్టి, ఇంకా అల్లసాని పెద్దన, బమ్మెర పోతన, అన్నమాచార్యులు, వీరబ్రహ్మేంద్రస్వామి గార వంటి మహనీయులు పుట్టిన ప్రదేశం కాబట్టి, దానిని బాగా డవలప్ చేయాలని మాకు కూడా వుంది. గండికోట గురించి, కడప సర్‌క్యూట్ గురించి అడుగుతున్నారు. ఫీజిబిలిటీ రిపోర్ట్‌ల ద్వారా తయారు చేసిన ప్రపోజల్స్ ఏమిటంటే, కడపలో రు.3 కోట్లతో ఒక 3 స్టార్ హోటల్‌ను కట్టాలని అనుకుంటున్నాము.

కడపలో పర్యాటకులను కాని, సందర్శకులకు కాని ఏ సౌకర్యం వుండదు కాబట్టి అక్కడ రు.50 లక్షలతో రోడ్డుకు వే సైడ్ ఎమినిటీస్ కల్పించాలని అనుకుంటున్నాము. ఆ మేరకు ప్రభుత్వ ప్రతిపాదన ఒకటి వుంది. మైలవరం రిజార్ట్‌ను కూడా డవలప్ చేయడానికి రు.1 కోటి కేటాయిస్తున్నాము. ఒంటిమిట్ట దగ్గర రు.50 లక్షలతో వేసైడ్ ఎమినిటీని, గండికోట దగ్గర రు.30 లక్షలతో టూరిస్ట్ ఫెసిలిటీస్‌ను కల్పిద్దామనుకుంటున్నాము. అట్లాగే రు.30 లక్షలతో బ్రహ్మంగారి మఠం దగ్గర టూరిస్ట్ ఫెసిలిటీస్‌ను, గండికోట-సిద్ధవటం ఫోర్ట్ వద్ద అడ్వెంచర్ టూరిజమ్‌కు ఫీజిబిలిటీ స్టడీని చేసి, క్యాంపెయిన్, ట్రక్కింగ్ వంటి సౌకర్యాలను కల్పించడానికి చిత్తశుద్ధితో ప్రతిపాదనలను రూపొందిస్తున్నాము. రోడ్డు విషయంలో ఆర్ అండ్ బి తో మాట్లాడవలసి వస్తుంది.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది ఆర్ అండ్ బి వారితోనే అవుతుంది. ఆ ప్రాజక్ట్‌ను త్వరలో అంటే, 2006లో పూర్తి చేస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, వేలాది మంది భక్తులు కాని, పర్యాటకులు కాని కర్నాటక నుంచి, మహారాష్ట్ర నుంచి మంత్రాలయానికి వస్తారు. వారందరూ అక్కడ నుంచి శ్రీశైలం వెళతారు. శ్రీశైలం దగ్గర గాజులదిన్నె ప్రాజక్ట్ వుంది. అక్కడేమైనా డవలప్ చేస్తారా అని గతంలో కూడా అడిగాను. అక్కడకు వచ్చిన వారందరూ శ్రీశైలం కూడా వస్తారు. శ్రీశైలం నుంచి మహానంది కూడా వెళతారు. శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అడిగాము. అదే విధంగా శ్రీశైలం నుంచి మహానంది వెళ్లే దారిలో వెలుగోడు రిజర్వాయర్ వుంది. అది ఒక పెద్ద రిజర్వాయర్. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వున్నపుడు రు.8 కోట్లు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం గురించి ఇచ్చిన మాట వాస్తవమా కాదా ? గతంలో ప్రభుత్వాన్ని ఇదే క్వశ్చన్‌ను అడిగినపుడు తప్పకుండా డవలప్ చేస్తామని అన్నారు. దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

డా. జె.గీతారెడ్డి : సర్, ఈ ప్రశ్న స్పెసిఫిక్‌గా కడప జిల్లాకు సంబంధించింది. కర్నూలు జిల్లా గురించి ఆయనను సెపరేట్ క్వశ్చన్ వేయమనండి, కడప జిల్లా గురించి చెప్పినంత డిటెయిల్డ్‌గా కర్నూలు గురించి కూడా చెబుతాను.

## పాతనగరంలో హెరిటేజ్ భవనాలు

ప్రశ్న నెం.14(1752)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), మహ్మద్ ముక్తాదా ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖ్వాద్రీ (చార్మినార్), మహ్మద్ మౌజుమ్ ఖాన్ (ఆసిఫ్‌నగర్)– గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలనా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ) హైదరాబాదు పాతనగరంలో హెరిటేజ్ భవనాలుగా ప్రకటించిన భవనాల జాబితా వివరాలు ఏమిటి ?

బి) వాటిని అక్రమంగా పూర్తిగా కాని, లేదా పాక్షికంగా గాని కూల్చివేసిన సంఘటనలు ఏమైనా వున్నాయా ?

సి) అయితే ఆ వివరాలు ఏమిటి, బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యలు ఏమిటి ?

**మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

ఎ) 56 భవనాలు వున్నాయి. జాబితాను అనుబంధంలో తెలియజేయడమైంది.

బి) అవునండి

సి) 1. ఛార్మినార్ సమీపాన గల మొఘల్‌పురాలో వున్న మల్వాలా ప్యాలెస్‌ను యజమానులు పాక్షికంగా కూల్చివేసారు. తదుపరి కూల్చివేతను నిలిపివేస్తూ ఎం.సి.హెచ్. చర్య తీసుకున్నది.

2. మలక్‌పేట టి.వి.టవర్ సమీపాన వున్న ఆస్మాన్‌ఘడ్ ప్యాలెస్‌ను యజమానులు పాక్షికంగా కూల్చివేసారు. తదుపరి కూల్చివేతను, నిర్మాణం పనిని ఆపివేయడానికి ఎం.సి.హెచ్. చర్య తీసుకున్నది.

SRI AKBARUDDIN OWAISI: Sir, firstly through you I would like to ask. I am not able to understand who is going to give answer to my question. Do the heritage monuments and archaeological monuments come under Tourism or Municipal Administration Department? Going further ahead with my question regarding the list of buildings of heritage a list has been given to me. It is unfortunate that the Taj of South, which is Pyga Tomb's name is not mentioned in the list. It may be matter of human error or mistake or forgotten to mention. A few points are there. There are so many

places - 137 monuments which are declared as heritage. The question is inspite of being declared as heritage monuments the owners are selling those properties and as a result the monuments are getting demolished.

In the answer the names of Malwa Palace and Asmangadh Palace are mentioned. Regarding Malwa Palace for the last five years on the Floor of the House the MIM Party raised it not once or twice but four times. We have made request to the then Government and told that the heritage buildings were in the process of getting demolished but no action has been taken. What action has been taken against the Officers because of whose negligence the demolition has taken place? The Act of HUDA clearly says. "Anyone who 'destroys, removes, injures, alters, defaces, imperils or misuses a protected monument' or 'removes from a protected monument any sculpture, carving, image, bas-relief, inscription' etc., is punishable with imprisonment which may extend to three months or with a fine which may extend to Rs. 5,000/- or both. Damaging a monument is also deemed a cognizable offence." This very clearly says. I am not able to understand which Minister is going to give answer - whether the Minister for Tourism or Minister for Municipal Administration.

MR. SPEAKER: The Minister for Municipal Administration will answer your queries.

SRI AKBARUDDIN OWAISI: My question is very vast. Is the concerned Minister making note? The HUDA is pleased to declare heritage monuments.

ఉ.9.10

Sir, it is so unfortunate to know about an incident. The HUDA office is a very beautiful heritage building and just opposite it a 3-storeyed and 4-storeyed building has come up. When HUDA cannot protect its own office, how do we believe that HUDA will protect the other monuments? The Law is very clear. HUDA itself communicated the law. It says, "Heritage Precinct is an entire zone, designated as such, which is to be conserved in entirety, including its surroundings, and not merely the notified heritage buildings in that zone."

MR.SPEAKER: You have made your point clear.

SRI AKBARUDDIN OWAISI: Sir, we are here to save the culture and heritage of Hyderabad. Already Telangana has lost its heritage and it has been captured by Andhras. Whatever is left we have to protect. Sir, I have so many things to ask. Please give me a chance to complete.

MR.SPEAKER: This is Question Hour. You limit your question to the issue only.

SRI AKBARUDDIN OWAISI: I am not making any allegation or counter-allegation, Sir. Since six days we have been discussing only irrigation, this and that. There are so many other issues. Power is there. Farmers' suicide is there. We are not discussing. I request you to please give me some time.

Sub-section of this regulation states that "Buildings included in Heritage Precincts (HPs) shall maintain the skyline in the precinct (without any high-rise development) as may be existing in the surrounding area, so as not to diminish or destroy the value and beauty of the said listed HB/HP. The development therein shall be in accordance with the guidelines framed by Vice-Charman (VC), HUDA in consultation with Heritage Conservation Committee (HCC). HCC is appointed by the State Government."

Sir, this is an Act. HUDA itself is not following the Act. Secondly about Paiga Tombs in Old City. It is supposed to be the Taj of South. Such a beautiful structure it is. Recently a few toilets were built. There is no maintenance. We have to protect it. We have heard that about four days back a question was raised in Parliament and that it was answered that Charminar will have pedestrian zone and that it would be declared very soon. It will have pedestrian zone. In between pedestrian zone also so many heritage monuments have come up. What is the Government going to do? Are they going to

destroy or protect the monuments? Also Pattar Ghatti is such a beautiful shopping area. It has very beautiful arches. But the Municipal Corporation, just for the sake of some extra income, are giving permission for shops. The shop-owners are destroying the beautiful arches. They are covering the full arches. Why don't you stop it when there is a law?

Sir, I have visited Europe. All the heritage monuments there are protected in such a way that not only they are protected, but the owners of monuments are given incentives and exemption of taxes. Power is given free. There is no property tax. Every year sufficient Budget is allocated to protect the monuments. Why not we also come up with such a proposal to save the heritage buildings?

MR.SPEAKER: We are in Question Hour. I do appreciate your anxiety. But there is time factor.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మా యం.సి.హెచ్ పరిధిలో 56 బిల్డింగ్స్ మాత్రమే హెరిటేజ్ భవనాల క్రింద ఉన్నాయి. మిగతావి ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌వారు ప్రొటెక్ట్ చేస్తున్నారు. They are protecting them. They are under the control of other Departments. వీటన్నింటిని మేము ప్రొటెక్ట్ చేస్తున్నాము. మా నోటీస్‌కి రాగానే immediately our department has stopped the demolition. They went to Court. Court also gave a judgment in favour of the Municipal Corporation and the Corporation has taken action to protect the buildings and arranged a picket with the help of the Police Department. Hon'ble Member raised so many issues. He may come up with separate questions. Every detail is not here. Hereafter we will take every action to protect such historical buildings.

MR.SPEAKER: Government said that they will take adequate care to ensure protection of such buildings.

SRI AKBARUDDIN OWAISI: Government says that they will take action. My question is what action has been taken against those officers who have failed to protect the monuments? Let all of our political leaders go there and visit the places. Malwala Palace is there. Osman Gadh is there. There is no palace left. Houses have come up. Drainage has come. Electricity has been given. One more thing. New survey should be carried out declaring new monuments as heritage buildings. In Banjara Hills a building by name Kohinoor building is there. The owner of building G.V.K.Reddy was given an award for maintaining the beautiful heritage building. But because of that, the building has not been included in the heritage list. A beautiful shopping mall is coming up. I want to know how many other buildings are going to be affected. What action has the Government taken in this regard. I want that action should be taken against the officers concerned.

మిస్టర్ స్పీకర్: వారు అడిగేది (1) హెరిటేజ్ బిల్డింగ్స్ రీసర్వే (2) పొరపాటు చేసిన అధికారుల మీద ఏమైన చర్య తీసుకుంటారా?

శ్రీ కోనేరు రంగారావు: పొరపాటు చేసిన అధికారుల మీద తప్పకుండా చర్య తీసుకుంటాము. మేమంతా కూర్చొని మా కంట్రోల్‌లో రావడానికి ఎన్ని బిల్డింగ్స్ ఉన్నాయో చూసుకొని అవన్నీ మా ఆధీనంలోకి రావడానికి చర్య తీసుకుంటాము. వీటన్నింటికి ప్రొటెక్షన్ ఇవ్వడం కూడా జరుగుతుంది. భవిష్యత్తులో తగు చర్య కూడా వీటి మీద తీసుకుంటాము.

( అంతరాయం )

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, సెక్రటేరియట్ బిల్డింగ్‌లో కూడా ఇదే సమస్య తలెత్తింది.....

( అంతరాయం )

SRI AKBARUDDIN OWAISI: How did they abolish the building, Sir? We are losing so many beautiful heritage buildings. If not we, who is going to protect them? Even Secretariat Building also is affected.

శ్రీ పి. జనార్ధన రెడ్డి(ఖైరతాబాద్)ః 10 మందికి సప్లిమెంటరీ ఇస్తారు. ఇది ముఖ్యమైన ఇష్యూ. నాకు అవకాశం ఇవ్వండి...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః హెరిటేజ్ మాన్యుమెంట్స్‌ని మళ్లీ రీసర్వే చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఆ విధంగా చర్యలు తీసుకుంటాము. 1997లో సర్వే జరిగింది. మళ్లీ ఇప్పుడు మేము రీసర్వే చేయిస్తాము. ఎన్ని హెరిటేజ్ బిల్డింగ్స్ మహానగరంలో ఉన్నాయో, అవన్నీ కూడా సర్వే చేయించి, ప్రొటెక్షన్ ఇస్తాము. కొన్ని బిల్డింగ్స్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ క్రింద ఉన్నాయి, కొన్ని బిల్డింగ్స్ ప్రొటెక్షన్‌లో ఉన్నాయి. కొన్ని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌వారి కంట్రోల్‌లో ఉన్నాయి. ఇవన్నీ కూడా స్టడీ చేసి చర్చించి మా యం.సి.హెచ్ పరిధిలో ఉన్న బిల్డింగ్స్ అన్నింటికి తప్పకుండా ప్రొటెక్షన్ ఇస్తాము. ఇప్పుడు రెండు బిల్డింగ్స్ డెమాలిష్ చేయడానికి ప్రయత్నిస్తే మా డిపార్ట్‌మెంట్‌వారు దానిని నిలిపివేశారు. అతను కోర్ట్‌కి వెళ్లారు. కోర్ట్ వారు డెమాలిష్ చేయడానికి హక్కు లేదని చెప్పడం జరిగింది. ఆ మేరకు ప్రభుత్వానికి ఒక ఆర్డర్ వచ్చింది. వెంటనే మా డిపార్ట్‌మెంట్ పికెటింగ్ పెట్టి ఆ బిల్డింగ్స్‌ని కాపాడుకోవడం జరుగుతోంది. మిగతా వాటిని కూడా కాపాడతాము. వీటిని ప్రొటెక్ట్ చేయడానికి నిధులు ఉన్నాయి. అవసరమైతే మళ్లీ గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ బిల్డింగ్స్ అన్నీ రీసర్వే చేయిస్తాము.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you I request the Government to establish a permanent committee, authority or body to protect all the heritage buildings and allot some Budget to renovate these buildings.
ఉ.9.20

శ్రీ కోనేరు రంగారావు :- బడ్జెటు ఉంది. ప్రొటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకొంటాము.

మిస్టర్ స్పీకర్ :- మీ శాఖ పరిధిలో ఉన్న ఉన్న పురాతన చారిత్రాత్మక కట్టడాలే కాక, మిగతా శాఖల పరిధిలో ఉన్న వాటి విషయంలో కూడా, ఆయా శాఖల సమన్వయంతో ఒక కమిటిని ఏర్పాటు చేసి, పురాతన చారిత్రాత్మక కట్టడాలను రక్షించడానికి చర్యలు తీసుకొంటారా ?

శ్రీ కోనేరు రంగారావు :- తప్పకుండా ఆలోచిస్తాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు 56 హెరిటేజ్ భవనాలు ఉన్నట్లు చెప్పారు. కూకట్‌పల్లిలో కూడా హెరిటేజ్ బిల్డింగ్ ఉంది. దీని రక్షణ నిమిత్తం చర్యలు తీసుకొంటారా? ఫలక్‌నుమా ప్యాలెస్ అతి సుందరమైన పూరతనమైన భవనం. దాన్ని హోటల్ వారికి లీజ్‌కి ఇచ్చిన మాట వాస్తవమేనా? ఇస్తే, అలా లీజ్‌కి ఇవ్వవచ్చా. లీజ్‌కి ఇవ్వడం వల్ల, వారు ప్యాలెస్ భవనాన్ని వారికి అనుగుణంగా కొన్ని మార్పులు చేస్తూ భవన నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతోంది. వీటి విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ ప్రాంగణంలో ఉన్న అతి పురాతనమైన భవనాన్ని కూల్చడానికి ప్రయత్నిస్తున్నారు. అది ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, చారిత్రాత్మక పురాతన భవనాల్ని కూల్చడానికి ఎవరికీ అధికారం లేదు. డిపార్ట్‌మెంట్ వారికి తెలియకుండా కూల్చేస్తుంటే చర్యలు తీసుకొంటున్నాము. ప్రాచీన, చారిత్రాత్మక భవనాలు కొన్ని మా శాఖ పరిధిలోనూ, ఇతర శాఖల పరిధిలోనూ ఉన్నాయి. అన్ని శాఖల వారం కలిసి, సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని, చర్చించి, ప్రాచీన చారిత్రాత్మక భవనాలకు కావాల్సిన రక్షణను కల్పించడానికి ప్రభుత్వం తప్పకుండా అన్ని చర్యలు తీసుకొంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి :- సెక్రటేరియట్‌లో బిల్డింగ్ కూల్చడానికి చర్యలు తీసుకొంటున్నారు.

శ్రీ కోనేరు రంగారావు :- కోర్టు వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం, చర్యలు తీసుకోడానికి మేము నోటీస్‌లు జారీ చేశాము. తప్పకుండా చర్యలు తీసుకొంటాము. అలాగే ఫలక్‌నుమా ప్యాలెస్ విషయంలో కూడా, కట్టడాలను కూల్చడానికి గాని, మరో కార్యక్రమం చేయకుండా గట్టి చర్యలు తీసుకొంటాము.

## గోదాముల నిర్మాణములో అవకతవకలు

ప్రశ్న నెం.45(1143)

శ్రీ డి. రాజశేఖర్ (కంకిపాడు)- గా.న ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) గ్రామీణ భండార్ యోజన క్రింద మార్కెటింగ్ శాఖ గోదాముల నిర్మాణాన్ని చేపట్టిన విషయం వాస్తవమేనా?

బి) కొన్ని ప్రాంతాలలోని అట్టి గోదాముల నిర్మాణంలో నియమ, నిబంధనలను ఉల్లంఘించిన విషయం, వాటిని ఉపయోగించడం లేదనే విషయం కూడా వాస్తవమేనా?

సి) అయితే, అందుకు బాధ్యులైన అధికారులపై తీసుకున్న చర్యలు ఏమిటి?

**ముఖ్యమంత్రిగారి తరపున పంచాయితీరాజ్ శాఖామాత్యులు ( శ్రీ జె.సి. దివాకరరెడ్డి )ః**

ఎ) అవునండి

బి) లేదండి

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని రాజశేఖర్ :-అధ్యక్షా, మంత్రిగారు 'ఔనండి' 'లేదండి' అని సమాధానం చెప్పారు. జూలై మాసంలోనూ, మరియు ఈనాటి 'ఈనాడు' దినపత్రికలోనూ, మార్కెటు యార్డుల నిర్మాణాల నిమిత్తం పెద్ద పెద్ద ఆర్టికల్స్ వచ్చాయి. రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల పరిధిలో 1200 గోదాములు ఉన్నాయి. వీటిలో 40% ఆక్యుపేషన్‌లో ఉండగా, మిగిలిన 60శాతం ఖాళీగా ఉన్నాయి. 'గ్రామీణ భండార్ యోజన' పథకం క్రింద, కేంద్ర ప్రభుత్వం 25శాతం సబ్సిడీ ఇస్తుంటే, మళ్లీ మార్కెట్ యార్డుల్లో 300 గోడౌన్స్‌ని కట్టారు. రేకులతో కట్టాల్సిన గోదాములను స్లాబ్స్‌తో నిర్మించడం జరిగింది. ఈ వ్యవహారంలో వంద కోట్ల రూపాయల అవకతవకలు జరగడం వల్ల 'కాగ్' తప్పుపట్టింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. విచారణ నిమిత్తం గత ప్రభుత్వం ఈ వ్యవహారంలో ఎవరైతే అధికారులు స్లాబ్స్‌ని వేయడానికి అనుమతినిచ్చారో

వారితోనే ఒక కమిటిని వేసింది. అనంతరం ఆ రిపోర్టుని బుట్ట దాఖలు చేశారు. ఆ రిపోర్టు ప్రకారంగా ఒక ఎ.ఇ.ని సస్పెండ్ చేశారు. నిబంధనల ప్రకారం తుఫానుకు గురయ్యే ప్రాంతాల్లోనే గోడౌన్లను స్లాబ్‌తో నిర్మించాల్సి ఉంది. ఈ నిబంధను అతిక్రమించి చిత్తూరు జిల్లాలోని శ్రీకాకుళం తదితర ప్రాంతాల్లో 15 నుండి 20 గోడౌన్స్‌ని నిర్మించారు. అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఈనాడు దినపత్రికలో చెప్పిన విధంగా అవినీతికి నిల్వలే తప్ప ఎందుకూ పనికి రావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా గోడౌన్స్ పరిస్థితి ఇలాగే ఉంది. గత ప్రభుత్వం ఉల్లిపాయల నిల్వల నిమిత్తం గోడౌన్స్ కట్టించింది. అవి నిరుపయోగంగా ఉన్నాయి. దాదాపు 250 కోట్ల రూపాయల వరకు ఫ్రాడ్ జరిగింది. దీని విషయమై మంత్రి గారు సవివరమైన సమాధానం చెప్పాలి. నేను అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, సీనియర్ అధికారులను రక్షించే ప్రయత్నం చేయవద్దని చెపుతున్నాను. ఈ శాఖతో సంబంధం లేని ఒక సీనియర్ అధికారితో పూర్తిస్థాయి విచారణ జరిపించి, ఈ వ్యవహారంలో జరిగిన అవినీతిని బయట పెట్టాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులకు ఆ రకమైన ఫిగర్స్ ఎలా వచ్చాయో నాకు అర్థం కావడం లేదు. లోన్‌గా రూ.260కోట్లు వచ్చింది. అందులో రూ.150కోట్ల అవినీతి జరిగిందంటే వినడానికి నమ్మడానికి కూడా వీలు లేదు. గతంలో అభియోగం వచ్చిన మాట వాస్తవం. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ వారిచే యింక్వైరీ చేయించాము. వారు ఈ వ్యవహారంలో తప్పులు జరగలేదని చెప్పడం జరిగింది. ప్రభుత్వం హై లెవల్ కమిటి ని ఏర్పాటు చేసి యింక్వయిరీ చేయించింది. వారు ఏమీ లేదని చెప్పారు. సభ్యులు ఒక ఎ.ఇ.ని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. నాకు తెలిసినంత వరకు ఎ.ఇ.ని ఎవర్నీ సస్పెండ్ చేయలేదు. ఏ అధికారిని సస్పెండ్ చేయలేదు. ఏ అధికారి సెలవుపై వెళ్లలేదని తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ :- అధ్యక్షా, ఎ.ఇ.ని సస్పెండ్ చేసి చేతులు దులుపుకొన్నారని పేపర్‌లో చాలా క్లియర్‌గా వచ్చింది. 'కాగ్' కూడా ఈ వ్యవహారంలో తప్పు పట్టింది. గత ప్రభుత్వం ఎంక్వైరీ కమిటిని వేసింది. ఇప్పుడు మీరు ఏమీ జరగలేదని సమాచారం చెపితే ఎట్లా? ఈ రోజు పేపర్‌లో కూడా ఒక ఆర్టికల్ వచ్చింది. మీరు ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారితో విచారణ చేయించండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఎంక్వైరీ వాస్తవానికి అవసరం లేదు. సభ్యులు కాదు, కూడదు, ఎంక్వైరీ కావాలంటే, ఎంక్వైరీ చేయించడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

## అనావృష్టి సహాయ చర్యలకై ఆర్థిక సహాయం

ప్రశ్న నెం. 46(1380)

శ్రీఎన్.జనార్ధనరెడ్డి, శ్రీ పి.కేశవ్(ఉరవకొండ), శ్రీ పి. రంగనాయకులు(హిందూపూర్), శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), శ్రీమతి ఏ. ఉమా మాధవరెడ్డి (భువనగిరి)- గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. అనావృష్టి సహాయం నిమిత్తం రూ.315 కోట్ల సహాయాన్ని విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందా ;
బి. అయితే, కేంద్రం ఆ నిధులను మంజూరు చేసిందా ; సి. లేనట్లైతే, రాష్ట్రంలో అనావృవిష్టి పరిస్థితిని అధిగముంచడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలేమిటి ?
సి. లేనిచో, రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వ తీసుకున్న చర్యలెవ్వి?

**రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు )ః**

ఎ. రాష్ట్రంలో ప్రస్తుత అనావృష్టి పరిస్థితిని ఎదుర్కొనటానికి జాతీయ విపత్తు అగంతుక నిధి నుండి రూ.1200 కోట్ల సహాయాన్ని మంజూరు చేయవలసిందిగాను 22.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని విడుదల చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

బి. రాష్ట్ర ప్రభుత్వం సహాయం కొరకు చేసిన అభ్యర్ధన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది.

సి. రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత అనావృష్టి పరిస్థితిని తగ్గించటానికి వివిధ అనావృష్టి సహాయక చర్యలను చేపట్టేందుకు 2004-05 లో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది మొత్తాలను విడుదల చేసింది.

వ్యవసాయానికి రూ.149 కోట్ల 48లక్షలు , ఆనిమల్ హస్బెండరీకి రూ.20 కోట్ల20 లక్షలు, రూరల్ వాటర్ సప్లై కోసం రూ.113కోట్ల 20 లక్షలు, సోషల్ సెక్యూరిటీ మెజర్స్ క్రింద రూ.350 లక్షలు, స్పెషల్ న్యూట్రీషియన్ ఫర్ ఉమెన్ అండ్ ఛైల్డ్ కోసం రూ.41కోట్ల 50లక్షలు, పవర్ జనరేషన్ క్రింద అడిగాము. దీనికి సంబంధించి, ప్రభుత్వం నుండి ఇప్పుడే ఒక సమాచారం వచ్చింది. 2లక్షల20వేల మెట్రిక్ టన్నుల బియ్యాం గింజలను డ్రౌట్ ప్రోన్ ఏరియాలో విడుదల చేయడానికి గాను సమాచారం ఇచ్చారు. ఈ ప్రశ్నకు సమాధానం, శాసనసభకి పంపిన సమాధానంలో లేదు. రెండు రోజుల క్రితమే వచ్చింది. నిధులకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి సమాచారం లేదు.

ఉ.9.30

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రం 4 సంవత్సరాలుగా వరుసగా కరువుకు గురి అయింది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇంకా వీరు ఇప్పుడు ప్రకటించిన కరువు మండలాలే కాకుండా , ఇంకా కరువు మండలాలుగా ప్రకటించని మండలాలు చాలా ఉన్నాయి. రాష్ట్రంలో కరువు చాలా ఎక్కువగా నెలకొని ఉంది. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? ఇప్పుడు మీరు కరువు మండలాలు ప్రకటించిన వాటిని కాకుండా , కరువు నెలకొని ఉన్నప్పటికీ కరువు మండలాలుగా ప్రకటించని మండలాలను కూడా కరువు మండలాలుగా మీరు ప్రకటిస్తారా? అందుకు ఏమైనా పరిశీలిన చేస్తున్నారా? తర్వాత సెంట్రల్ నుంచి డ్రౌట్ ప్రోన్ స్కీం వచ్చి దాదాపు ఇప్పటికే రెండు నెలలు అయింది. ఇంతవరకూ కరువుకు ఎలాంటి సహాయం కేంద్ర ప్రభుత్వం ప్రకటించలేదు. కానీ మంత్రి గారు 2.2 లక్షల టన్నుల బియ్యాం అని ఈ నాడు చెబుతున్నారు. ఇంతకు ముందు 1.82 టన్నులు , అంటే ఏప్రిల్, మే మాసాలలో ఇచ్చిన దానిని కలిపి చెబుతున్నారా? లేక సెపరేట్‌గా ఇచ్చారా? డబ్బు ఎంత ఇచ్చారో తెలియజేయవలసిందిగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ముఖ్యంగా ఈ కరవు పరిస్థితుల వల్ల రాష్ట్రంలో పంటలకు జరిగిన నష్టం ఎంత? ఎన్ని వందల కోట్ల రూపాయలను రైతులు నష్టపోయారు? ఆ నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఈ ప్రభుత్వం ఇస్తున్నదా?

అలాగే గతంలో ఇచ్చిన బియ్యం 1.82 టన్స్‌ను లిఫ్ట్ చేశారా? కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిందా? ఎప్పుడు లిఫ్ట్ చేశారు? గ్రామీణ వారీగా పంపిణీ చేశారా? అక్కడ చేసిన వర్క్స్‌ను వేటినైనా ఐడింటిఫై చేశారా? ఇంతవరకూ ఏవైనా పనులు ప్రారంభించారా? అక్కడి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మరి అలాంటి పేదలు, నష్టపోయిన వారికి ఉపాధి కల్పించారా? ఆ విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? వస్తే ఈ రోజు ఏదో మొక్కు బడిగా ఏదో ఒకటి రెండు మండలాలలో గ్రామాలలో చేయడం కాదు. అన్నిటికీ చేయాలి. ఈ రాష్ట్రంలో కేవలం 8 జిల్లాలలో ఫుడ్ సెక్యూరిటీ స్కీం చేపట్టడం జరుగుతోంది. అలా కాకుండా మిగతా ప్రాంతాలలో కూడా కలిపి కావలసిన వారికి అవకాశం కల్పిస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా ఈ నాడు రాష్ట్రంలో గత 4 సంవత్సరాలుగా వరుసగా కరువు నెలకొని ఉంది. 6 నెలలలో ఎంత మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారు? ఎంతమందికి మీరు ఇంతవరకూ సహాయం అందించారు. ఎంతమంది ఆకలి చావులకు గురి అవడం జరిగింది. చేనేత రంగంలో కూడా కరువు ఉంది. రోశయ్య గారి నియోజక వర్గంలో కూడా ఎన్నో సంఘటనలు జరిగాయి. చేనేత రంగంలో కార్మికులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు.. మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇది చాలా సీరియస్ మాటర్ అండీ. చాలా చాలా చిన్న చిన్న విషయాలకు గంటలగంటలు సమయం ఇచ్చారు. ఇది చాలా ముఖ్యమైనది. దీనికి తమరు సమయం ఇవ్వాలి. దయచేసి ఈ కరువు గురించి మనం చర్చించవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాబట్టవలసిన బాధ్యత మాకు ఉంది. అందువల్ల సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

ఆత్మ హత్యలను , ఆకలి చావులను నివారించడానికిగాను ఈ ప్రభుత్వం ఏమి చర్యలు చేపట్టిందో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

మేఘ మధనం అన్నారు. నాకు అర్థం కావడం లేదు. ఇంద్రజిత్ గారు సభలో లేరు, ఆయన ఇప్పుడే లోనికి వస్తున్నారు. ఆయన మేఘాలలో ఉన్నారు. మేఘ మధనం చేశారు. కానీ ఒక్క చుక్క నీరు కూడా కిందకు రాలడం లేదు. దానికి గాను రూ. 12 కోట్ల ను ఖర్చు పెట్టారు. ఆ నాడు అసెంబ్లీలో వారు ఈ విషయమై చెబుతూ ఉంటే మేము చాలా సంతోషించాము. గత ప్రభుత్వం ఈ మేఘ మధనంలో ఫెయిల్ అయింది. మేము మేఘ మధం చేస్తున్నాం, ఎలా ఉంటుందో చూడండని వ్యవసాయ శాఖా మంత్రి గారు అనాడు చెప్పారు. మేము నిజంగా మా జిల్లాకు చాలా మేలు జరుగుతుందని ఆశించాము. మేఘ మధనం జరిగింది. కానీ భూమి మీదకు చినుకు పడిన సంఘటన ఎక్కడా లేదని నేను మనవి చేస్తున్నాను.

అదే విధంగా మంచి నీటి సమస్య. ఈ నీటి ఎద్దడి ఎంతో తీవ్రంగా ఉంది. ఈ ఎద్దడిని మనం తప్పుకోవాలంటే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? రూ. 126 కోట్ల రిలీజ్ చేశాం అంటున్నారు. ఎప్పుడు రిలీజ్ చేశారు? ఎండాకాలంలో రిలీజ్ చేసినప్పటికే, ఎన్నో గ్రామాలలో బోర్ వెల్స్ ఎండిపోయి నీటి కొరత ఏర్పడిన పరిస్థితులు ఇప్పుడు ఉంది. చాలా ప్రాంతాలలో బోర్స్‌లో నీరు ఇంకి పోయి ఉంది.

మిష్టర్ స్పీకర్ : జనార్ధన రెడ్డి గారూ, మీరు ప్రశ్నలు అడగాలి. అప్పుడు జవాబు వస్తుంది. సమాధానం వచ్చే విధంగా ప్రశ్నలు వేయండి.

డా. ఎన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, నేను ప్రశ్న రూపంలోనే అడుగుతున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం . ఈ రాష్ట్రంలో ఉన్న రైతులకు, పేద ప్రజలకు సంబంధించిన ప్రశ్న. పశుగ్రాసం లేని పరిస్థితులున్నాయి. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని ఈ ప్రభుత్వం అందజేస్తున్నదా లేదా? రైతు ప్రభుత్వం అని చెబుతున్న ఈ ప్రభుత్వం రైతులకై ఏమి చర్యలు తీసుకుంటున్నదని మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. మంచి నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. లక్షలాది రూపాయలను ట్రాన్స్‌పోర్టేషన్‌కు ఖర్చు పెడుతున్నారు.

మిష్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, ఇది ప్రశ్నా సమయం . తమరు ప్రశ్న వేస్తే మంత్రి గారి నుంచి సమాధానం వస్తుంది. దయచేసి , వరుసగా 1, 2, 3 ప్రశ్నలుగా వేయండి. ఇక మనం కరువుకు సంబంధించి డిస్కషన్ చేయాలని బి.ఎ.సి. లో నిర్ణయం చేశాము. అది వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. ఇప్పుడు ప్రశ్నలు మాత్రమే అడగండి. ఇది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అసిస్టెన్స్‌కు సంబంధించిన ప్రశ్న. దాని గురించి మాత్రమే మీరు ప్రశ్న వేయండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : ఈ రాష్ట్రంలో అన్ని మండలాలనూ కరువు మండలాలుగా ప్రకటిస్తారా? మంచి నీటి కోసం మీరు ఇచ్చిన నిధులు సరిపోవడం లేదు. ఆ నిధులు పెంచి , మంచి నీటి సమస్య ఉన్న ప్రాంతాలలో సమగ్రంగా అన్ని ప్రాంతాలలోనూ మంచి నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటారా? గతంలో 2 లక్షల టన్నుల బియ్యం అంటున్నారు. గతంలో మా ప్రభుత్వం ఒక్క జిల్లాకు ఇచ్చినదానికి ఇది సరి కాదు. ఇది ఏ విధంగా సరిపోతుందో తమరు చెప్పాలి. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు నవ్వుతున్నారు. గతంలో ఒక కె.జి. రూ. 11/- ఉంది. గతంలో బియ్యం అందుబాటులో ఉండేది.

మిస్టర్ స్పీకర్ :జనార్ధన రెడ్డి గారూ, మీరు అడుగుతూ పోతే మంత్రి గారు జవాబు ఇచ్చే పరిస్థితి ఉండదు. మంత్రి గారు జవాబు ఇచ్చే విధంగా మీరు ఒకటి, రెండు, మూడు ప్రశ్నలు వేసినట్లయితే బాగుంటుంది. ఇది షార్ట్ ఆన్సర్ క్వశ్చన్.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఉపాధి కల్పించాలి. 6 లక్షల కరవు పెన్షన్స్ ఉన్నాయి. వాటిని మరిన్ని చేయాలి. 10 కె.జీ ల బియ్యం ఇవ్వండి. అలాగే పశుగ్రాసం ఇవ్వండి .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరా కోసం ఇప్పటికే రూ. 33 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. గ్రామీణ నీటి సరఫరాకు కూడా రూ. 120 కోట్ల ను ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. పశు సంవర్ధకాలకై రూ. 9 కోట్లను, పింఛన్ల కోసం రూ. 32 కోట్లను ఇవ్వడం జరిగింది. అలాగే వ్యవసాయ ఇన్‌పుట్ సబ్సిడీల కొరకు రూ. 20 కోట్లు, మహిళా శిశు అనుబంధ పౌష్టిక ఆహారం కోసం రూ. 5 కోట్లను , వేతనాల కొరకు రూ. 33 కోట్లను ఇవ్వడం జరిగింది. అలాగే మేఘ మధనం కొరకు రూ. 11 కోట్ల చిల్లర రిలీజ్ చేశాము. మీరు అడుగుతున్నది అన్ని మండలాలనూ కరవు మండలాలుగా ప్రకటిస్తారా అని. నిన్నటి వరకూ మీరు అధికారంలో ఉన్నారు. మీరు డ్రౌట్ కండిషన్స్ ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మండలాలనూ కరవు మండలాలుగా ఎప్పుడయినా ప్రకటించారా? ప్రకటిస్తే ఆ పద్ధతి ఏమిటో మాకు చెబితే , మీరు అనుసరించేది, ఈ నాడు ఉన్న ఈ ప్రభుత్వం అనుసరించేది గానీ , దేనికైనా మనం కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకున్నాము. దాని ప్రకారం , ఆ పరిధిలో కొన్నిటికి కరువు మండలాలుగా ప్రకటించడం, కొన్నిటికి ప్రకటించకపోవడం అన్న అభిప్రాయం ఈ ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం అన్ని మండలాలనూ నాలుగు ప్రధాన పరామీటర్సును పెట్టుకుని కరువు మండలాలుగా ప్రకటించాలా లేదా అన్న విషయాన్ని చూడటం జరుగుతుంది. దానికి ఫిట్ అయిన మండలాలను డ్రౌట్ మండలాలుగా తీసుకోవడం జరుగుతుంది. సౌత్ వెస్ట్ మాన్‌సూన్ ఇప్పుడే పూర్తి అయింది. దాని కింద కొంత ప్రాంతం ఉంది. నార్త్, ఈస్ట్ మాన్‌సూన్ రేపు 31 ఫస్ట్ డిసెంబర్‌కు పూర్తి అవుతుంది.

ఉ.9.40

దాంట్లో ఆ 4 జిల్లాలు ఉన్నాయి. ఆ 4 జిల్లాలో అబ్జర్వేషన్ చూద్దాము, చూసినాకే డ్రౌట్ క్రింద వస్తే మొత్తం కన్‌ఫర్మ్ చేసి విడుదల చేస్తుంది ప్రభుత్వం . కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు 8 జిల్లాలను గుర్తించింది. దాని క్రింద సుమారు 127 కోట్ల రూపాయలు విడుదల చేశారు. దాని గురించి కోటి 25 లక్షల టన్నులు బియ్యం ఎలాట్‌మెంటు ఇచ్చారు. లిఫ్టు చేస్తున్నాము. ఇప్పటికే 6 లక్షల టన్నుల బియ్యం ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. డ్రౌట్ పరిస్థితిని ఎదుర్కోడానికి అవసరమైన నిధులు ఉన్నాయి, బియ్యం ఉన్నాయి డ్రికింగ్ వాటర్ ప్రాబ్లమ్ రానియ్యం . రైతులు ఆత్మహత్యలు అంటే వేరే క్వొశ్చన్ వేయండి, అన్ని వివరాలు చెబుతాను. రైతులు ఆత్మహత్యలు ఎప్పుడు స్టార్ట్ అయినాయి, ఈ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారి పోయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో కార్యక్రమాలు తీసుకొంది. 10 సంవత్సరాలు వారు రైతులు కాన్ఫిడెన్సు దెబ్బ తీసిన తరువాత ఏయొక్క ప్రభుత్వం వారి యొక్క కాన్ఫిడెన్సు బిల్డ్ అప్ చేసే ప్రయత్నం చేయలేదు. ఇవాళ రైతులు దిగజారి పోయినారు. మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకున్నది. ఇంత క్రెడిట్ ఫెసిలిటి ఎప్పుడైనా ఇప్పించగల్గారా.

ఇంత తక్కువ వడ్డీకి ఎప్పుడైనా ఇప్పించగల్గుతారా? రాష్ట్రంలో ఫ్రీ కరెంటు ఇప్పించగల్గుతారా? వారు ఏమి చేశారు? మళ్లీ రైతుల ఆత్మహత్యలు గురించి ప్రశ్నించే అవకాశం వారికి ఎక్కడ ఉన్నది? రైతులలో కాన్ఫిడెన్సు బిల్డ్‌అప్ చేయడానికి ఈ ప్రభుత్వానికి కొంత సమయం పడుతుంది. గత 10 సంవత్సరాలలో రైతులను హింసించి కాలు క్రింద పెట్టి తొక్కివేసినారు. వారి కాన్ఫిడెన్సు బిల్డ్‌అప్ చేయడం అతి చిన్న విషయం కాదు. 5 సంవత్సరాలు కూడా పట్టవచ్చు. రైతుల మీద కక్ష సాధింపువల్ల ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం చిన్న, చిన్న నిర్ణయాలు ఏమి కావు. 1200 కోట్ల రూపాయలు మాఫీ చేసింది. 450 కోట్ల రూపాయలు రికరింగ్ ఎక్స్‌పెండించర్ భరించడానికి ప్రభుత్వం సిద్ధ పడింది. 8 శాతం వడ్డీకి ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఇంటరెస్టు రేటులో మార్పు తీసుకురావడానికి కారకులైనారు, ఇంకా ఏమి కావాలి వారికి? రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి, లక్షా 50 వేల రూపాయలు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ఇస్తున్నాము. వారు ఇవ్వ గల్గుతారా? దయచేసి ఈ విషయంలో వారు మాట్లాడడానికి హర్హత లేదని నేను భావిస్తున్నాను. ఇంకా కరువు ప్రకటించడానికి ఏదైనా సూచనలు వుంటే చెప్పండి ఆలోచన చేద్దాము. గత 10 సంవత్సరాలలో 6,7 సంవత్సరాలు వారు కరువు మండలాలను డిక్లేర్ చేసినారు. వారు ఏ పద్ధతి అనుసరించారు. ఇప్పుడు ఏమైనా మార్పులు ఉన్నాయా? ఉంటే చెప్పండి . ఆ మార్పులు వుంటే మేము స్వీకరిస్తాము. అన్ని మండలాలను మీరు అడిగినట్లు డిక్లేర్ చేద్దాము.

శ్రీ పి. కేశవ్:అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఇంత కన్నా గతంలో ఎప్పుడైనా ఎక్కువ మండలాలు ప్రకటించారా అని అడిగారు. ఏ పద్ధతిలో ప్రకటించారు అంటే, పనికి హామి పథకానికి ఖమ్మం జిల్లాను ఎంపిక చేశారు. సెప్టెంబరు 29 వరకు సాధారణ వర్షపాతం కంటే 9 శాతం అధికంగా వర్షం పడింది. గతంలో ఎప్పుడు కూడా ఇట్లా ఎక్సేస్ పడిన జిల్లాను ఇన్‌క్లూడ్‌చేసి అంతకన్నా కరువు తీవ్రంగా ఉన్న మెదక్, చిత్తూరు, నిజామాబాద్, కరీంనగర్, ప్రకాశం జిల్లాలను పూర్తిగా విస్మరించారు. కరువుకు పాటించిన నిబంధనలు పాటించారా? లేదా? రాజకీయ పరమైన నిర్ణయాలు చేశారా? నిర్ణయాలను సభ ముందు పెట్టవలసిన అవసరం వున్నది. ఎందుకంటే శాస్త్రీయతను నేను ప్రశ్నిస్తున్నాను. 757 మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు. పనికి హామీ పథకం కేవలం 94 మండలాలు మాత్రమే అని మాదగ్గర ఉన్న సమాచారం . 94 మండలాలో ఒక మండలంలో 2 గ్రామాలను మాత్రమే చేపడుతున్నారు. అంటే ఇతర గ్రామాల్లో ప్రజలు లేరా? వారికి సమస్యలు రావా? వారు వలస పోవలసిందేనా? రెవెన్యూ శాఖ మంత్రిగారు రిలీఫ్ గురించి మాట్లాడకుండా అగ్రికల్చర్ పాలసీ మొత్తం చెప్పారు. సంతోషం . దాంట్లో మాకు అభ్యంతరం లేదు. గతంలో కరువు వచ్చినప్పుడు 20 లక్షల పెన్షన్సు ఇచ్చారు. ఇవాళ కేవలం 6 లక్షల పెన్షన్సుతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ముసలి వాళ్లకి 75 రూపాయాలు ఇస్తున్నారు దానిని వెంటనే 225 రూపాయలకు పెంచి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. వారు ఇచ్చిన హామీ మేరకు ఇంటి ముందుకే ఎం .ఒ. వస్తుందని చెప్పారు. కరువు ప్రాంతాలలో విద్యార్థులకు ఫీజులు మాఫీ చేసే ఉద్దేశ్యం ఉన్నదా? ప్రభుత్వం బయటకు రైతుల ప్రభుత్వం అని చెబుతున్నారు. ప్రీ హార్వెస్టింగ్ సీజన్‌లో రైతులకు అన్ని టికి ప్రాబ్లమ్స్ పెరిగాయి. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత వ్యయం పెరిగిపోయింది సాయం తగ్గి పోయింది. ఇన్‌పుట్స్ సబ్సిడీ ఇస్తామని అంటున్నారు. అనంతపురం జిల్లాకు సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు రాజీవ్‌పల్లెబాటలో వచ్చినప్పుడు ఇన్‌పుట్సు సబ్సిడీఈ జిల్లాకు ఇస్తున్నామని ప్రకటించారు. దాని తరువాత పొలం బాటలో మా జిల్లా ప్రతినిధిగా ఉన్న రఘువీరారెడ్డిగారు ఇదిగో వచ్చేసిందని ప్రకటించారు. రైతులు ఇప్పుడు వలస బాట పడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రకటించారు అంటే మా వరకు అది ముఖ్యమంత్రిగారు మాట అంటే జి.ఒ.నే. ఆ జి.ఒ. ఎప్పుడు విడుదల చేశారు. ఎప్పుడు డబ్బులు పంచి ఇస్తున్నారు. ప్రీ హార్వెస్టుంగ్‌లో సబ్సిడీ పైన విత్తనాలు ఇవ్వడం ఇన్‌పుట్సు సబ్సిడీ పెట్టారు, సీజన్ మొత్తం అయిపోయిన తరువాత ఇచ్చారు. జింక్ విషయంలో అదే చేశారు. వాటర్ మేనేజ్‌మెంటు ఈ రోజు కూడా మేము నీరు ఉండి కూడా అందుకోలేని పరిస్థితిలో చాలా ఇబ్బంది పడుతున్నాము. ఇప్పుడు ప్రభుత్వం ఈ కరువు బారి నుంచి కాపాడాలి . స్టాండింగ్ క్రాప్సు ఉన్నాయి, ప్రొటక్టు చేయవలసిందిగా మేము కోరుతున్నాము. బియ్యానికి 8 రూపాయలు రేటు ఫిక్సు చేశారు. గత అనుభావాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొంచెము రేటు తగ్గించకపోతే కూలీలు ముందుకు రావడం లేదు. పని ఎసెస్ చేసి రేటు ఇస్తారు. దానిని తగ్గిస్తారా? కరువు మండలంలో అన్నీ గ్రామాలకు వర్తింప

చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరువులో భాగంగా మేఘమదనం ఉన్నాయి, దాని ఫలితాలు సభముందు పెడతారా? అనంతపురం జిల్లాలో ఇన్‌పుట్సు సబ్సిడీ ఏమి చేశారు? పశుగ్రాసం, నీటి ఎద్దడికి నిధులు ఎక్కువగా కేటాయించాలని కోరుతున్నాను. కరువు పెన్షన్సు వెంటనే విడుదల చేయమని కోరుతున్నాను.

శ్రీ పి.రంగనాయుకులు: అధ్యక్షా, దాదాపు 4 సంవత్సరాలు రాష్ట్రంలో కరువు తీవ్రంగా వున్నది. అయితే ఈ 7 నెలలు నుంచి కరువు తీవ్రత ఎక్కువ అయినది. ప్రభుత్వం కొన్ని అనాలోచిత నిర్ణయాల వల్ల కరువు పరిస్థితి అధ్వాన్నం అయిపోయింది. ఈ రాష్ట్రంలో రైతులే కాకుండా చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వున్నది. ఎందుకంటే ప్రభుత్వం మారిటోరియం విధించింది.. రైతులకు ఇన్‌పుట్సు సబ్సిడీ ఇస్తున్నామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. రైతుకు గిట్టుబాటు ధర లేకుండా పంటలు నష్టపోయి వారు ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు ఉన్నాయి. అదే విధంగా చేనేత కార్మికులు వద్ద బట్ట నిల్వ వున్నది. బట్ట కొనే పరిస్థితులల్లో ప్రభుత్వం లేదు. అటువంటి పరిస్థితుల్లో వారి జీవన వ్యయం పెరిగి పరిస్థితి అద్వాన్నంగా వున్నది.ఆకలి చావులు ఏర్పడే పరిస్థితి వున్నది . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే లక్షా 50 వేల రూపాయలు ప్యాకేజి ఇస్తునట్లు ప్రభుత్వం చెప్పింది. చేనేత కార్మికులకు కూడా ఆ ప్యాకేజి వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
ఉ.9.50

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ఆహారభద్రతా పథకం దేశవ్యాప్తంగా 150 జిల్లాల్లో అమలుచేయబడుతుండగా మేము ఏమి పాపం చేసుకున్నామో మా జిల్లాలను అందులో ఇన్‌క్లూడ్ చేయలేదు. మంత్రిగారి జిల్లాలో –17%, వెస్ట్‌గోదావరిలో –21%, కృష్ణా జిల్లాలో –13% సాధారణ వర్షపాతంకంటే తక్కువగా నమోదైనప్పటికీ, ఆంధ్రప్రాంతంలో ఉన్న 9 జిల్లాల్లో ఒక్క జిల్లాలో కూడా ఆహారభద్రతా పథకం చేపట్టలేదు. శాసనసభ్యులు ఏమిచేస్తున్నారో గమనించాలి. కనీసం ఈరోజువరకైనా తీరప్రాంతంలకు నాగార్జునసాగర్ జలాలు రాలేదు. ఆరునెలలుగా గ్రామాల్లో ఒక్క పని చేసిన పాపాన పోలేదు. పేదవారికి, వికలాంగులకు, వృద్ధులందరికీ ప్రస్తుతం రూ.75 పెన్షన్ రూపేణా ఇస్తుంటే దానిని రూ.225కు పెంచుతామని అన్నారు. ఇప్పటివరకు దాని సంగతి అతీగతీ లేదు. బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. కోఆపరేటివ్ రంగంలోని రైతాంగం చాలా ఇబ్బందిపడుతోంది. మీరు గ్రామాల్లో ఒక్క పనిచేసిన పాపాన పోయారా, సర్పంచ్‌లకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోయారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమామాధవరెడ్డి: అధ్యక్షా, నల్గొం డ జిల్లాలోని పరిస్థితులు మీకందరకూ తెలిసినవే. ఒక్క నాగార్జునసాగర్‌క్రింద ఉన్న ప్రాంతంకాకుండా మిగిలిన ప్రాంతాలన్నీ ఏవిధమైన సాగునీటి వసతిలేక కరువుతో అల్లాడుతున్నాయి. నల్గొండ జిల్లాలో ఇంకా చాలా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల్లో మరో నాలుగు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. ఆ మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తారా? అదేవిధంగా అన్ని గ్రామాలలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్‌ను అమలుచేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, ఇది ఇంపార్టెంట్ సబ్జక్ట్ కాబట్టి రెండు నిమిషాలు ఎక్కువ సమయం నాకు కేటాయించాలి. ఇది షార్ట్ డిస్కషన్‌లో కూడా వస్తుందనే నమ్మకం మాకుంది. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా హౌస్‌లో ఉన్నారు కాబట్టి కొన్ని విషయాలు ప్రస్తావించదలచాను. రాష్ట్రవ్యాప్తంగా 15.57% తక్కువ వర్షపాతం నేడు నమోదైనది. మొత్తం 8 జిల్లాల్లో మాత్రమే కేంద్రప్రభుత్వ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్స్ డిక్లేర్‌చేశారు. అందులో 94 మండలాల్లో పని ప్రారంభించారు. మండలానికి 2 గ్రామాల్లో మాత్రమే పని ప్రారంభించారు. బాగా దెబ్బతిన్న జిల్లాల్లో పని ప్రారంభించలేదు. మెదక్, కరీంనగర్, కృష్ణా, కర్నూల్, నిజామాబాద్‌లలో వర్షపాతం తక్కువగా పడింది.

ఎక్కువ ఆత్మహత్యల విషయానికొస్తే కరీంనగర్‌లో 224 , మెదక్‌లో 169 ఆత్మహత్యలు జరిగాయి. ఈ జిల్లాల్లో మీ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ స్కీమ్స్ లేవు. దీనిని మీరు ఏవిధంగా సమర్ధించుకుంటారు? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1936 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 200 మంది ఆకలిచావుల బారినపడ్డారు. మొత్తం కలిపి 2036 మంది చనిపోయారు. ఈనాడు చాలామంది పేపర్లలో ఆర్టికల్స్ వ్రాస్తున్నారు. 3వ వంతుమందికి చాలినంత తిండిలేదని, 50% మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, 27% మంది వలసలుపోయారని, చాలా తీవ్రమైన కరువు ఉన్నదని వ్రాస్తున్నారు. ఇంత కరువు ఉందని చెప్పినప్పటికీ ఇంకా మీరు మీనమేషాలు లెక్కించుకుంటున్నారు. డబ్బు ఖర్చుచేయలేదు, పనులు చేపట్టలేదు. మండలంలో కేవలం 2 గ్రామాల్లోనే పనులు చేపట్టినట్లయితే మిగిలిన గ్రామాలనుండి రియాక్షన్ వస్తుంది.

పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నది. దీనితోపాటు కొన్ని సమస్యలు కూడా వచ్చాయి. పోయిన సంవత్సరం విత్తనాలు సబ్సిడిపైన అందించాము. ఈ సంవత్సరం విత్తనాల కొరతరావటం, కరెంట్ సరిగాలేకపోవటం, ఋణాలు అందకపోవటం, వాటర్ మేనేజ్‌మెంట్ ఫెయిల్ అవ్వటంవలన సమస్యలు పెరిగాయి తప్ప మరొకటి జరగలేదు. ఈనాడు ప్రభుత్వం ఆలోచించాలి. ఇటువంటి సందర్భాలలో పెద్దయెత్తున ఉపాధి కల్పించాలి. ఋణాలు రీషెడ్యూల్‌చేయటం, పంటలభీమా పథకం సమర్ధవంతంగా అమలుపరచటం, కేంద్రనుండి ఎక్కువ డబ్బు తీసుకురావటం చేయాలి. ఇక్కడ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైనది. కేంద్రప్రభుత్వంనుండి పెద్దగా నిధులు రాలేదు.

చాలా సమస్యలు ఉన్నాయి. గత సంవత్సరం అనంతపురానికి మేము ఇన్‌పుట్ సబ్సిడి ఎనౌన్స్ చేశాము. సాక్షాత్తు ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్లినప్పుడు చాలా స్పష్టంగా ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తామని చెప్పారు. ఒకవైపు కరువు విలయతాండవం చేస్తుంది, మరొకవైపు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వకపోవటంవల్ల రాష్ట్ర రైతాంగం బాధపడిపోతోంది. అనంతపురానికి ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తారా? చాలా గ్రామాల్లో కరువు నెలకొని ఉన్నది. 2,20,000 మెట్రిక్ టన్స్ తెచ్చామని అంటున్నారు. ఇంతకుముందు ఒక జిల్లాకు ఒక ఇన్‌స్టాల్‌మెంట్‌క్రిందనే 2 లక్షలు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. మనం కూడా కేంద్రంపైన ఒత్తిడితెచ్చి ఎక్కువ బియ్యం, ఆర్థిక సహాయం అందచేయాలి. డ్రింకింగ్ వాటర్ సమస్య చాలా ప్రమాదకరంగా ఉన్నది. దానిపైన ఏ ప్రణాళిక తయారుచేశారు? పశువుల గడ్డి చాలా పరిమితంగా ఉన్నది. చాలా సమస్యలు ఉన్నాయి. దీనిపై మీరేదైనా ఆలోచించారా? ఇంతకుముందు పశువుల కోసం తొట్టులు కట్టాము. పశువుల గడ్డి కోసం ఇంకా ఎక్కువ నిధులు కేటాయించాలి. పేదల్లో శక్తి ఉన్నవారు టౌన్‌లకు వెళుతున్నారు. ఉపాధి కోసం వారు టౌన్‌లకు వెళితే గ్రామాల్లో ముసలివారు మిగిలిపోతున్నారు. ఇంతకుముందు 20 లక్షలమందికి పెన్షన్స్ ఇచ్చాము. మంత్రిగారిని అడుగుతున్నాను. 20 లక్షలమందికి పెన్షన్స్ ఇమ్మీడియెట్‌గా శాంక్షన్‌చేసి 10 కిలోల బియ్యం కూడా ఇవ్వగలిగితే చాలావరకు ఉపయోగపడుతుంది. ఆ మాదిరిగా ఇస్తారా?

కరువు ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఫీజులన్నీ రైటాఫ్ చేయాలి. కరువు ఒకవైపు ఉన్నప్పటికీ ధరలు రావటంలేదు. ధరల విషయంలో మీరు సరిగా మానిటర్ చేయటంలేదు. ప్రత్తికి సరైన ధర రావటంలేదు. అన్ని పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పావలా వడ్డీకి ఇస్తామని అన్నారు. అది ఈనాటికీ అమలుకావటంలేదు. అది కూడా ఇవ్వాలి. ఆవిధంగా రైతులను, రైతుకూలీలను, పేదవారిని ఆదుకోవటానికి ఏ చర్యలు తీసుకుంటారో నిర్దిష్టంగా చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో కరువుకు సంబంధించి కొన్ని విషయాలు స్పష్టంగా ఉన్నాయి. 10 కిలోల బియ్యం పంచుతున్నామని వారు అన్నారు. ఒక్కసారి తమరి నియోజకవర్గంనుండి సమాచారం తెప్పించుకోండి. ఇచ్చిన బియ్యం కూపన్స్‌కుకూడా బియ్యం ఇవ్వకుండా ఆపారు. నా నియోజకవర్గంలో, మా జిల్లాలో జరుగుతున్న వ్యవహారం అది. ఏమైనా అడిగితే బియ్యానికి సంబంధించి లెక్కలు తేలాలంటున్నారు. 54,000 టన్నుల బియ్యం

నిల్వలు వచ్చాయి కాబట్టి ముందు వాటికి సంబంధించిన లెక్కలు తేలాలంటున్నారు. ఇది వాస్తవమా, కాదా? కరువు మండలాలలోనే ఈ పరిస్థితి ఉంటే ఎట్లా ?

ప్రధానమంత్రిగారు రెండుమార్లు మన రాష్ట్రాన్ని సందర్శించారు, సంతోషమే. ఇప్పటివరకు మనకు వచ్చిన సహాయం ఎంత? ఇప్పటివరకు గ్రామాలకు ఎటువంటి సహాయం అందలేదు. సహాయం అందటానికి ఎంతకాలం పడుతుంది? విద్యార్థులు విద్యను వదిలేసే పరిస్థితిలో ఉన్నారు. కనీసం వారికి స్కాలర్‌షిప్స్ కూడా ఇంకా మంజూరుకాలేదు, ఫీజులు మాఫీ కాలేదు. గతంలో ఒకసారి నాయకులకోసం కృత్రిమమైన కరువు వచ్చింది. రెండవసారి నిజమైన కరువుతో ప్రజలు ఇబ్బందులుపడ్డారు. ఇప్పుడు వచ్చిన కరువును ఏ కరువని అనుకోవాలి? మీరు ఇస్తున్నామంటున్న బియ్యం నిజానికి అందటంలేదు. ఎందుకు ఆపారు? ఎప్పటిలోగా సరఫరాచేస్తారు? కరువు పెన్షన్‌లు ఆరు మాసాలకు ఒకసారి ఇవ్వటంవల్ల ఇబ్బందులుపడుతున్నారు. అర్హులైన చాలామందికి 10 కిలోల బియ్యం అందటంలేదు. కరువు పెన్షన్స్‌కు కూడా చాలా ఎక్కువగా పెంచవలసిన అవసరం ఉన్నది. కరువు ఉన్న జిల్లాలకు డ్రిప్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. తోటలు ఎండిపోతున్నాయి. నల్గొండ జిల్లాలో తోటలు కరువువల్ల అల్లాడుతున్నాయి. అనంతపురంలో అయితే తోటలు కొట్టేశారు. దీనిపై ప్రభుత్వ బాధ్యత ఉన్నది. చేస్తారా, లేదా ఖచ్చితంగా చెప్పండి.

ఉ.10.00

ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము ప్రభుత్వాన్ని అడిగేది ఒకటే. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చిన బియ్యమంతా అయిపోయింది. ఇప్పుడుఈ ప్రభుత్వంలో బియ్యం వి ఇంకా రాలేదు. ఇంకా ఎంత కాలం సార్ ఇది. ఇక కరువు మండలాను అశాస్త్రీయంగా ప్రకటించడం వల్ల అర్బన్ ఏరియాస్, కమాండ్ ఏరియాస్ కూడా కరువుకు గురైన ప్రాంతాలయ్యాయి. కాని వాస్తవంగా కరువుతో అల్లాడుతున్న ప్రాంతాలు మాత్రం కరువు మండలాలలిస్టులో చేర లేదు. కాబట్టి కరువు మండలాలను ప్రకటించడంలో ప్రభుత్వం భేషజాలకు పోవద్దు. మంచినీటి సౌకర్యాల కల్పనకు , పశుగ్రాసం సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటారా? ఎందుకంటే నీటి కోసం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పేద ప్రజలు గ్రామాలు వదిలిపోతున్నారు. మీరు చెప్పినవన్నీ పేపర్ మీద తప్ప ఇంప్లిమెంటేషన్‌లో లేవు. దీనికి కారణమేమిటి? అసలు మీరు ఇప్పటికైనా స్పందిస్తారా? ఇప్పటివరకు ఒక్క నయా పైస రాలేదు. కరువుకు సంబంధించి ఎక్కడా పనులు జరుగుతున్నట్లు కనపడడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో మీరు ఏ విధంగా అసర్టైన్ చేస్తారో చెప్పండి. కోఆపరేటివ్ బ్యాంకులు తమ పని తను చేసుకుంటూపోతున్నవి. ఒకవైపు కొత్తగా అప్పులు ఇవ్వకుండా చేస్తూ మరొకవైపు తన అప్పులను వసూలు చేసుకుంటూ పోతున్నది. కాబట్టి మంత్రి గారు స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న ఏమోఅనావృష్టి సహాయ చర్యలకై కేంద్ర ప్రభుత్వ సహాయం గురించి. సభ్యులందరూ దానికి సంబంధం లేకుండాడ్రౌట్ గురించి, కరువు డ్రౌట్‌మండల్స్ గురించి అడుగుతున్నారు. డ్రౌట్‌పైన షార్ట్ డిస్కషన్ చేపట్టాలని బి ఎ సి లో నిర్ణయం తీసుకోవడం జరిగింది కాబట్టి దానికి టైం కేటాయించడం జరుగుతుంది. అప్పుడు సభ్యులందరూ మాట్లాడవచ్చు. ఇప్పుడుఅనావృష్టి సహాయకచర్యలపై కేంద్ర ప్రభుత్వ సహాయం గురించి ఏమైనా కొత్త విషయాలుంటే మాట్లాడండి.

శ్రీ చాడ వెంకట రెడ్డిః అధ్యక్షా, ఇది ప్రశ్నోత్తరాల సమయమే. అయితే ఈ సమస్యకున్న ప్రాధాన్యత దృష్ట్యా ఇది షార్ట్ డిస్కషన్‌గా మారింది. రాష్ట్రంలో చాలా ప్రాంతాలు కరువు పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర బృందం ఇక్కడికి వచ్చి పర్యటించి చిత్తూరు, అనంతపురం మరియు మెదక్, కరీంనగర్ జిల్లాలలో పర్యటించి కేంద్రానికి నివేదిక సమర్పించిన సందర్భంలో ముఖ్యమంత్రి గారు మరియు రెవిన్యూ మంత్రి గారు రాష్ట్రంలో అనావృష్టి సహాయక చర్యల నిమిత్తం రు.1200 కోట్ల ఆర్థిక సహాయం మరియు 22.5 లక్షల బియ్యాన్ని సరఫరా చేయాలని కోరినప్పటికీ కేంద్రం నుండి ఎటువంటి

సహాయం రాలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజానీకం ఆందోళన చెందుతున్నది. కాబట్టి ముఖ్యమంత్రి గారు ఒకసారి పర్సనల్‌గాకేంద్రం వద్దకు వెళ్లడ ం కాని లేకపోతే అందరం కాని వెళ్లి మరొకసారి మాట్లాడి వచ్చే ప్రయత్నం చేసి ఆ సహాయం తీసుకువస్తే తప్ప ఇక్కడ ప్రజానీకాన్ని ఆదుకోవడం కష్టమౌతుంది. కాబట్టి ప్రభుత్వం అటువంటి దిశలో ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా జాతీయ ఆహా ం భద్రతా పథకాన్ని నిజంగా వర్షపాతం తక్కువగా వున్న కొన్నిజిల్లాలలో వర్తింప చేయవలసిన అవసరముంది.

అదేవిధంగా కరువు పెన్షన్స్‌ను ఈనాడు చేతి వృత్తుల వారు పని లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వారికి అందేలా చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అదే విధంగా కిలో బియ్యం రు.5.60 పైసలు వున్నప్పుడు క్యూబిక్ మీటర్ రు.101 చొప్పున నిర్ణయించిన రేట్ ఇప్పడు కిలో బియ్యం ధర రు. 8.00 వున్నప్పుడు కూడా అంతే వుండడం సమంజసం కాదు. కాబట్టి దానిని బియ్యం ధరకు అనుగుణంగా సవరించవలసిన అవసరముంది. అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీ చాలా చోట్ల అన్యాక్రాంతం అవుతున్నది కాబట్టి విత్తనాలపై సడ్సిడీ ఇచ్చినప్పటికీ వాటిని తీసుకునే పరిస్థితి వారి దగ్గర లేదు. అందువల్ల పంటలకు నష్ట పరిహారం ఇవ్వవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల): అధ్యక్షా, రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితుల్లో ఆదుకోవడానికి కేంద్రం చేపడుతున్నసహాయక చర్యలలో భాగంగా ఆహార భద్రతా పథకాన్ని అన్ని కరువు జిల్లాలలో అమలుపరచడం చాలా సంతోషం . కేంద్రం అమలు చేస్తున్న ఈ పథకాన్ని ప్రత్యేకంగా మన రాష్ట్రంలోకరువు జిల్లాలుగా ప్రకటించిన ఎనిమిది జిల్లాలలో మాత్రమే అమలు చేస్తున్నారు. మిగతా అన్ని జిల్లాలతో పోలిస్తే కరీంనగర్ జిల్లాలో 57 మండలాలకు గాను 56 జిల్లాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. ఈ జిల్లాలో మున్నెన్నడూ లేనంత స్వల్ప స్థాయిలో వర్షపాతం నమోదయింది. పైగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీరు ఇంకా చేరనందువల్ల సాగు నీరు కాదు కదా కనీసం త్రాగునీటికి కూడా ఇబ్బంది ఏర్పడిన పరిస్థితులలో కరీనంనగర్ జిల్లాను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఆహార భద్రతా పథకం కరువు జిల్లాల పరిధి క్రిందికి తీసుకురావాలని మా జిల్లా శాసనసభ్యులందరం ముఖ్యమంత్రి గారిని కోరిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు అంగీకరించి కేంద్రానికి విన్నవించడం జరిగినప్పటికీ ఇంతవరకు కేంద్రం నుండి ఎటువంటి స్పందన లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వ దృష్టికి కరీనంనగర్ జిల్లాను కూడా జాతీయ ఆహారభద్రతా పథకం కింద చేర్చడాకి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎల్.రాజారావ్(పాడేరు): అధ్యక్షా, గిరిజన ప్రాంతాలన్నిటినీ జాతీయ ఆహార భద్రతా పథకం కింద చేర్చవలసినఅవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే గిరిజన ప్రాంతాలలో సరియైన రహదార్లు లేవు. కనీసం సైకిల్ కూడా వెళ్లడానికి వీలులేని పరిస్థితులు అక్కడున్నాయి. అక్కడున్న మట్టి రోడ్లను మెటల్ రోడ్లుగా మార్చడంలో పక్షపాతంగా నిధులు కేటాయించడం జరిగింది. అందువల్ల గిరిజన ప్రాంతాలలోని మట్టిరోడ్లను బి టి రోడ్లుగా మార్చడానికి రు.50 కోట్లు అవసరమౌతుంది. అందువల్ల మారుమూల గిరిజన ప్రాంతాలలో కూడా జాతీయఆహార భద్రతా పథకాన్ని అమలు చేసినట్లయితే వాటినన్నింటినీ మెటల్ రోడ్లుగా మార్చడానికి అవకాశముంటుంది. కాబట్టి గిరిజన ప్రాంతాలలో కూడా జాతీయ ఆహార భద్రతా పథకాన్ని అమలు చేస్తారా?

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, మా హనుమకొండ నియోజకవర్గంలో ఇన్సూరెన్స్ కంపెలనీల వారు వ్యవసాయ శాఖ పరిశోధనా కేంద్రం వారునిర్ణయించిన మేరకు50 శాతం కంటే తక్కువ వర్షపాతం వున్నట్లయితే పరిహారం చెల్లిస్తామని చెప్పి వర్ష బీమా పథకం పేరుతో వేలాది మందిరైతుల వద్ద లక్షలాది రూపాయలు ప్రీమియంగా వసూలు చేయడం జరిగింది.అయితే వ్యవసాయ శాఖ పరిశోధనా కేంద్రం వారునిర్ణయించిన మేరకు నియోజకవర్గంలో 33 శాతం వర్షపాతం

నమోదైనప్పటికీ వాళ్లు ఇప్పుడు ఢిల్లీలోని మెటలర్జికల్ డిపార్ట్‌మెంట్ వారు నిర్ణయించిన మేరకు వర్షపాతం నమోదు అయితేనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని చెప్పి ఆ పరిహారం చెల్లించకుండా రైతులను మోసం చేస్తున్నారు. (మైకు కట్ అయింది)

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి)ః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు జిల్లాలలో కరీంనగర్ జిల్లా కరువు జిల్లాగా ప్రకటించబడలేదు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కరీంనగర్ జిల్లాలో ప్రకటించిన56 కరువు మండలాలలో మా ఒక్క మెట్‌పల్లి మండలం మాత్రమేకరువు మండలంగా ప్రకటించబడలేదు. ఇది అన్యాయం. కాబట్టి మా మెట్‌పల్లి మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాలని, అదే విధంగా కరీంనగర్ జిల్లాను కూడా కేంద్రప్రభుత్వ పరిధి కింద కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతున్నాను. ఇకపోతే మా దగ్గర ఆహార భద్రతా పథకం సక్రమంగా అమలుజరుగుతున్నదని తెలియజేస్తున్నాను.

ఉ.10.10

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, మా పార్టీ తరపున రైతులు మరియు కరువు విషయాలపై ఈ సభలో పూర్తి స్థాయి చర్చ జరగాలని గట్టిగా ఆకాంక్షిస్తున్నాం . వీటిపై పూర్తి స్థాయి చర్చ జరగకుండా ఎట్టి పరిస్థితుల్లో సభ వాయిదా పడడానికి వీలు లేదు. ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరిగి తీరాల్సిందే. నేను ఈ ప్రశ్నకు సంబంధించే మాట్లాడుతున్నాను, వేరే విషయాల గురించి మాట్లాడడం లేదు. ప్రధాన మంత్రిగారు రెండు సార్లు మన రాష్ట్రానికి వచ్చారు. ఒకసారి ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు సహాయం చేయడానికి వచ్చారు. వారు ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటి సారిగా మన ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. రెండవసారి జాతీయ పనికి హామీ పథకం ప్రారంభించడానికి వచ్చారు. ఈరోజు దేశంలో వున్న వేర్‌హౌసెస్‌లో బియ్యం తక్కువగా వున్నాయా? మీరు కరువు ప్రాంతాలుగా ప్రకటించిన మండలాలు, గ్రామాలలో ఎందుకు ఈ పథకాన్ని మీరు అమలు చేయడం లేదు? ఆత్మహత్యలు చేసుకున్న రైతులందరికీ మనమందరమూ సహాయం చేయవలసిన అవసరం వుంది. మంత్రిగారు మాట్లాడుతూ, సహాయం చేస్తున్నామని చెప్పారు. మరి ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఎందుకు ఈరోజు సహాయం చేయడం లేదు? జీ.ఓ. 421 ఎందుకు ఈరోజు 420 గా మారిపోయింది? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసింహయ్యగారు మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో బియ్యం విడుదల చేయకూడదని, బియ్యం పంపిణీ చేయకూడదనే ఆదేశాలేమైనా ఇచ్చారా? అని అడిగారు. అలాంటి ఆదేశాలేమీ లేవు. అయినా వారు ఈ సభ దృష్టికి తీసుకొచ్చారు. సమస్య వుంటే తప్పనిసరిగా పరిష్కారం చేస్తాం . ఎలాంటి ఆటంకాలు లేవు. అన్ని జిల్లాలకు తప్పనిసరిగా పంపిణీ చేయడానికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇప్పటికే పంపించాం . ఎలాంటి ఆటంకాల్లేవని మనవి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వ సహాయానికి సంబంధంచి ఈ ప్రశ్న వచ్చింది. ఈ ప్రశ్నకు సంబంధం లేని, నాలుగైదు డిపార్టుమెంట్లకు సంబంధించిన విషయాలు సభ్యులు అడిగారు. చెప్పమంటే అన్నింటి గురించి చెప్పగలను. అధ్యక్షా, మీరు దీనిమీద షార్ట్ డిస్కషన్ ఎలా చేస్తే ఎలాబరేట్‌గా చర్చించడానికి అవకాశం వుంటుంది. పనికి ఆహార పథకానికి సంబంధించిన ఎస్ఎస్ఆర్ రేట్లను ప్రస్తావించారు. దీనిపై ఒక సీనియర్ ఆఫీసర్‌తో కమిటీ వేయడం జరిగింది. జిల్లాల్లోని సాయిల్ కండీషన్‌ను బట్టి, పనిని బట్టి ఎస్ఎస్ఆర్ రేట్లను మార్చమని చెప్పాం . గిట్టుబాటయ్యే రేటు ఇవ్వమని కోరాం . కరీంనగర్ జిల్లాలో అత్యల్ప వర్షపాతం వుంది, దాన్ని నేషనల్ ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాములో చేర్చాలని గౌరవ సభ్యులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కేంద్రంతో కరస్పాండెన్స్ చేస్తోంది. రాష్ట్రంలోని మరి కొన్ని జిల్లాలను ఈ ప్రోగ్రాం క్రింద చేర్చడానికి కేంద్రం ఆమోదిస్తుందనే అభిప్రాయంతో వున్నాం . ఆ ప్రయత్నాన్ని ముమ్మరం చేస్తాం . మరిన్ని జిల్లాలను ఈ ప్రోగ్రాం క్రింద తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నంలో లోపం లేకుండా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇతర విషయాలు చాలా అడిగారు. అయితే వారిని నేను అడుగుతున్నాను, మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నారు. ఆనాటికి ఈనాటికి వున్న పరిస్థితులను మీరు ఒకసారి చూడండి. మేము కొన్ని విషయాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నాం . ఇన్ని నిధులు తీసుకొచ్చారు, ఏమయ్యాయని అడుగుతున్నారు. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు , ఒకే జిల్లాకు రెండు లక్షల టన్నుల బియ్యం ఇచ్చామని అంటున్నారు. ఇచ్చారు, కాని ప్రయోజనం ఏమిటి? వాటిని పెద్దలు దోచుకెళ్లారు. దాని వల్ల మీరు ఎంతో అపఖ్యాతి పాలయ్యారు. ఆరోజు ప్రజలు మిమ్మల్ని తిరస్కరించడానికి కారణం కూడా అదే . మేము చాలా జాగ్రత్త పడుతున్నాం దాని మీద. ఇచ్చిన ప్రతి బియ్యం గింజ కూడా బీద వాడికి చేరాలనే కార్యక్రమాన్ని చాలా పకడ్బందీగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఇది ఎవరికైనా నచ్చకపోతే ప్రభుత్వ పద్ధతుల్లో మార్పు ఉండదు. ప్రతి గింజా కూడా పేదలకు చేర్చాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. అలాగే ఫైనల్ చేసినటువంటి ఆయా జిల్లాలకు సంబంధించి వచ్చే సెషన్‌లో విడుదల చేస్తాం . నార్త్‌వెస్ట్ మాన్‌సూన్‌ను అబ్జర్వ్ చేసిన తర్వాత ఫైనల్ లిస్ట్ ఐడెంటిఫై అవుతుంది. క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ కొన్ని జిల్లాలలో ఇంకా రావలసి వుంది. అన్ని వచ్చిన తర్వాత స్టేట్‌లో కరువు మండలాల ప్రకటన జరుగుతుంది. నేచరల్‌గా కరువు మండలాలుగా ప్రకటించని ప్రాంతాలకు చెందిన సభ్యులకు ఆందోళన వుంటుంది. ఆ ప్రాంతాల వారి తాలూకు ప్రయోజనాలను కాపాడాలనే ఆందోళన వుంటుంది. ప్రకటించడానికి మాకు అభ్యంతరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మంచినీరు, పనికి ఆహారం పథకం కార్యక్రమం తదితర వాటిని పకడ్బందీగా అమలు చేస్తుంది. అందులో అనుమానం అవసరం లేదు . గతంలో ఎన్నడూ కూడా ఈవిధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈనాడు ఎంతో భారీ ఎత్తున రాష్ట్రంలో ఇనిస్టిట్యూషనల్ క్రెడిట్ ఫ్లో జరుగుతోంది . మీరు ఒకసారి ఆలోచన చేయండి, గ్రాస్‌రూట్స్‌లో వుండే అనుభవాలను మీరు ఒకసారి చూడండి. వాటర్ మేనేజ్‌మెంటు సరిగా లేదన్నారు. అది సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. ఈనాడు కెనాల్ సదుపాయం వున్న చోట్ల , ప్రతి రివర్ క్రింద, ప్రతి ఆయకట్టులో సక్సెస్‌ఫుల్‌గా పంటలు పండించగలుగుతున్నాం . ఆ విషయం మీరు ఈ శాసనసభలో వుండి చెబితే ఎలా? క్రింది స్థాయిలో రైతులను అడగండి. మీరు తెలుసుకోండి, ప్రొడక్షన్ చూడండి. అధ్యక్షా, మీరు షార్ట్ డిస్కషన్ ఎలౌ చేస్తే మరిన్ని వివరాలను గౌరవ సభ్యులను తెలియచేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : సార్, క్వశ్చన్ చాలా క్లియర్‌గా వుంది. మీరు ఆలోచించండి, కరువు లేదని మీరనుకుంటే మేము ఏమీ చేయలేము . చెప్పిన సమాధానం చూస్తుంటే, రాష్ట్రంలో కరువు లేదన్నట్లుగానే మాట్లాడారు. మీద్వారా మినిస్టర్‌గారిని నేను ఒకటే అడుగుతున్నాను. వలసలు పోయారు, ముసలి వాళ్లు మాత్రమే ఇళ్ల దగ్గర వుంటున్నారు. మీరేమో కాలయాపన చేస్తూ కూర్చున్నారు. రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైన కొన్ని జిల్లాలున్నాయి. ఆ జిల్లాలలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇగ్నోర్ అయింది, కారణమేమిటి? మెదక్ జిల్లాలో ఎక్కువ ఆత్మహత్యలు జరిగాయి. అలాగే కరీంనగర్, నిజాంబాదు జిల్లాలలో కూడా ఆత్మహత్యలు ఎక్కువగా జరిగాయి. అక్కడ వర్షపాతం తక్కువగా వుంది. కాని మీరు డిక్లేర్ చేసిన ఎనిమిది కరువు జిల్లాలలో ఈ మూడు జిల్లాలు లేవు. దానికి కారణమేమిటో చెప్పమన్నాం . మీరు ఏవిధంగా చేశారు, మీరు ఒక సైంటిఫిక్ అప్రోచ్‌ను తీసుకున్నారా, లేదా? తీసుకోకపోతే దానికి ఎవరు కారణం? మీరు ఇచ్చే సమాచారాన్ని ఆధారం చేసుకునే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ప్రధానమంత్రిగారు రాష్ట్రానికి వచ్చినపుడు ఇక్కడే ఇనాగురేట్ చేశారు. మీరు ఎంతో లాప్‌సైడెడ్‌గా వ్యవహరించారు. మీరు ఒకపద్ధతి ప్రకారం చేయలేదు. ఏఏ జిల్లాలకు కావాలి, ఏఏ జిల్లాలకు ఇవ్వకూడదనే విషయంలో మీరు సరిగా చేయలే దు. పోయిన సంవత్సరానికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి, ఇంతవరకు ఇవ్వలేదు. రైతులు కష్టాలలో వున్నారు, మీరు ఇస్తారా, లేదా? స్పష్టంగా చెప్పండి. అనంతపురం జిల్లాకు రూ. 50 కోట్లు ఇవ్వాలి, ముఖ్యమంత్రిగారు చెప్పారు కాని ఇంతవరకు ఇవ్వలేదు. మీరు ఇస్తారా, ఇవ్వరా? మిగతా జిల్లాలలో కూడా ఈ సారి కరువు వచ్చింది. చాలావరకు పంటలు దెబ్బతిన్నాయి. వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. మీరు ఇస్తున్నారా, లేదా? కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు తక్కువ నిధులు తీసుకొచ్చారు . మీరు చాలా గొప్పగా చెప్పారు, ఈ నిధులను చాలా జాగ్రత్తగా ఖర్చుపెడతామని.

మీరు నిధులే రిలీజ్ చేయకపోతే ఇక జాగ్రత్తలు తీసుకోనవసరం లేదు, గమ్మున కూర్చోవలసిందే. రెండు లక్షల రూపాయలు ఏమూలకు సరిపోతాయని అడుగుతున్నాను. అందరూ వలసలు పోతున్నారు, తిండి లేక బాధలు పడుతున్నారు. మీరేమో ఏమీ పట్టనట్లు మాట్లాడుతున్నారు. గవర్నమెంటును స్పష్టంగా అడుగుతున్నాను. ఈరోజు కరువు పెన్షన్లు ఇవ్వడం లేదు. కనీసం ఇరవై లక్షల మంది పేద వారికి పెన్షన్లు ఇవ్వండి, కనీసం వారికి పది కిలోల బియ్యమైనా ఇవ్వమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . ఇక రెండవ విషయం, ఎంప్లాయిమెంట్ జనరేషన్. పైలట్ ప్రాజెక్టు అంటున్నారు, ఇంత కాలమైనా పైలట్ ప్రాజెక్టు అంటే ఎలా? కరువులో పైలట్ ప్రాజెక్టేమిటని అడుగుతున్నాను. ఎక్కడైతే కరువు వుందో అక్కడ వార్ ఫూటింగ్ మీద పనులు చేపట్టాలి, చేపడతారా లేదా? కరువు ప్రాంతాలలో వుండే పిల్లలకు సంబంధించి స్కూల్స్, కాలేజీల ఫీజులను మాఫీ చేయండి . డ్రింకింగ్ వాటర్, పశుగ్రాసం తదితర వాటికి డబ్బులు ఇవ్వండి. వీటన్నింటినీ వెంటనే చేపట్టండి. మేము చేస్తున్నాం, చేస్తున్నామంటే కరెక్ట్ కాదు. సమస్య చాలా తీవ్రంగా వుంది. దయచేసి మంత్రిగారు నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : కరువు పెన్షన్లు ఇప్పటికే ఆరు లక్షల మందికి ఇవ్వడం జరిగింది. ఇంకా ఇన్‌క్రీజ్ చేయాలనే అభిప్రాయంతో ప్రభుత్వం వుంది. అవసరమైన చర్యలన్నీ తీసుకోవడం జరిగింది. తాగునీటి సమస్య రాష్ట్రంలో ఎక్కడ వున్నా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి అవసరమైన నిధులు విడుదల చేస్తుంది. కావున తాగునీటి సమస్య ఉత్పన్నం కాదని మనవి చేస్తున్నాను. ఇతర పథకాలను కరువు నిధుల క్రింద చేపట్టి అమలు చేసిన సందర్భాలు ఎప్పుడూ లేవు. అయితే మరో విధంగా ఇతర కార్యక్రమాలను కూడా చేస్తున్నాం . కరువును బ్రహ్మాండంగా ఎదుర్కొంటాం, మీరు చేసిన పొరపాట్లు ఏమీ చేయం, బ్రహ్మాండంగా కరువును ఎదుర్కొనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది, మీరేమీ భయపడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): సార్, అనంతపురం జిల్లాకు సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మంత్రిగారు స్పష్టంగా చెప్పడం లేదు.

MR. SPEAKER ; It has been answered adequately . షార్ట్ డిస్కషన్‌లో అందరికీ సమయం కేటాయిస్తాను

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను కొన్ని నిర్దిష్టమైన ప్రశ్నలు అడిగాను, వాటికి మంత్రిగారు కూడా నిర్దిష్టమైన సమాధానాలు చెబుతారా? లేదా? చెబితే దానిపై మా నిర్ణయం ఏమిటో వెల్లడిస్తాం . ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తారా? లేదా అని చాలా క్లియర్‌గా అడిగాం . అదే మాదిరిగా ఎంప్లాయిమెంటు కోసం 22 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అడిగాం . కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తేవడంలో మీరు విఫలమయ్యారు. కరువు పెన్షన్లు ఇవ్వమని చెప్పాం . వీటి మీద మంత్రిగారు నిర్దిష్టమైన సమాధానాలు చెప్పాలని కోరతున్నాం, అప్పుడు మేము దాని మీద ఏమి నిర్ణయం తీసుకుంటామో చెబుతాం .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నాలుగు రోజుల క్రితమే ఒక కమ్యూనికేషన్ ఇచ్చింది. మేము అడిగిన బియ్యం సహాయానికి సంబంధించి 2.20 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రిలీజ్ చేసే విషయంపై మొదటిసారిగా కమ్యూనికేషన్ ఇచ్చింది. మేము చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు తిరస్కరించలేదు. కేంద్ర ప్రభుత్వంతో పూర్తి స్థాయిలో కరస్పాండెన్స్ చేస్తున్నాం . అవసరమైతే ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లినపుడు ప్రధానమంత్రిగారిని కలుస్తారు. ఈ ప్రయత్నం కంటిన్యుయస్‌గా సాగుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా బియ్యం విషయంలో మీరు తెచ్చినటువంటి సంఖ్య వేరేగా వున్నప్పటికీ, తెచ్చిన డబ్బులు మాత్రం ఏమీ లేవు. ఆనాడు మీ అజమాయిషీలో కేంద్ర ప్రభుత్వం వుండేది. అయినా మీరు తెచ్చిన డబ్బు చూస్తే, అది పెద్ద మొత్తంలో లేదు. ఆమొత్తానికి తక్కువ కాకుండా తెచ్చే సమర్థత ఈ ప్రభుత్వానికి వుంది. తప్పకుండా ఈ పరిస్థితులను ఎదుర్కొంటాం, ఏమీ ప్రాబ్లం లేదని మనవి చేస్తున్నాను.

ఉ.10.20

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుఃఅధ్యక్షా, ఈ సమాధానంపై మాకు ఏ మాత్రం తృప్తి లేదు. ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా కేంద్రం నుండి నిధులు తేవడంలో ఫెయిల్ అయింది. మీరు డబ్బులు పెట్టడంలో పూర్తిగా విఫలం అవుతున్నారు. కరువును పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏ జిల్లాలలో కరువు తీవ్రంగా ఉందో ఆ జిల్లాలను జాతీయ ఉపాధి పథకంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రాష్ట్రంలో తక్కువ వర్షపాతం పడింది. కరీంనగర్, నిజామాబాద్, మెదక్‌లో తక్కువ వర్షపాతం పడి, ఎక్కువ ఆత్మహత్యలు జరిగితే, ఆ మూడు జిల్లాలే కాని చాలా జిల్లా ఆ పథకంలో ఉండే పరిస్థితి లేదు. ఆ విధంగా ఆలోచిస్తే చిత్తూరు, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ప్రకాశం జిల్లాలు ఇగ్నోర్ అయ్యాయి. అనంతపూర్‌లో హామీ ఇచ్చారు. అక్కడ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. రాష్ట్రంలో పంటలు పోయాయి. వాటికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. పేదవారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదు. 20 లక్షలు అడిగాము. మీరు ఆరు లక్షలు ఇచ్చామని చెబుతున్నారు. పిల్లలకు ట్యూషన్ ఫీజు మాఫీ చేయమని అడిగాము. బిసి స్కాలర్‌షిప్స్ సకాలంలో రావడం లేదు. పశుగ్రాసం ప్లాన్ చేయడంలో పైలెట్ ప్రాజెక్ట్ పెట్టుకున్నారు. 94 మండలాలలో , మండలానికి రెండు గ్రామాలు పెట్టుకున్నారు. రాష్ట్రం మొత్తం కరువుతో బాధపడుతూ, ప్రజలు వలసపోతున్నా ఈ ప్రభుత్వానికి ఏమి పట్టడం లేదు. ఇది చాలా తీవ్రమైన విషయం . మీ వైఖరికి నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తుంది.

/తెలుగుదేశం సభ్యులు సభ నుండి నిష్క్రమించారు./

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ప్రధానమంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చి ప్రారంభించినటువంటి జాతీయ పనికి హామీ పథకాన్ని అన్ని మండలాలలో అమలు చేయాలని చెబితే ఈ ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాలేదు. ఈ రోజు 94 మండలాలలో రెండు గ్రామలని చెప్పారు. ఈ పథకంకు సంబంధించి సహాయపడడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. దీనికి నిరసనగా బిజెపి పార్టి వాకౌట్ చేస్తుంది.

/బిజెపి సభ్యులు సభ నుండి నిష్క్రమించారు./

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, కరువును ఎదుర్కోవడానికి ఈ ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపడుతుంది, చాలా సంతోషం . తాత్కాలిక చర్యల విషయంలో రైతుల ఉత్పత్తులకు పాలు, కూరగాయలు, వరి, పత్తి మొదలైన వాటికి కనీస ధర ఇవ్వడంలో విఫలం అవుతుంది. కరువు జిల్లాలలో డ్రిప్ ఏర్పాటు చేయాలి. గతంలో తుప్పర్ల సేద్యం, తుప్పర్ల సేద్యం అన్నారు. తుప్పర్ల సేద్యం లేదు, బొప్పర్ల సేద్యం లేదు. అసలే లేకుండా పోయింది. కరువు మండలాలలో కరువుకు సంబంధించిన పనులు అన్నీ చేపట్టడం లేదు. తగిన విధంగా వ్యవహరించడం లేదు. ప్రభుత్వం వైపు నుండి ముఖ్యమంత్రిగారు, మంత్రులు ఏదో కొంత చేయాలని ఆలోచనతో ఉన్నారు. కాని ప్రభుత్వ యంత్రాంగం అధికారులు కదలడం లేదు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారు. వారు కరువును పట్టించుకోవడం లేదు. ఈ విషయాలను సరిచేయవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం సరిచేయనందుకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

/శ్రీ నోముల నర్సింహయ్య తన నిరసన వ్యక్తం చేసి సీట్లో కూర్చున్నారు./

శ్రీ చాడా వెంకటరెడ్డిః అధ్యక్షా, కరువుకు సంబంధించి ప్రత్యేకంగా చర్చించాలని అనుకున్నాము. ప్రశ్నకు సంబంధించిన అంశం చర్చ జరుగుతుంది. కరువు సహాయక చర్యలకు సంబంధించినంత వరకు వెలుగు పథకం ద్వారా 94 మండలాలను గుర్తించడం, కొన్ని మండలాలను గుర్తించకపోవడం, మాకు కొంత నిరాశను కలిగించింది. గుర్తించిన మండలాలలో పనికి ఆహార పథకం అమలు కావడం లేదు. ఇంజనీరింగ్ సిబ్బంది మెజర్‌మెంట్సు దగ్గర విఫలం అవుతున్నారు. అధికార యంత్రాంగాన్ని పనిచేసే వైపు ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బు రాబట్టడానికి ప్రత్యేక చర్యలు

తీసుకోవలసిన అవసరం ఉంది. రైతులకు కూరగాయలు, మొదలైన ఉత్పత్తులకు మద్దతు ధరలు ఇప్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మా వైపు నుండి ప్రొటెస్ట్ చేస్తున్నాము.

/శ్రీ చాడా వెంకట రెడ్డి తన నిరసన వ్యక్తం చేసి సీట్లో కూర్చున్నారు./

శ్రీ ధర్మాన ప్రసాదరావు: రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలలుగా తీసుకున్న చర్యలు ఈ రోజు దేశంలో ఆదర్శంగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. కరువును ఎదుర్కోవడంలో తాత్కాలిక, దీర్ఘకాలిక అనే చర్యలున్నాయి. నేను కాదు అనడం లేదు. ఈ రోజు రైతాంగం పడుతున్న బాధలు చూస్తే, గత పది సంవత్సరాలుగా వారు పూర్తిగా విశ్వాసం కోల్పోయారు. ప్రభుత్వం కష్ట కాలంలో ఆదుకుంటుందనే కాన్ఫిడెన్సు లేకపోవడం వలన , వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు వచ్చాయి. ఆ పరిస్థితుల నుండి రైతాంగాన్ని ఆదుకోవడానికి చాలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఈ సభలో అనేకసార్లు చెప్పాము. రు.450కోట్లు విద్యుత్ సబ్సిడీలు ఇచ్చాము. ప్రతి సంవత్సరం ఇది చాలా ఖర్చుతో కూడుకున్న విషయం . నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఆర్థిక స్థోమత ఉందో లేదో అనే విషయాలు ప్రశ్నకు వచ్చినా ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. రు.1200కోట్లు బకాయిలు ఉంటే మీటర్సు తీసుకువెళ్లి, పోలీసు కేసులు పెట్టి వారిని అవమానం పాలు చేస్తే, దానిని రద్దు చేసే చర్యను తీసుకున్నాము. దేశంలో ఈనాడు రైతాంగానికి తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారు లేవనెత్తి , ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. కేంద్రప్రభుత్వం, రిజర్వు బ్యాంకు నుండి 8 శాతానికి రైతులకు రుణాలు ఇచ్చే కార్యక్రమం చేశాము. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు తీసుకునే నిర్ణయం వల్ల మారటోరియం ప్రకటించే కార్యక్రమం జరిగింది. బోర్‌వెల్స్ తీసుకుంటున్నారని, పొరపాటున రైతులు అమాయకత్వం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అంటే, వాల్టా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసే చర్య తీసుకోవడం జరిగింది. అలాగే ప్రయివేటు రుణాలను కొంత కాలం మారటోరియం ప్రకటించి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ఉన్న ప్రభుత్వం ఎందుకు అపఖ్యాతి పాలైందనే విషయం తీసుకుంటే పేద ప్రజల పేరున పెద్దలకు చేరవేసే కార్యక్రమం గత తొమ్మిది సంవత్సరాల కాలంగా జరిగింది. ఆ పొరపాటు జరగకుండా ఉండాలని, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చాలా చర్యలు తీసుకుంది. ఒక కార్యక్రమం అమలు చేసేటప్పుడు పేదలను గుర్తించడం కాని, వారికి చేరవేయడంలో ఉన్న లోపాలను అధిగమించాలనే ప్రయత్నం జరుగుతుంది. దానిలో సమన్వయం లోపించింది. ఈ సిస్టమ్‌ను కరెక్ట్ చేయడానికి ఒకటి, రెండు సంవత్సరాలు సమయం పట్టవచ్చు. పేద ప్రజలకు అందించాలన్న బియ్యం పేద వారికి చేరేలా చేస్తుంది. కొన్ని చోట్ల అధికారలోపం ఉందన్నారు. దానిని అధిగమించడానికి ప్రయత్నం చేస్తాము. అటువంటి లోపాలను అధిగమించేలా చర్యలు తీసుకుంటాము. డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి సఫిషియంట్ నిధులు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కరువు ఎక్కడెక్కడ ఉందో డిసెంబర్-31 తరువాత పూర్తి జాబితా తయారవుతుంది. అన్ని ప్రాంతాలలో కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 6,80,000 మెట్రిక్ టన్నుల బియ్యం మనకు అందుబాటులో ఉన్నాయి. గుర్తించిన ప్రాంతాలలో లేబర్ కుటుంబాలకు, వ్యవసాయ కూలీలకు , కరువు బారిన పడిన కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వారికి కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలి. అనెంప్లాయ్‌మెంట్ అంతా కుప్పకూలే ప్రమాదం ఉంది. కనుక ఒకేసారి ఎంప్లాయ్‌మెంట్ క్రియేట్ చేయడం భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లాంటి చోట్ల ఒకేసారి సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. గతంలో ప్రభుత్వం అటువంటి చర్యలు చేయకపోవడం వల్ల మొత్తం అంతా కుప్పకూలిపోయింది. రైతాంగం ఆత్మహత్యలు, నిరుద్యోగులు నిరుత్సాహపడడానికి ఆ ప్రభుత్వం కారణమైంది. ఆ విధంగా కాకుండా ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా వారికి విశ్వాసం వచ్చింది. ఈ విశ్వాసం వల్ల కొంత కాలానికి సమస్యలు సర్దుకుంటాయనే అభిప్రాయం ఉంది. దానికి సంబంధించి దీర్ఘకాలిక కార్యక్రమం జరుగుతుంది. ఈ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోమని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలను కోరిన పరిస్థితి ఉంది. దానిలో బాగంగా భారీయెత్తున ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకున్నాము. నదులలో నీరు అంతా సముద్రంలో కలసిపోతుంది. రాష్ట్రంలో సాగు చేయడానికి బీడు భూమి చాలా ఉంది. రాష్ట్రప్రభుత్వం వద్ద ఉన్న నిధులు తీసుకువచ్చి పేదలకు చేరవలసిన డబ్బును దుర్వినియోగం చేసే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేయదు. దీర్ఘకాలిక

స్ట్రేటజీ కూడా ఈ ప్రభుత్వానికి స్పష్టంగా ఉంది. షార్ట్‌టైమ్ స్ట్రెటజీలో చిన్న చిన్న లోపాలుంటే సరిచేసే ప్రయత్నం చేస్తాము. పేదవారికి చెందవలసిన బియ్యం పేద వారికి చేరేలా, పేద వారి పేరున గతంలో భోజనం చేసిన పెద్దలకు ఈ పథకం వర్తించదు. ఈ ప్రభుత్వం డ్రౌటును ఎఫెక్టివ్‌గా ఎదుర్కొంటుంది. దానికి అవసరమైన చర్యలు తీసుకుంటుంది. రైతాంగాన్ని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయదు. రైతు కూలీలకు చేరవలసిన అన్ని సౌకర్యాలను అందచేస్తుంది. కరువు చర్యలను ఇంక్రీజ్ చేసే కార్యక్రమం ముఖ్యమంత్రిగారు ఆలోచన చేస్తున్నారు. తడవ తడవకు ఇంక్రీజ్ చేసి ఈ కార్యక్రమాన్ని ఎఫెక్టివ్‌గా చేయించి వారిని ఆదుకుంటామని తెలియచేస్తున్నాను.

ఉ.10.30

## బెల్లంపల్లిలో చిన్న దుకాణాలను కూలగొట్టుట

ప్రశ్న నెంబరు 47 (1021)

శ్రీ ఎ. ఇంద్రకరన్ రెడ్డి(నిర్మల్), శ్రీ కోనప్ప(సిర్‌పూర్), శ్రీ ఎన్. దివాకరరావు (లక్షెట్టిపేట)– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బెల్లంపల్లిలో రోడ్డు వెడల్పు కోసం మెయిన్ రోడ్డుకు ఇరుప్రక్కల వున్న చిన్న, పేద వ్యాపారస్తులు దుకాణాలను బెల్లంపల్లి మునిసిపాలిటీ అధికారులు కూల గొట్టిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆదిలాబాదు జిల్లా కలెక్టరు స్వయంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి నిరాశ్రయులైన వ్యక్తులకు అనువైన భూమిని సమకూర్చగలమని హామీ ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) నిరాశ్రయులు అయిన వారికి పట్టా సర్టిఫికెట్లను జారీ చేయవలసిందిగా రెవిన్యూ అధికారులను కోరుతూ మునిసిపలు కౌన్సిలు ఒక తీర్మానాన్ని (తీర్మానం నెం.281, తేది: 20.6.2002) ఆమోదించిన మాట కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, అట్టి వ్యక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించడానికి జరుగుతున్న విపరీత జాప్యానికి కారణాలేమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

ఈ) నిరాశ్రయులైన వ్యక్తులకు ప్రత్యామ్నాయ ఆశ్రయాన్ని కల్పించే ప్రతిపాదనలను మండల రెవిన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి ద్వారా బెల్లంపల్లి మునిసిపాలిటీ ఆదిలాబాదు జిల్లా కలెక్టరుకు పంపింది. ప్రతిపాదనలు ఆదిలాబాదు జిల్లా కార్యాలయంలో పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ కె. కోనప్ప ః అధ్యక్షా, ఈ భవనాలు కూలగొట్టి, షాపింగ్ కాంప్లెక్స్‌ను కూలగొట్టి మూడు సంవత్సరములు అయింది. పదిహేడు మందికి మాత్రమే అక్కడ తిరిగి స్థలాలు చూపించి, వారికి షాపింగ్ కాంప్లెక్ కొరకు స్థలం ఇవ్వడం జరిగింది. తతిమ్మా ముప్పై రెండు మందికి ఈ రోజుకు కూడా ఇవ్వని పరిస్థితి వుంది. వారు రోడ్డున పడ్డారు. వారి జీవితాలు దుర్భరంగా వున్నాయి. కలెక్టరు గారు చర్యలు తీసుకుంటారని, కలెక్టరు గారికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని మంత్రిగారు చెబుతున్నారు. మూడు సంవత్సరములయినది కాబట్టి దయచేసి ఆ ముప్పై రెండు మంది నిరాశ్రయులకు వెంటనే వారికి జీవనోపాధి కలిగేలా స్థలాలు ఇవ్వాలని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. వారికి స్థలాలు కేటాయించకుండా, ఆ రోడ్డుకి నిధులే లేకుండా, సరైన ప్లాన్ లేకుండా ఆ భవనాలు కూలగొట్టి మూడు సంవత్సరములు అయినది. దీనికి బాధ్యులైన అధికారుల మీద చర్య తీసుకోవాలని చెప్పి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, 15.9.2001న ఈ బెల్లంపల్లి పురపాలక సంఘములో వున్న కాల్ టెక్స్ గేటు నుండి కన్నాల గేటు వరకు వున్న 50 అడుగుల రోడ్డును 80 అడుగుల రోడ్డుగా చేయడానికి నిర్ణయం తీసుకొని వెడల్పు చేస్తున్న సందర్భములో అక్కడ వుండి చిన్న వ్యాపారం చేసుకొనే చిన్న,చిన్న కొట్ల వారు 26 మందిని ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ 26 మందికి మునిసిపాలిటీలో ఏ విధమైనటువంటి స్థలాలు లేనందున రెవిన్యూ డిపార్టుమెంట్ వారికి, కలెక్టరు గారికి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు కూడా మేము రాయడం జరిగింది. తరువాత వారు ఒక మూడు కిలో మీటర్ల దూరంలో వీరికి స్థలాలు ఇవ్వడానికి ఆమోదించారు. ఆ స్థలాన్ని కూడా చూపించారు. కాని చిన్న వ్యాపారం చేసుకునే వారు అంతదూరాన కాకుండా, ఏవిధమైన వూరు లేకుండా వున్న ప్రాంతంలో ఈ కొట్లు పెట్టుకోడానికి సాధ్యం కాదని వారు నిరాకరించినప్పుడు మరలా కలెక్టరు గారికి రాస్తే, కలెక్టరు గారు ఇంకొక చోట ఇవ్వడానికి నిర్ణయించారు. ఆ స్థలం సింగరేణి కాలరీస్ వారిది. రిపీటెడ్‌గా మేము రిమైండర్స్ పంపుతున్నాము కాని వారు ఇంతవరకు ఏ విధమైన యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ కోనప్ప ః మూడు సంవత్సరముల నుండి ఉపాధి కోల్పోయిన వారికి సింగరేణి అధికారుల మీద ఒత్తిడి తీసుకొని వచ్చి వెంటనే స్థలాలు ఇప్పించాలి కదా అక్కడ. సింగరేణి అధికారులు ఎటువంటి జవాబు ఇవ్వడం లేదని చెబుతున్నారు. మరి దాని కోసం మంత్రిగారు ఖచ్చితంగా వారిని ఒప్పించి, వారికి ఉపాధి కలిగేలాగ వారికి స్థలాలు ఇవ్వాలని చెప్పి మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః తప్పకుండా వారికి ఈ రిహేబిలిటేషన్ ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటాము.

## స్పెక్ట్రం పవర్ ప్రాజెక్టు కార్యాలయంపై సి.బి.సి.ఐ.డి. దాడి

ప్రశ్న నెం. 48 (1370)

సర్వశ్రీ యనమల రామకృష్ణుడు (తుని), కె.సుబ్బారాయుడు (నరసాపూర్), పి. కేశవ్ – గౌ. హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) స్పెక్ట్రం విద్యుత్ ప్రాజెక్టు కార్యాలయంపై సిబిసిఐడి దాడి చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే దాని వివరాలేమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి ):**

అ) స్పెక్ట్రం విద్యుత్ ప్రాజెక్టు కార్యాలయంపై ఏ విధమైన సోదాలను నిర్వహించలేదు. అయితే, ఆరోపిత నిందితుని కార్యాలయాలు/నివాసాలపై 12-8-2004 తేదీన సోదాలను నిర్వహించడం జరిగింది.
ఆ) ఐపిసిలోని 403,405,408,468,471,420 విభాగాల కింద సిఐడి పోలీసు స్టేషన్‌లో 8-6-2004 తేదీన నేరం నంబరు 21/2004 కేసును రిజిస్టరు చేయడమయింది. కేసు దర్యాప్తులో ఉంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ స్పెక్ట్రం మాజీ యం.డి.పైన ఏ నెలలో రైడ్ చేశారు? ఇప్పటి వరకూ కూడా ఇన్వెస్టిగేషన్ పూర్తి కాకపోవడానికి కారణం ఏమిటి? ఇన్వెస్టిగేషన్ ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు? అదే విధంగా ఛార్జ్‌షీట్ ఎప్పటిలోగా ఫైల్ చేస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, 12.8.2004న ఎనిమిది కేసులలో రైడ్ చేయడం జరిగింది. అవసరమైనటువంటి సమాచారం కొరకు వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. కొంత సమాచారం కలెక్ట్ అయినది. మిగతా సమాచారం అందిన వెంటనే దర్యాప్తు పూర్తవుతుంది.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇన్వెస్టిగేషన్‌కు సర్టయిన్ టైం అంటూ వుంటుంది. ఇన్వెస్టిగేషన్ ఇలా పొడిగించడం, దీనిని ఫైనలైజ్ చేయకపోవడం ఎంత వరకు వాస్తవం? అదే విధంగా ఇన్వెస్టిగేషన్ ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు? ఎప్పటిలోగా ఛార్జ్‌షీట్ ఫైల్ చేస్తారు? ఎందుచేతనంటే ఇది సీరియస్ ఇష్యూగానే రైడ్ చేశారు. రైడ్ చేసినప్పుడు దానిని ఇన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరముంది. ఇప్పటికి రైడ్ చేసి దాదాపు నాలుగు నెలలు అవుతుంది. ఆగస్ట్‌లో రైడ్ చేశారు. ఆగస్ట్ నుండి ఇప్పటి వరకు ఇంకా ఇన్వెస్టిగేషన్‌లో వుందనడం సరైనటువంటి సమాధానం కాదు. త్వరితగతిన పూర్తి చేసి ఛార్జ్‌షీట్ ఫైల్ చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేస్తాము.

## వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

ప్రశ్న నెం. 49(1053)

సర్వశ్రీ టి. గురుమూర్తి రెడ్డి(పెందుర్తి), ఆనం రామనారాయణరెడ్డి(రాపవూరు), ఆనం వివేకానంద రెడ్డి(నెల్లూరు), కె.వెంకట రెడ్డి(నల్గొండ), శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి(నర్సాపూర్),శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), శీమతి ఎ. ఉమా మాధవరెడ్డి(భువనగిరి), శ్రీ జి.ఎస్.ఎస్.శివాజి (సోంపేట)- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లోని వెనకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం లేదనే విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడానికి ఎంత కాలం పడుతుంది?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు ):**

అ) అవునండీ

ఆ) ఈ విద్యా సంవత్సరం ముగిసే లోపల అన్ని కళాశాలల్లోని వెనుకబడిన తరగతుల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం అవుతుంది.

( ఈ దశలో క్వొశ్చన్ నెంబరు 1053ని వాయిదా వేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ సభ్యులు కోరారు. )

MR. SPEAKER : Question No.1053 has been postponed at the request of the Members. బాక్‌వర్డ్ క్లాసెస్‌కి చెందిన స్టూడెంట్స్‌కి సంబంధించిన స్కాలర్‌షిప్స్ ఇష్యూ ఇది. అయితే ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీకి మాత్రమే అవకాశం వుంటుంది కాబట్టి ఉద్దేశపూర్వకంగా దానిని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

**అనుసూచిత జాతుల వారికి వృత్తి సంబంధ శిక్షణా కేంద్రాలు**

ప్రశ్న నెం. 50 (1164)

సర్వశ్రీ ఎ.గోవింద నాయక్(ఖానాపూర్), శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట), ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట), శ్రీనివాసరావు – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ)షెడ్యూల్డు తెగల వారి కోసం ఏవేని వృత్తి విద్యా శిక్షణ కేంద్రాలు ఉన్నాయా?
ఆ)అయితే, ఇప్పటి వరకు వాటిలో ఎంత మంది షెడ్యూల్డు తెగల వారికి శిక్షణను ఇవ్వడం జరిగింది ?
ఇ) ఇప్పటి వరకు నోటిపై కేటాయించిన బడ్జెట్ మొత్తం, అయిన వ్యయం ఎంత?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ):**

అ) అవునండీ. గిరిజన సంక్షేమ శాఖ నిర్వహణలో షెడ్యూల్డు తెగల వారి కోసం 9 వృత్తి విద్యా శిక్షణా కేంద్రాలున్నాయి.
ఆ) 2647
ఇ) ఇప్పటి వరకు కేటాయించిన బడ్జెట్ మొత్తం రూ. 370.120 లక్షలు. (31–3–2004 తేది నాటికి). ఇప్పటి వరకు వాటిపై అయిన వ్యయం రూ. 316.2649 లక్షలు.(31–3–2004 తేది నాటికి).

శ్రీ ఎ. గోవింద నాయక్ ః అధ్యక్షా, షెడ్యూల్డు తెగల వారి కోసం వృత్తి శిక్షణా కేంద్రాలు తొమ్మిది అని చెప్పడం జరిగింది. ఆ తొమ్మిది కేంద్రాలకు హాస్టల్స్ వున్నాయా? అవి ఎప్పటి నుండి ప్రారంభించారు. ఎక్కడెక్కడ వున్నాయో మంత్రిగారు తెలియపరచ లేదు. రూ.370.120 లక్షల పెద్ద మొత్తాన్ని ఖర్చు పెట్టారని చెప్పారు. 2,647 మంది విద్యార్థులు ఈ శిక్షణా కేంద్రాలలో చదువుతున్నారు.
ఉ.10.40

ఇంత డబ్బు ఖర్చు పెట్టారు కదా, ఏ ఒక్క విద్యార్థికైనా ఉపాధి కల్పించారా, లేదా! తెలియజేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్: అధ్యక్షా, 9 ఒకేషనల్ ట్రెయినింగ్ సెంటర్స్‌లో కూడా పిల్లలకు హాస్టల్ వసతి ఉంది. ఎంత మంది పిల్లలకు ఉపాధిఅవకాశాలు కల్పించారని అడిగారు. ఇప్పటి వరకు వెయ్యికి పైగా పిల్లలకు వృత్తి విద్యా కేంద్రాలలో ట్రెయినింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించడం జరిగిందని మనవి చేసున్నాను.

శ్రీ ఎ. గోవింద్ నాయక్: అధ్యక్షా, ఇక్కడ, ఇందులో కౌన్సిలింగ్ సిస్టమ్ ఉంది. ఫస్ట్ సారి కౌన్సిలింగ్‌లో సీట్లు రాని పిల్లలకు, వాళ్ల పేరెంట్స్ ఏదో ప్రైవేట్ స్కూల్స్‌లో చేర్పించాలనే anxietyతో జాయిన్ చేయిస్తున్నారు. రెండవ, మూడవ కౌన్సిలింగ్‌లో గవర్నమెంట్ పరంగా ఆ పిల్లలకు సీట్లు రావడం జరుగుతుంది. మంచి స్కూల్స్‌లో చేర్పించాలనే ఉద్దేశ్యంతో పేరెంట్స్ ఉంటున్నారు కాని, ఎక్కడైతే పిల్లలు జాయిన్ అయ్యారో అక్కడ వాళ్లకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా, మూడు నాలుగు సంవత్సరాలకు ఎంతైతే ఫీజు పే చేయవలసి ఉందో, అంత ఫీజు పే చేస్తే కాని సర్టిఫికేట్స్ ఇవ్వమంటున్నారు. కాబట్టి అటువంటి పిల్లలకు మంచి స్కూల్స్‌లలో వెళ్లడానికి అవకాశం కల్పించి, ఆ కాలేజి వాళ్లకు లాస్ కాకుండా మళ్లీ అడ్మిషన్స్ కలిగించడానికి అవకాశం కలిపిస్తే ఇబ్బంది లేకుండా ఉంటుందని, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లుగా మొత్తం రాష్ట్రంలో 2,647 మంది పిల్లలకు వృత్తి విద్యా కేంద్రాల ద్వారా ట్రెయినింగ్ ఇప్పించడం జరిగింది. 1254 మందికి పిల్లలకు స్వయం ఉపాధి కల్పించడం జరిగింది. వివిధ సంస్థల నుండి 332 మందికి బ్యాంకు రుణాలు ఇప్పించడం జరిగింది. ఈ సంవత్సరం ట్రెయినింగ్ పొందినటువంటి విద్యార్థులు 538 మంది ఉన్నారు. జిల్లాల వారీగా సెంటర్ల వారీగా ఒకొక్క వృత్తి విద్యా కేంద్రంలో ఎంతెంత డబ్బు ఇప్పించామో, ఎటువంటి ఉపాధి అవకాశాలు కల్పించామో అన్ని వివరాలు ఉన్నాయి. ఇంకా గౌరవసభ్యులు ఏవైనా సూచనలిస్తే, అమలు చేయడానికి ప్రయత్నం చెస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు
## పదోన్నతులలో రిజర్వేషన్లు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.50-ఎ(1870 -జడ్)

Sarvasri Chada Venkata Reddy, G. Demudu(Chinthapalli), P. Venkat Reddy(Mungode), Shaik Nasar Vali(Vijayawada- west), R. Ravindra Kumar(Devarakonda), P. Venkateswarlu (Burgampahad)- Will the Chief Minister be pleased to state:

a. Whether the reservation in promotions is being implemented properly in all Departments of the State Government and
b If not, the reasons therfor?

**SOCIAL WELFARE MINISTER (ON BEHALF OF CHIEF MINISTER )(SRI D.S. REDYA NAIK)**

a. Yes Sir, Reservation in promotions is being implemented in all Departments of the State Government for Scheduled Castes and Scheduled Tribes.
b. Does not arise.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, వాస్తవంగా, ఈ రిజర్వేషన్లు సరిగ్గా అమలు కావడం లేదనే వదంతులు ఉన్నాయి. ఏ డిపార్ట్‌మెంట్లలో ఇవి అమలు చేశారు? అనేక డిపార్ట్‌మెంట్లలో ఈ మధ్య కాలంలో గత సంవత్సరం నుండి వచ్చినటువంటి ఉద్యోగాలలో ఏ ఏ డిపార్ట్‌మెంట్లలో, ఏ ఏ పద్ధతులలో ఎస్.సి క్యాటగిరీ క్రింద రిజర్వేషన్ల అమలు పరిచారు? దానికి సరైన సమాచారం ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, జి.ఒ.ఎం.ఎస్. నెం 5, సాంఘీక సంక్షేమ శాఖ నెం.1, 14 ఫిబ్రవరీ 03లో ఈ జి.ఒ ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులకు కూడా తెలుసు. ఆ తరువాత ఒక సంవత్సరం వరకు అంటే, 2004 జనవరి వరకు

కావలసినటువంటి విధి విధానాలు లేక ఏ విధంగా వాటిని భర్తీ చేయాలని క్లారిటీ లేక ఇప్పటివరకు భర్తీ చేయలేదు. ఆ తరువాత 9.1.04లో దానికి కావలసినటువంటి విధి విధానాలు ఇస్తూ, సూచనలను ప్రభుత్వం ఇచ్చింది. ఆ తరువాత ఈ జి.ఒను అనుసరించి మేము జూలై నెలలో రాష్ట్రంలో ఉన్నటువంటి 252 శాఖలకు ఒకొక్క డిపార్ట్‌మెంట్‌లో క్యాటగిరీ వైజ్ ఎన్ని ఖాళీలు ఉన్నాయి, గతంలో ఎంత మందికి ప్రమోషన్లు ఇచ్చారు, వాళ్లకు 15 శాతం, 6 శాతం భర్తీ చేస్తున్నారా, లేదా అనే సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఇన్‌ఫర్మేషన్ పంపించడం జరిగింది. దానిక అనుగుణంగా మా దగ్గరకు 165 శాఖల నుండి 594 ఖాళీలు భర్తీ చేయవలసి ఉందని చెప్పి ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. ఇంకా కొన్ని శాఖల నుండి రిక్రూట్‌మెంట్లలో, ప్రమోషన్ల విషయంలో ఇన్‌ఫర్మేషన్ రావలసి ఉంది. మేము వారికి డిసెంబర్ వరకు టైం ఇచ్చాము. పూర్తి సమాచారం వచ్చిన తరువాత రిక్రూట్‌మెంట్‌లో, ప్రమోషన్లలో భర్తీ చేయడానికి తప్పని సరిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టిలకు ఉన్నటువంటి బ్యాక్‌లాగ్ ఖాళీలను, ప్రమోషన్ల ఖాళీలను 2003 నుండి పూర్తిగా అమలుపరచాలని ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని. అంతే కాకుండా ఫ్రాక్షన్ పాయింట్లలో గతంలో దానిని వదిలేశారు, అయితే దాని మీద 5 అంటే ఎక్కువకా ఉంది కావున 1గా ట్రీట్ చెయ్యాలని ప్రత్యేకంగా జి.ఒ ఇవ్వడం జరిగింది. అందుకోసం ఈ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి భర్తీలలో కాని ప్రమోషన్లలో కాని ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. గోవింద్ నాయక్: అధ్యక్షా, ఇప్పటి వరకూ ఏ శాఖలో కూడా ప్రమోషన్లు ఇవ్వ లేదు. ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకుంటున్నారు కాని ప్రమోషన్లు ఇవ్వలేదు. దయచేసి ఇప్పటికైనా సరే ఎప్పటి నుండి మొదలుపెడతారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఇంతకు ముందే గౌరవసభ్యులకు చెప్పాను. 2003లో ఈ జి.ఒను తీసుకురావడం జరిగింది. జి.ఒ వచ్చినప్పటికీ దానికి కావలసిన సూచనలు ఏ విధంగా భర్తీ చెయ్యాలి అనే పూర్తి సమాచారం ఇవ్వలేదు. అందుకోసం ఒక సంవత్సరం దాని మీద చర్యలు జరగలేదు. 2004లో దానికి కావలసిన సూచనలు ప్రభుత్వం ఇచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ సూచనలకు అనుగుణంగా భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఉన్నటువంటి 252 శాఖలకు, ఎన్ని ఖాళీలు ఉన్నాయో, పూర్తి సమాచారం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి పంపించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానికి అనుగుణంగా 160 శాఖల నుండి సమాచారం వచ్చింది. ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్ శాఖల నుండి ఇన్‌ఫర్మేషన్ రావాలి, వారికి డిసెంబర్ వరకు టైం ఇచ్చాం, ఈ ఇన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత ప్రభుత్వం ఆలోచించి భర్తీ చేస్తామని చెబుతున్నాను.

## విజయవాడ నుండి హైదరాబాద్‌కు నాలుగు లేన్ల రోడ్డు

ప్రశ్న నెం. 50-బి(1871 - బి)

సర్వశ్రీ కె. వెంకట రెడ్డి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (కోదాడ), వి. వెంకయ్య (సూర్యాపేట)- గౌరవనీయులైన రోడ్లు , భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) విజయవాడ నుండి హైదరాబాద్ వరకుగల హైవేని నాలుగు లేన్ల రోడ్డుగా మారుస్తు న్న విషయం వాస్తవమేనా?

ఆ) అయినచో, ప్రస్తుతం ఆ పని ఏ దశలో వుంది, ఎప్పటిలోగా అది పూర్తవుతుంది?

**రోడ్లు భవనాల శాఖామాత్యులు (శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు):**

అ. అవునండీ

ఆ. హైదరాబాదు నుండి విజయవాడ వరకు నేషనల్ హైవే 4 వేస్‌ను నిర్మించడానికి కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అల్‌రెడీ 90 కి.మి పని చేసింది, మిగతావి కూడా పని చేస్తామని చెప్పి ఇటీవల కేంద్ర రోడ్లు భవనాల మంత్రి శ్రీ టి.ఆర్. బాలు గారు హైదరాబాద్ వచ్చినప్పుడు హామి ఇచ్చారు. కేంద్రప్రభుతం క్యాబినెట్‌లో క్లియర్ చేసిన తరువాత ఇక్కడ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా పంపిస్తామని అన్నారు.

ఉ. 10.50

శ్రీ కె. వెంకట రెడ్డిః అధ్యక్షా, హైదరాబాద్–విజయవాడ నేషనల్ హైవే కాదు, ఎవరికీ కాని దారిగా ఉంది. ప్రతి రోజు మేజర్ యాక్సిడెంట్స్‌తో వందలాది మంది చనిపోతున్నారు. రోడ్డు ట్రాఫిక్ క్యారీ చేసేది మినిమం 20 వేల యూనిట్స్ ఉంటే, కంపల్సరీగా ఫోర్ లైన్ చెయ్యాలని రూల్ ఉంది. ఇక్కడ చూస్తే, దాదాపు 35 వేల మంది పైగా ట్రాఫిక్ క్యారీ చేసే యూనిట్‌గా ఉంది. లాస్ట్ ఇయర్ నుంచీ చూస్తే, 264 మంది చనిపోయారు. 1286 మంది పర్మనెంట్‌గా ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్‌గా తయారయ్యారు. మంత్రిగారు టైం బౌండ్ ప్రోగ్రామ్ తీసుకుని, ఎప్పటి లోగా పూర్తి చేస్తారనేది చెప్పాలి. టి.ఆర్. బాలు – కేంద్ర మంత్రిగారు ప్రకటించినట్లు నేషనల్ హైవే అథారిటీ కాకుండా , 0 నుంచి 41 కి.మి తీసుకుని వర్క్స్ ఏ రకంగా నడుస్తున్నాయో, అదే విధంగా బిట్స్ వైజ్‌గా తీసుకుని త్వరగా పూర్తి చెయ్యాలని కోరుతున్నాను. కేంద్రం తీసుకుంటే 180 కి.మి ప్యాకేజీని ఒకే సారి తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. ఆ విధంగా అయితే నాలుగయిదు సంవత్సరాలకు తక్కువ సమయం పట్టదు. నార్కెట్‌పల్లి వరకు విజయవాడ–అద్దంకి రోడ్డు క్రాస్ అవుతుంది, నల్గొండ ట్రాఫిక్ జాయిన్ అవుతుంది. అక్కడ నుంచి ట్రాఫిక్ ఎక్కువయి యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఈ సంవత్సరం మార్చి బడ్జెటులో 50 కి.మి తీసుకుని, ఇంకా 90 కి.మి కనీసం తీసుకుంటే, బ్యాలెన్స్ 90 కి.మి వచ్చే సంవత్సరం టేకప్ చెయ్యవచ్చును. దీనిని టైం బౌండ్ ప్రోగ్రామ్‌గా సీరియస్‌గా తీసుకుని పూర్తి చెయ్యాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డిః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి మల్కాపూర్ వరకు రోడ్డు ఎప్పుడు మంజూరయింది? ఏ శాఖ వారు చేస్తున్నారు? ఎంత మొత్తం శాంక్షన్ అయింది? గతంలో రోడ్స్ అండ్ హైవేస్ మంత్రిగారు వస్తే, 6 లైన్ రోడ్డును చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని, స్టేట్ గవర్నమెంట్ ల్యాండ్ ఎక్విజిషన్ చేసి, ఇస్తే తప్పకుండా 6 లైన్ రోడ్డు మంజూరు చేస్తామని అన్నారు. ఆ విధంగా చర్యలేమయినా చేపట్టడానికి ఇప్పుడు గల ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్)ః అధ్యక్షా, ఈ జాతీయ రహదారి నరక కూపంగా తయారయింది. హైదరాబాదు నుంచి నక్రికల్ పోవాలంటే, విజయవాడ పోవాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. మంత్రిగారు ఎంత కాలం లోగా ఈ 4 లైన్ రోడ్డును పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు? నక్రికల్ గ్రామం మధ్యలో మార్గం 100 ఫీట్స్ తీసుకుంటే షాప్స్ అన్నీ పోతాయి. ఊరికి ఊరే గుల్ల అవుతుంది. 4 లైన్ తీసుకున్న దగ్గర ఎక్కడా కూడా 100 ఫీట్స్ తీసుకోలేదు. దానిని తగ్గించి 75 ఫీట్స్ చెయ్యడానికి వీలుందా? లేకపోతే ఎక్కడయినా వారికి రీహ్యాబిలిటేషన్ ఇస్తారా, లేదా? ఎప్పటి వరకూ చేస్తారు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః అధ్యక్షా, ఎన్.హెచ్. 7 మీద మీరు కూడా వెడుతూ ఉంటారు. తమరికి తెలుసు. టోటల్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 4 లైన్ చెయ్యడానికి అంగీకరించి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ మధ్యనే ఇన్ఫర్మేషన్ చూశాను. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పోర్షన్‌ను ప్రైవేటైజ్ చేసి, ఆ డబ్బును తమిళనాడుకు కేంద్ర మంత్రి బాలు గారు పట్టుకుని పోతున్నారట. అక్కడ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫండ్స్‌తో చేస్తారట. ప్రైవేటైజ్ చెయ్యడానికి కుట్ర పన్నుతున్నారు. మంత్రిగారికి సమాచారం ఉందా? ఉంటే కనుక దానిని ఆపాలి. ఒరిజినల్ ప్రపోజల్ ప్రకారం చేపట్టడానికి ఏం చర్యలు తీసుకుంటారు? కేంద్రం మీద ఎటువంటి వత్తిడి చేస్తున్నారు? మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: విజయవాడకు సంబంధించి ఈ నెల 6వ తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రి బాలు గారితో, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన నేషనల్ హైవేస్ చీఫ్ ఇంజనీర్, రాజమండ్రి ఎం.పి. ఉండ్రవల్లి అరుణ్‌కుమార్‌గారితో కలసి మేమంతా కూడా ఒక గంట సేపు చర్చించాము. సుమారు రు. 850 కోట్లతో ఈ పని టేకప్ చెయ్యడానికి వారు అంగీకరించారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో జరిగిన రెవ్యూలో కూడా బాలుగారు ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటించిన సందర్భంగా రు. 1780 కోట్ల హామీలు మొత్తం మీద ఇచ్చారు. వాటన్నిటికీ కూడా తొందరలోనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చి, ప్రాక్టికల్‌గా పనులు ప్రారంభించడం జరుగుతుంది. మిగతా ప్రశ్నలకు సంబంధించి హైదరాబాదు నుంచి విజయవాడకు 270 కి.మి పొడవు ఉంటుంది. 0/0 నుంచి 10/0 మొదటి నుంచీ 4 నుంచీ 6 లైన్ రోడ్ల పనులు ప్రారంభించి, పూర్తి అయ్యే దశలో ఉన్నాయి. 22/0 నుంచి 10/02 వరకూ దిల్‌షుక్ నగర్ నుంచి హయత్‌నగర్ వరకూ పూర్తి అయింది. దానికి రు. 1194 కోట్ల ఎస్టిమేషన్. 22/02 నుంచి 31/0 వరకు హయత్ నగర్ నుంచి రామోజీ ఫిల్మ్ సిటీ వరకూ ఫోర్ లైన్ పని పూర్తి అయింది. దానికి రు. 11.28 కోట్లు ఎస్టిమేషన్. 31/2, 41/0 – రామోజీ ఫిల్మ్ సిటీ నుంచి పోచంపల్లి వరకు పని నడుస్తోంది. రు. 14.13 కోట్ల ఎస్టిమేషన్. చివరి దశలో ఉంది. 41/0 నుంచి 222 వరకు రహదారి 4 లైన్ పనిని మొదలు పెడుతున్నారు. 9.9.04 న గౌరవ కేంద్ర మంత్రి గారు పని ప్రారంభించారు. 222/5 నుంచీ 270/0 వరకు నందిగామ నుంచి విజయ వాడ వరకూ ఎన్.హెచ్ రోడ్డు పని బి.వొ.టి పని పూర్తి చేస్తున్నారు. 174/8 నుంచీ 183/550 వరకు కోదాడ బైపాస్ రోడ్డు పని రు. 334.84 లక్షలతో పని పూర్తి కావచ్చింది. బైపాస్ రోడ్డు విషయంలో నర్సింహులుగారు అడుగుతున్నారు. ఉండ్రంపల్లి, నార్కెట్ పల్లి, నక్రికల్, టేకుపట్ల, షేర్ మహమ్మద్‌పేట, నవాబు పేట ప్రాంతాలలో బైపాస్ రోడ్డు ఆవశ్యకత ఉంది. ఇది నిర్మిస్తే యాక్సిడెంట్స్ రేటు తగ్గుతుంది. సుమారుగా సంవత్సరానికి 4000 నుంచి 5000 మంది వరకూ చనిపోతున్నారనేది వాస్తవమే. ఏవరేజ్‌గా 1500 యాక్సిడెంట్స్ రికార్డ్ అవుతున్నాయి. దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. అది వాస్తవం కాదు. కేవలం తమిళనాడుకు నిధులు తీసుకుపోతున్నారనేది వాస్తవం కాదు. జాతీయ స్థాయిలో గల నిధులు, ఏ ఏ రాష్ట్రాలకు ఎంత కేటాయిస్తున్నారనే వివరాలు వ్రాత పూర్వకంగా పంపమంటే పంపుతాను. అన్ని రాష్ట్రాలలో కూడా జనాభా ప్రాతిపదిక మీద ఇస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. వెంకట రెడ్డి: 0 నుంచి 41 కి. మి వరకూ పనులు చేస్తున్న మాట వాస్తవమే. ప్యాకేజీలోకాకుండా బిట్స్ ప్రకారం చెయ్యాలి. ఇప్పటికే ప్రతిపాదన పంపారు. ఎప్పటి వరకూ చేస్తారు? 40 నుంచీ 220 కిమి వరకు ఒకేసారి అంటే ఇప్పట్లో కాదు. ఎక్కువ సమయం పడుతుంది. గతంలో చేసిన విధంగా కేంద్ర నిధులతో ప్యాకేజీ వారిగా టెండర్స్ పిలిచి వెంటనే పనులు మొదలు పెట్టాలి. కోదాడ టౌన్‌కి సంబంధించి బైపాస్ రోడ్డు సూర్యాపేట ఆర్.డి.వొ వద్ద రు. 35 లక్షలతో ప్రపోజల్ ఉంది. అది ఏమయింది? కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ ద్వారా వస్తుంది కనుక ఆ డబ్బు వస్తే టేకప్ చెయ్యాలన్నారు. బైపాస్ రోడ్డు గురించి చెప్పాలి.

శ్రీ డి. ఉమామహేశ్వర రావు: అధ్యక్షా, ఈ విజయవాడ–నందిగామ హైవే 4 లైన్ రోడ్డుకు నేషనల్ హైవే కన్సెషన్స్ ఏమీ కూడా ఇవ్వలేదు. లోకల్‌గా కూడా ఒక వ్యక్తి హైకోర్టుకు వెడితే స్టే వచ్చినా, టోల్ గేటుకు సంబంధించి రోజూ రు. 2 లక్షలు వసూలు చేస్తున్నట్లు పత్రికలలో ఈ రోజు వచ్చింది. లోకల్‌గా అక్కడ గల అందరికీ కన్సెషన్స్ ఇవ్వాలి. యానాం బ్రిడ్జికి ఆయన జిల్లా వరకూ కొన్ని కన్సెషన్స్ ఇచ్చారు. నందిగామలో కంచికచెర్ల–నందిగామ ప్రాంతంలో 2000 లారీలు ఉన్నాయి. ఆర్.టి.సి కూడా కోర్టుకు పోయింది. అది దృష్టిలో పెట్టుకుని మా ప్రాంతానికి కూడా కన్సెషన్స్ ఇస్తున్నారా? ఈ రోజు పత్రికలో వచ్చిన దానికి సమాధానం ఉందా?

(ఇంటరప్షన్స్)

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావుః గౌరవ సభ్యులు అడిగారు. నందిగామలో టోల్ గేట్ బి.వొ.టి సిస్టమ్ క్రింద నేషనల్ హైవేస్ అథారిటీ వారు ఏర్పాటు చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖకు ఏ మాత్రం సంబంధం లేదు. రూల్స్, గైడ్‌లైన్స్ ప్రకారం నడుస్తోంది. పూర్తి వివరాలు కావాలంటే కూడా పంపుతాము.

(ఇంటరప్షన్స్)

ఉ 11.00

నేషనల్ హైవేకు సంబంధించి ఇప్పుడు మిత్రులు వెంకటరెడ్డి గారు అడిగిన ప్రశ్న నాలుగు లైన్ల రోడ్డు కోసం. ఈ మధ్యన బాలు గారు ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. రు.850 కోట్లతో పనులు మొదలు పెడుతూ మాట ఇవ్వడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ త్వరలోనే రాబోతోంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రాగానే మొత్తం పనులు అన్నీ కంటిన్యూ అవుతాయని నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: That is enough. He will pass on the information.

SRI T.DEVENDER GOUD: We have got specific information.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు:- కోదాడ బైపాస్ రోడ్ కూడా స్థల సేకరణ కార్యక్రమం పుర్తా కావచ్చింది. ఆ పనులు కూడా మొదలు పెడతాము.

(అంతరాయం)

MR.SPEAKER: The question is very specific. హైదరాబాదు-విజయవాడ 4 లైన్స్ విషయం మాట్లాడారు. The Minister has given sufficient information. Now you are asking for National Highway 7 and the information will be passed on to the Member. That has been assured in the House. I am sorry. I cannot deviate from the main subject. Please take your seat now. You have made your point clear.

(అంతరాయం)

దేవేందర్ గౌడ్ గారు అడిగిన ప్రశ్నకు Minister for R&B, would you like to add anything?

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు:- దేవేందర్ గౌడ్ గారు అడిగిన ప్రశ్న ఏ ఏ రాష్ట్రాలకు ఎంతెంత నిధులు కేటాయించారు అని అన్నారు. తమిళనాడు నుంచి ప్రాతినిధ్యం వహించే కేంద్ర రోడ్ల మంత్రి గారు వారి రాష్ట్రానికే నిధులు అన్నీ తీసుకుపోతున్నట్లు కనిపిస్తున్నది అన్నారు. అది వాస్తవం కాదు. అన్ని రాష్ట్రాలకు ఆయా ప్రాంతాలకు ఉన్న అవసరాలను బట్టి సమాన ప్రాతిపదికన కేటాయించడం జరుగుతోంది.

MR.SPEAKER: Now, zero hour.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ.గఫూర్:- మా మనవి వినండి సర్.

మిస్టర్ స్పీకర్:- స్పెసిఫిక్ క్వశ్చన్ వేయండి. నేను ఎలౌ చేస్తాను. ఇప్పుడు ప్రశ్నకు సంబంధించి ఉన్న దానికి జవాబు చెప్పారు. ఆ ప్రశ్నకు అన్ని ప్రశ్నలు తీసుకుపోయి కలుపుతాము అంటే కుదరదు. మీరు వేరే ప్రశ్న వేయండి. You have to come in a different form. You come with a specific question. Now, I cannot allow you. Please take your seat. You have made your point. I am sorry. I will not allow. Now, we are in zero hour. You see every question cannot be diverted. You have to understand. If you want any other information, మీరు వేరే రూపంలో రండి. We will definitely examine it. వేసిన ప్రశ్నకు సమాధానం వచ్చింది. It is not proper. Every question has to be answered.

(అంతరాయం)

I have told , I cannot deviate like this. I know you have got your point. This is not allowed. The question has been very specific. Gafoor Garu, I am in zero hour. I cannot deviate. This is not proper. What is this Gafoor Sab?

శ్రీఎమ్.ఎ. గఫూర్:- ఇప్పుడు నేను గవర్నమెంట్‌ను నిందించడం కోసం అనడం లేదు. వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన రోడ్ ఇన్వాల్వ్ అయింది. ఎన్.హెచ్-7 ఆదిలాబాద్ టు అనంతపూర్, బెంగుళూరు వరకు already sanctioned from Central Government funds. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ఏమంటే ఈ నేషనల్ హైవే ఫండ్స్ అన్నీ కుడా తీసుకువెళ్లి బి.ఓ.టి రోడ్డు వేస్తున్నారు. ఇది నిజమా? బి.ఓ.టి ఇస్తే ప్రతి వెహికల్ మీద మనం టోల్‌బాక్స్ భరించలేము. సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా అలాట్ అయిన ఫండ్స్ ఎన్.హెచ్-7 కి పెడుతున్నారా, లేనా? మీ దగ్గర సమాచారం ఉన్నదా, లేదా? లేకపోతే కనుక్కుని తరువాత చెప్పండి. ఆ ప్రయోజనాన్ని కాపాడండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు:- మన సభ యొక్కఉద్దేశ్యం కూడా మరలా అవసరం అయితే కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసి ఎటువంటి అనుమానాలకు తావులేకుండా సమాన ప్రాతిపదికన నిధులు పంపించమని కోరడం జరుగుతుంది.

## జీరో అవర్

శ్రీ బి.సి. గోవిందప్ప(కళ్యాణ దుర్గ్):- అధ్యక్షా, సమాజంలో అట్టడుగు వర్గాలైన ఎస్.సిలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో టిడిపి వర్గీకరణ విధించి వాటి ద్వారా ఎ.బి.సి.డి వర్గీకరణ చేయడం జరిగింది. ఈ వర్గీకరణ జరిగిన తరువాత చాలామందికి ఉద్యోగ అవకాశాలు, పదోన్నతి, మెడికల్ సీట్లు, ఇంజనరీంగ్ సీట్లు రావడం జరిగింది. ఈ రోజు సుప్రీంకోర్టు స్టే విధించడం వల్ల చాలామంది ఆందోళనచెందుతున్నారు. కాబట్టి దయచేసి ఆ యొక్క రాజ్యాంగ సవరణ జరిగేంతవరకు ఈ యొక్క వర్గీకరణకు సంబంధించి పదోన్నతి లభించిన వారికి, యధాప్రకారం ఉద్యోగ అవకాశాలు ఉండాలని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్త చట్టం వచ్చేంతవరకు ప్రభుత్వం కొత్త రిక్రూట్‌మెంట్ జరపకుండా ఉంటే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే ప్రకారంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సవరణ తీసుకు రావడం చాలా సంతోషం అయిన విషయం. కానీ సవరణ తీసుకురావడమే కాదు. దీనిపైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ యొక్క సవరణపైన కేంద్ర ప్రభుత్వం ద్వారా వత్తిడి తీసుకువచ్చి దానిని చట్ట రూపంలో తీసుకువస్తే బాగుంటుంది. ఎందుచేతనంటే టిడిపి ఈ యొక్క సవరణకు కట్టుబడి ఉంది. టిడిపి, బిజెపి, సిపిఐ, సిపిఎమ్, ఎమ్ఐఎమ్ మొత్తం అన్ని పార్టీల సహకారం తీసుకుని ముఖ్యమంత్రి గారు ఎస్‌సి లపైన ఆయనకు చిత్తశుద్ధి ఉంటే, సహాయం చేయాలనే అభిప్రాయం ఉంటే సవరణ తీసుకు వచ్చి ఎస్‌సిల అభివృద్ధికి పాటు పడాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు స్పందించవలసిన అవసరం ఉంది. చేతివృత్తులకు సంబంధించిన విషయం. మొత్తం వృత్తులు పోగొట్టుకుంటున్న వారిలో ప్రధానమైనవారు నేత, గీత కార్మికులు. నేత కార్మికుల ఆత్మహత్యలు ఆపాలంటే అర్హులైన నేత కార్మికులకు అంత్యోదయ కార్డులు ఇవ్వడానికి వీలు ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా తీసుకువచ్చి ఇవ్వడం వల్ల ఉపశమనం ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఉన్న స్టాక్స్‌ను తీసుకుని ప్రభుత్వం ఖచ్చితంగా అవి వాడడం కోసం ఖరీదు చేయాలి అని ఉంది. అది ఇప్పుడు ఇంప్లిమెంట్ కావడం లేదు. ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. రుణ సౌకర్యం ఇవ్వకుండా ఉండడం వల్ల ఇబ్బంది ఉంది. రుణ సౌకర్యానికి సంబంధించి నూలు, రసాయనాలకు, ఇతర సబ్సిడీలకు సంబంధించి నేత కార్మికులకు అందించాలి. గార్మెంట్స్ 14, 15 రకాలు దిగుమతి అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి చేసి దిగుమతి పన్ను పెంచడం వల్ల నేత కార్మికులను ఆదుకోవచ్చు. వెంటనే వీరికి కావలసిన అంద్యోదయ కార్డులు అర్హులైన వారికి ఇవ్వడానికి ఈ రకమైన చర్యలు చేపట్టాలి. నేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి.

చేతివృత్తులకు సంబంధించి ప్రధానమైన వారు గీత కార్మికులు. ఎక్సైజ్ పాలసీ క్రింద 2004, 2005 లో తెచ్చిన జి.ఓ 767 అధ్వాన్నంగా ఉంది. ఇప్పటికీ ఈత చెట్టు, తాటి చెట్టు కలపడం వల్ల చాలా నష్టం ఉంది. ఈత చెట్టు తక్కువ కల్లు పారుతుంది. దానిని కూడా ట్యాడీ-3 అంటూ డిఫనిషన్‌లో ఉంది. ఈ యాక్ట్ ఎమెండ్‌మెంట్ చేయాలి. ఈత చెట్టు డబ్బులు తాటి చెట్టు మీద పడుతోంది. ఇది టెక్నికల్‌గా ఉంది. దీనికి ఎమెండ్‌మెంట్ తెస్తూ బిల్ తీసుకు రావలసిన అవసరం ఉంది. హైదరాబాదులో కల్తీ కల్లు తాగి ఇద్దరు చనిపోయారు. అనంతపురంలో 34 మంది చనిపోయారు. సుమారు 7 లక్షల తాటిచెట్లు ఇచ్చిన దానిలో 5 లక్షలు అనంతపూర్‌లోనే ఉన్నాయి. 7 లక్షల తాటి చెట్లకు సంబంధించి కల్లుకు ప్రత్యామ్నాయం లేదు. గీత కార్మికుల వృత్తి పోయింది. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలి.

గిరిజన ప్రాంతాలకు సంబంధించి సొసైటీలు రద్దు చేశారు. గిరిజనేతరులకు సంబంధించి సొసైటీలు ఇవ్వడం లేదు అంటున్నారు. వీరిలో తాళ్లు గీచేవారు లేరు. గుడుంబా తాగి చచ్చిపోయే పరిస్థితి ఉంటోంది. దీనికి సంబంధించి చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఉంది. వికలాంగులకు సంబంధించిన దానిలో ఎక్స్‌గ్రేషియా చేర్చలేదు. దీని గురించి ముఖ్యమంత్రి గారు ఆలచించాలి.

ఉ.11.10

వీటికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకొని ప్రధాన జనాభా కలిగిన చేతివృత్తులైన గీత, నేత వృత్తుల వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నామండీ.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న రేషన్ షాప్స్ డీలర్స్ 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమం పెట్టుకున్నారు. గత నెల 17వ తేదీనుండి జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు వారు ధర్నాలు చేస్తూ ఈరోజు 'చలో అసెంబ్లీ' కార్యక్రమం పెట్టుకున్నారు. రాష్ట్రంమొత్తం మీద 45 వేలమంది రేషన్ డీలర్స్ వున్నారు. 45 వేల రేషన్ షాప్స్ వున్నాయి. ఈమధ్య మన ప్రభుత్వం కిరోసిన్ సప్లయ్ చేసే విధానంలో పెట్రోల్ ట్యాంక్స్ ద్వారా సరఫరా చేయాలనే ఆలోచన తీసుకురావడం వల్ల , రాష్ట్రవ్యాప్తంగా వున్న డీలర్స్ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నారు. పెట్రోల్ ట్యాంక్స్ ద్వారా కిరోసిన్ సప్లయ్ చేయడంవల్ల , డీలర్స్‌కు కమిషన్ సరిగా రాక , జీవనోపాధి లేక యిబ్బందిపడుతున్నారు. అందువల్ల పెట్రోల్ ట్యాంక్స్ ద్వారా కిరోసిన్ సప్లయ్

చేయడం ఆపాలి. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 10 వేలమంది హమాలీస్ రేషన్ షాప్స్ దగ్గర పనిచేస్తున్నారు. వారందరికీ పనిచేసే అవకాశం దొరకనందున రోడ్డునపడే అవకాశం వుంది. అదే విధంగా రేషన్ డీలర్స్ కమిషన్ 17 శాతానికి పెంచవలసిందిగా కోరుతున్నాను. నిత్యావసర వస్తువులను కూడా రేషన్ షాప్స్ ద్వారా సప్లయ్ చేయాలనే ప్రధానమైన డిమాండ్‌తో , డీలర్స్ పెట్టుబడి పెట్టే డబ్బును బ్యాంక్స్ ద్వారా అందించాలని, కొత్త రేషన్ కార్డులు పొందిన రేషన్‌దారులు బియ్యం అలాట్‌మెంట్ లేక యిబ్బందిపడుతున్న తరుణంలో , ఈ సమస్యలపై వెంటనే స్పందించాలని కోరుతున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు: స్పీకర్ సర్, ఈ అంశం ప్రభుత్వ దృష్టిలో వుంది.

SRI AKBARUDDIN OWAISI: Sir, this issue is relating to regular traffic jams and the pollution in the twin cities of Hyderabad and Secunderabad. Every city should have at least 12 to 14% of roads. Unfortunately, Hyderabad and Secunderabad have only 7.5% of roads. We are falling short of 4 to 4.5% of roads. Every 4th Hyderabadi has two-wheeler and every one person out of 20 in the twin cities is a proud owner of car. There are more statistics of traffic. According to the recent survey carried out every day 135 four-wheelers come to the city of Hyderabad. The reason for the traffic jams is increase of vehicles, no proper management of traffic by the traffic police, no proper traffic signals, no proper vision of planning for the future and no planning of fly-overs. We see these fly-overs but they are only over-bridges and not fly-overs. No takers for the Government mode of transport. Every city has local transport like busses and trains. In New Delhi 55% of the people travel by buses and trains. In Mumbai 45% and in Kolkata it is more than 61%. It is so unfortunate that in Hyderabad only 22% of the people travel by buses and the metro trains. There is no proper way for giving permission for the up-coming new mals and multiplexes.

There has been no maintenance of roads. No road-widening. No parallel roads. There is a general feeling among the people of Hyderabad that during the regime of Telugu Desam Party when Sri Chandrababu Naidu was the Chief Minister every year the city of Hyderabad was getting clean and green awards and there were no traffic jams. Now, no proper care has been taken by this Government and three to four hours are wasted in the traffic jams. You can yourself see that to come from Banjara Hills to Assembly in the morning hour of 8" clock we need at least half-an-hour to come from Road No.12, Banjara Hills to Assembly. The bottleneck of the road is Masab Tank. In the Old City there has been no road widening for the last 18 years. The Saliband - Falaknuma road is not completed. The reason behind it is court case. Why is that the road in the Old City is not completed when New City roads are completed? Aliayabad Sarai is there. One heritage structure was there and it was delimited for road widening. Why not Aliyabad Sarai also be delimited from the heritage and road widening taken up? At Asifnagar and Ek Minar at Nampally we are having traffic jams. When ever one person out of twenty is a proud owner of a car every 8th person living in the City of Hyderabad out of twenty has lung problem and suffering from T.B. The pollution is alarming. We have got clean and green awards previously. Now, I think we may be getting award for Hyderabad as the most polluted city of India. Hyderabad is becoming like that. The scientists have made research and said that because of the pollution of the City of Hyderabad the life of human being living in Hyderabad is decreasing from 8 months to 2 years. This needs to be attended on a war footing. It is a serious problem. Malls are coming up and no proper parking is ear-marked there. There is traffic jam at Road No.(1), Banjara Hills. At Punjagutta, Begumpet and Greenlands - every where we are having traffic jams. In Charminar area all sorts of traffic jams are occurring. No proper management. Through you, I request the Government to please call for a meeting to solve the traffic problem and to take proper care of traffic jams and pollution.

SRI N. RAGHUVEERA REDDY: I have made a note of it and I will communicate it to the concerned Minister.

SRI AKBARUDDIN OWAISI: The Minister for Municipal Administration is here and he can give reply. A meeting can be called for.

MR. SPEAKER: This is Zero-Hour. The Government have taken note of it. They will reply to you. Please resume your seat.

డాక్టర్ కె. నగేష్(ఆలేర్): అధ్యక్షా, యిది ఆంధ్రప్రదేశ్‌లో వున్న అందరు ఎంఎల్ఏలకు సంబంధించిన విషయం . రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన యాదగిరి గుట్ట నిన్న భక్తులతో కిటకిటలాడుతోంది. ప్రజలు రెండు, మూడు గంటలు లడ్డు ప్రసాదం దొరకక గొడవ పడుతూ వుంటే , నేను యిన్‌ఛార్జ్ ఇ.వో. తో వారిని పిలిపించి మాట్లాడదామని నా అటెండర్‌ను పంపేను. వారు ' నేను రాను. ఎంఎల్ఏ ఏమి చేసుకుంటారో చేసుకోమనండి' అని ప్రజలందరి ముందు అన్నారు. పిసిసి సెక్రటరీ వుండి ' లేదమ్మా, ఎంఎల్ఏకి ప్రొటొకాల్, ప్రివిలేజ్ ప్రకారం, ఆర్టికల్ 20, 26 ప్రకారం సమాధానం చెప్పాలి' అంటే ' నువ్వు ఎవరు మాట్లాడడానికి' అన్నాడు ఇ.వో . దాని మీద రెండు,మూడు గంటలు గొడవ అయింది. ఆయన నాకు పర్సనల్‌గా కంప్లయింట్ యిచ్చిన తరువాత నేను బాధ్యతగా యివో దగ్గరకు అటెండర్‌ను పంపించాను. ' నేను రాను . ఏమి చేస్తావు? అన్నాడు . మేమందరం కలిసి పోలీసులు, విలేకరులతో ఇ.వో. ఆఫీసుకు వెడితే ఆయన మాకు కూర్చోడానికి కుర్చీ యివ్వలేదు. మేమడిగితే ఆ పెద్దమనిషి ' డాక్టర్‌గా విలువ యిస్తాను. సమాధానం చెప్పే అవసరం లేదు. ఇష్టం వచ్చిన చోట చెప్పుకో, యిష్టం వచ్చింది చేసుకో ' అన్నారు. నేను భారతదేశంలో పుట్టినందుకు నాకు రెండు ప్రివిలేజెస్ వున్నాయి. హరిజనుడిగా నాకు భారత రాజ్యాంగం ప్రివిలేజ్ యిచ్చింది. యస్‌సి కాన్‌స్టిట్యుయెన్సీ నుండి వచ్చిన ఎంఎల్ఏగా రాజ్యాంగబద్ధమైన ప్రివిలేజెస్ వున్నాయి. వీటన్నింటిని దృష్టిలో వుంచుకొని యిమీడియేట్‌గా వారిని సస్పెండ్ చేసి అరెస్ట్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక చిన్న ఆఫీసర్ పట్టించుకోని పరిస్థితి వున్నప్పుడు ఎంఎల్ఏలు రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్నారని నిరూపించవలసిన అవసరం వుంది. వారిని యిమీడియేట్‌గా సస్పెండ్ చేసి అరెస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Unfortunate incident. You send me a letter on this.

డాక్టర్ జి. నగేష్: లెటర్ యిస్తున్నాము. మాకు జవాబు కావాలి.

శ్రీ యం . సత్యనారాయణరావు(హన్మకొండ): ఇది చాలా సీరియస్ మ్యాటర్. నిన్ననే విషయం నా నోటీస్‌కు వచ్చింది. పేపర్లో కూడా వచ్చింది. వారు చెప్పిన విషయం వాస్తవంగా కనబడుతోంది. ఎంక్వయిరీ చేయిస్తాను.
ఎంక్వయిరీలో నిజమని తేలితే .......
ఉ.11.20

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )
(ఈ దశలో డా.కె. నగేష్ పోడియం దగ్గర కూర్చొన్నారు)

మిస్టర్ స్పీకర్ : మీరు వెళ్లి కూర్చోండి. The matter is very serious. ఇది చాలా సీరియస్ ఇష్యూ. తప్పకుండా గౌరవ సభ్యుల ప్రివిలేజెస్‌కు సంబంధించినది Please take your seats. The issue has been raised in the House and it is before the House. Definitely. The Government is directed to immediately examine and take necessary action. I will also follow it up. Please take your seats. You hve told your point. Definitely action will be taken.

(తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., సమాజ్‌వాదీ, జనతాపార్టీలకు చెందిన గౌ.సభ్యులు సంబంధిత అధికారిని సస్పెండ్ చేయాలంటూ నినాదాలిచ్చారు)

MR. SPEAKER: Please take your seats.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): ఆఫీసర్‌ను ముందుగా సస్పెండ్ చేసి, ఆ తరువాత ఎంక్వయిరీ చేయమనండి.

MR. SPEAKER: You told it. The Government has to get a report.

(టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన కొంత మంది గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చారు )

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది గౌ.సభ్యులు ఆఫీసర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు)

శ్రీ ఎం.సత్యనారాయణరావు : పేపర్లో నేను కూడా చూశాను. దేనికైనా పద్ధతి ఉంటుంది కదా ! మీ కన్నా ఎక్కువగా నేను బాధపడుతున్నాను. దీని విషయంలో I am going to take severe action. Please leave it to me. Let me enquire. I am seized of the matter. అక్కడి ఆఫీసర్ ఒక లేడీ. ఆమె కూడా వీకర్ సెక్షన్‌కు చెందిన ఆమె. నేనేమైనా ఆమె మీద యాక్షన్ తీసుకుంటే, లేనిపోని అవస్థ వస్తుంది. కాబట్టి, ప్రాపర్‌గా ఎంక్వయిరీ చేయించి, యాక్షన్ తీసుకొంటాను నాయనా

డా.కె. నగేష్ : (పోడియం దగ్గర నుండే ) ఇది భారత రాజ్యాంగానికి సంబంధించిన విషయము. రాజ్యాంగం నాకు ప్రసాదించిన హక్కు ......

MR. SPEAKER: (Pointing attention to the Hon'ble Minister for Endowments) You come back to the House in the next three days. Regarding what action you have taken you please inform the House. It is a matter of serious concern.

(టిఆర్ఎస్, తెలుగుదేశం, సమాజ్‌వాదీ, జనతా పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

తీసుకున్న యాక్షన్ గురించి ఈ సభకు తెలియచేస్తారు మంత్రిగారు. మీరు వెళ్లి కూర్చోండి. I have instructed the Government.

(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మంది సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి డా.కె. నగేష్‌ను తిరిగి తన స్థానం దగ్గరకు తీసుకుని వెళ్లారు )

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో లైసెన్సు లేకుండా విచ్చలవిడిగా ప్రవహిస్తున్న కల్తీ కల్లు గురించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తేవాలనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారేమో ఒక ప్రక్క కల్తీ కల్లు అరికట్టాలని చెప్పి తీవ్రంగా కృషి చేస్తూ ఉంటే, మరో ప్రక్క మా మహబూబ్‌నగర్ జిల్లాలో కల్తీ కల్లు మాఫియాల ఆధ్వర్యంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నది. ఎక్సైజ్ అధికారులు మాఫియాలతో కుమ్మక్కై, లంచాలు, ముడుపులు తీసుకుంటూ, ప్రతి గ్రామంలో ఇల్లీగల్ షాపులను ఎంకరేజ్ చేస్తున్నారు. లైసెన్సు ఉన్న షాపుల మీద దాడులు చేయడం, వాళ్ల లైసెన్సులను రద్దు చేయడం, లైసెన్సు లేని షాపులను మాత్రం ఎంకరేజ్ చేయడం చేస్తున్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ దృష్టికి తీసుకుని వెళ్లితే, ఆయన ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ఎన్నిసార్లు ఆయనతో మాట్లాడినా చర్యలు తీసుకున్న దాఖలాలు ఇప్పటి వరకు లేవు. అంతేకాకుండా ఈ విషయం మీద కంప్లయింట్ కూడా ఇవ్వడం జరిగింది. దాని మీద కూడా ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకులేదు. డి.సి.తో మాట్లాడితే ఆయన అంటాడు, మీరు ముఖ్యమంత్రికి

కంప్లయింట్ ఇచ్చారు కదా, ముఖ్యమంత్రిగారిసే వెళ్లి అడగండి అని అంటున్నాడు. ఒక ఎం.ఎల్.ఏ. గా నేను అతనితో మాట్లాడితే, జిల్లా అధికారి అయిన డి.సి. ఆ విధంగా స్పందించడం మా యొక్క ప్రివిలేజేస్‌కు భంగకరం. మా హక్కుల్ని కాపాడుతూ, ఆ అధికారి మీద వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నా.

శ్రీ ఎన్.రుఘువీరారెడ్డి : గౌరవ సభ్యురాలు చెప్పిన దానిని నోట్ చేసుకోవడం అయింది. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా ఈ రోజు 'ఈనాడు ' దినపత్రికలో ఐఏఎస్ ఆఫీసర్ల అవినీతి గురించి వ్రాయబడింది. మొన్న శనివారం నాడు ఐపిఎస్ ఆఫీసర్ల అవినీతి గురించి వ్రాయడం జరిగింది. పేపర్లో వ్రాసిన సంగతులన్నీ వాస్తవమైనవే. ఒక్కొ క్క ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్ బంజరాహిల్స్, జూబ్లీ హిల్స్‌లో పది నుండి 25 కోట్ల రూ.ల విలువ చేసే బంగ్లాలు కట్టుకున్నారు. వీరికి నెలకు 30 నుండి 35 వేల రూ.ల జీతం మాత్రమే వస్తుంది, ఆ జీతంతో వీరు అంతంత విలువ చేసే బంగ్లాలు ఎట్లా కట్టారు? వీళ్ల ఇళ్లల్లో స్విమింగ్ పూల్స్, లోపలికి కార్లు కూడా డైరక్టుగా పోతున్నాయి. ఈ ఐఏఎస్, ఐపిఎస్ అధికార్ల అవినీతి దేశంలో తీవ్రమయిపోయింది. పేద వారికి కేటాయించిన నిధులు అన్నీ కూడా వీరే తినేస్తున్నారు. పేద వారికి అన్యాయం చేస్తున్నారు.......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి హర్షాతిరేకం )

అయితే ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల అవినీతి గత ప్రభుత్వంలో కూడా ఉంది. చాలా జరిగాయి. ఆ ప్రభుత్వ హయాం నుండే కొనసాగుతూ వచ్చింది. అయితే, పత్రికలు ఇప్పుడే వెలుగులోకి తీసుకుని వస్తున్నాయి. దీనిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్లు ఏమనుకుంటారంటే, తామే సూపర్ అని, తాము ఎస్ అంటే ఎస్, నో అంటే నో అనుకుంటారు. ముఖ్యమంత్రి చెప్పినా, మంత్రులు చెప్పినా, ఎం.ఎల్.ఏ.లు చెప్పినా వాళ్లు చెప్పిందే వేదం అనుకొనే పరిస్థితిలో ఉంటారు. ఐఏఎస్, ఐపిఎస్ అవినీతి చర్యలు వల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతున్నది. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఐఏఎస్, ఐపిఎస్ ఆఫీసర్ల అవినీతిని ఒక కంట కనిపెట్టేందుకు గాను ఒక సిట్టింగు హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జి ఆధ్వర్యంలో శాశ్వత ప్రాతిపదిక మీద ఒక కమిటీని నియమిస్తే బాగుంటుంది.

అయితే జిల్లాల్లో పనిచేసే కలెక్టర్లు, ఎస్.పి.ల్లో కొంత మంది మంచివాళ్లు కూడా ఉన్నారు.....

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. ఇది జీరో అవర్. You made your point.

శ్రీ ఎన్. వరదరాజుల రెడ్డి : ఉండండి సార్, ఇది చాలా ఇంపార్టెంటెంట్ . జిల్లాల్లో కొంత మంది మంచి ఆఫీసర్లు కూడా ఉన్నారు. అయితే ఈ అవినీతిపరులను చూసి, తాము ఎంత నిజాయితీగా ఉంటే ఏమి లాభం, వాళ్లు చక్కగా ప్రభుత్వంతో మంచిగా ఉండి, పెద్ద పెద్ద బంగ్లాలు కట్టుకుంటున్నారు, వాళ్ల సంతానం మంచి పొజిషన్లో ఉంటున్నారు, మనం ఇంతకాలం నిజాయితీగా ఉన్నందుకు వచ్చిన లాభం ఏమిటనే ఆలోచన కల్గుతున్నది. కాబట్టి అటువంటి నిజాయితీపరులను గుర్తించి వారిని ప్రోత్సహించాలి. అటువంటి అధికార్ల పేర్లను బహిర్గతం చేసి, ప్రజలకు తెలియచేయాలి. అదే విధంగా అవినీతిపరులైన ఐఏఎస్, ఐపిఎస్ పేర్లను కూడా బహిర్గతం చేసి, వారి మీద కఠినమైన యాక్షన్ తీసుకోవాలి. ఈ అవినీతి అధికారులు మన రాష్ట్రంలోనే కాకుండా, ఇతర రాష్ట్రాల్లో కూడా ఆస్థులు సంపాదించుకున్నారు. కొంత మంది అయితే విదేశాల్లో కూడా ఆస్థులు కూడబెట్టిన వారు ఉన్నారు. పేపర్లో వచ్చిన దానిని బట్టి, మాకు తెలిసినంత వరకు అవినీతి అధికారులు ఎవరో అంచనాకు రాగలిగాము.

ఎవరెవరో తెలుసుకోగలిగాము. ఈ అధికారులు రాజ్యాంగానికి అతీతులు కారు. చట్టం అందరికీ సమానమే. కాబట్టి అవినీతిపరులైన ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల అవినీతిని అరికట్టేందుకు పర్మినెంట్‌గా హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత ఒక కమిటీని వేసి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను ప్రభుత్వం తన దృష్టిలోకి తీసుకోవడం జరుగుతుంది. తగు చర్యలు తీసుకుంటాము.

ఉ.11.30

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, నిన్న రాత్రి 9 గంటల ప్రాంతంలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెసు ప్రముఖ నాయకుడు ఒకరిపై తెలుగు దేశం నాయకులు దారి కాచి, కత్తులతో హత్యా ప్రయత్నం చేశారు. సాయిలు అనే కాంగ్రెసు నాయకుడు చాలా కాలంగా యువజన కాంగ్రెసు నాయకుడు. మంచి ప్రజాదరణ పొంది, విస్తృతంగా పని చేసే వ్యక్తి. నిన్న ఆయనను 10 చోట్ల తల పైన, పొట్టపైన, వీపు మీద పొడిచి చనిపోయాడనుకుని వదలి వెళ్లిపోయారు. ఈ రోజు ఆయన ఉస్మానియా ఆసుపత్రిలో చావు బ్రతుకుల్లో ఉన్నాడు. దోషులను వెంటనే అరెస్టు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, సాయిలు చాలా నిరుపేద. విద్యాధికుడు. నా నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఒక రాజకీయ నాయకుని పైన హత్యా ప్రయత్నం చేశారు. బలహీన వర్గాల వారు భయభ్రాంతులుగా ఉన్నారు. రాత్రి 3.30 గంటల ప్రాంతం వరకూ మా నియోజకవర్గం వారు ఉస్మానియా హాస్పిటల్‌లో ఉన్నారు. చావు బ్రతుకుల్లో ఉన్న సాయి పై ఈ విధంగా హత్యా యత్నం చేసిన దోషులను అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సభ్యులు చెప్పింది సంబంధిత మంత్రి గారికి దృష్టికి తెస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ.

MR.SPEAKER: All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రాలు

1. A copy of the Notification issued in G.O.Ms.No.65, Social Welfare (CV.2) Department, dated 17.08.2004, as required under Section 20(2) of the Andhra Pradesh (Scheduled Castes, Scheduled Tribes and Backward Classes) Regulation of issue of Community Certificates Act, 1993,

2. A copy in each of the 30th and 31st Annual Reports of Andhra Pradesh State Police Housing Corporation Limited for the years 2000-2001 and 2001-2002, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956,

3. A copy of the Notification issued in G.O.Ms.No.212, Industries and Commerce (MI) Department, dated 20.9.2004, as required under Section 28(3) of the Mines and Minerals (Development and Regulation ) Act, 1957, and

4. A copy of the Audit Report of Andhra Pradesh State Financi8al Corporation for the year 2002-2003, as required under Section 37)7) of State Financial Corporation Act, 2000.

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI K.ROSAIH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Sir, on behalf of the Minister for Commercial Taxes, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2004."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2004."

(Pause)

The motion was carried and the Bill was introduced.

MR.SPEAKER: Now Tea Break for ten minutes.

(The House adjourned at 11.33 a.m. for Tea Break for ten minutes)

( టీ విరామానంతరం సమావేశం తిరిగి మ . 12 . 02 లకు ప్రారంభమయింది )
( గౌ . శాసనసభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

MR. SPEAKER : Now, we have to take up the short discussion.

శ్రీ కె రోశయ్య : స్పీకర్ సర్, షార్ట్ డిస్కషన్ కంటిన్యూగా సాగుతుంది . నా రిక్వెస్ట్ ఏమిటంటే బిఏసిలో తమరి ఆధ్వర్యంలో జరిగిన దాంట్లో ఇది ఒక్కటే కాకుండా ఇంకా కొన్ని అంశాలు తీసుకున్నాము . దీనికంటే కూడా చాలా ముఖ్యమైన అంశాలు కూడా చర్చ జరిగితే వాటన్నింటిపైన మరికొన్ని చర్యలు తీసుకోడానికి ఆస్కారం ఉంటుంది . కాబట్టి ఈ షార్ట్ డిస్కషన్‌కు కొంత టైం లిమిట్ పెట్టి పూర్తి చేసుకుంటే ఇతర విషయాలకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది కాబట్టి తమరు వీటిపై ఆలోచించాలని కోరుతున్నాను .

శ్రీ టి దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఇది చాలా ముఖ్యమైన షార్ట్ డిస్కషన్ . దీనిపైన ఇంకా మాట్లాడవలసిన వాళ్లు ఉన్నారు . గవర్నమెంట్ నుండి రిప్లయి కూడా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము . ఇతర ఇష్యూలు కూడా ఉన్నాయి . వర్కింగ్ లంచ్ పెట్టి కంటిన్యూ చేయండి . ఈ సెషన్ మరీ తక్కువ రోజులు ఉంది . ఇంతకుముందు గవర్నమెంట్‌ను బిఏసిలో తమరి ముందే అడిగాము . సెషన్ ఇంకొక పది రోజులు ఎక్స్‌టెండ్ చేస్తే ముఖ్యమైన అంశాలు సవివరంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది . ఇంకా 304 నిబంధన క్రింద విషయాలు చేపట్టనే రాలేదు . ఒక సింగిల్ సబ్జక్టు మాత్రమే ఇప్పటివరకు నడిచింది . ఎక్స్‌టెన్షన్ ఆఫ్ సెషన్, ఈ రోజు వర్కింగ్ లంచ్ పెట్టి కంటిన్యూ చేయండి . 304, ధరల పెరుగుదల, పవర్ ఇష్యూలు వంటివి లేవనెత్తాల్సిన అవసరం ఉంది . మీరు ఆలోచించండి .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, వర్కింగ్ లంచ్ పెట్టడానికి ఎటువంటి అభ్యంతరం లేదు . రేపటి నుండి వర్కింగ్ లంచ్ పెట్టుకుందాము . గవర్నమెంట్ బిల్స్ చిన్న చిన్నవి ఉన్నా, ఇంతవరకు గవర్నమెంట్ బిల్స్ టేకప్ చేయలేదు . ఈ ప్రాజెక్టుల డిస్కషన్‌పై ఇరిగేషన్ శాఖ మంత్రి రిప్లయి ఇవ్వాలి . ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడే అవకాశం ఉంది . దానికి నేను చెప్పేది ఈ డిస్కషన్ కంటిన్యూ చేసి ఒక టైమ్ లిమిట్ పెట్టి ఐపోయిన తరువాత మిగిలిన సబ్జక్టులు తీసుకుందాము . ఆ విధంగా షెడ్యూలు చేయడానికి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి : అధ్యక్షా, తమదృష్టికి ఇప్పటికే తేవడం జరిగింది . బిఏసిలో కూడా చెప్పడం జరిగింది . ప్రధానమైన అంశాలను చర్చించాల్సిన అవసరం ఉంది . అనేక సమస్యలు పెండింగ్‌లో వున్నాయి . టైమ్ రెగ్యులేట్ చేసుకుంటే గానీ సరైన సమయంలో మనం చర్చ పూర్తి చేసుకోడానికి అవకాశం ఉండదు . న్యాయం కూడా చేయలేక పోతున్నాము . బిఏసిలో వీటన్నింటినీ పెట్టి టైం రెగ్యులేట్ చేసుకుని వర్కింగ్ లంచ్ పెట్టుకుని చేసుకోకపోతే ఇవి మిగిలిపోయే పరిస్థితి ఉంది కాబట్టి దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ ః షార్ట్ డిస్కషన్ కాల్ చేసి ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి మాట్లాడుతాను .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి ః సభా సమయం వృధా కాకుండా వీలున్నంతవరకు రెగ్యులేట్ చేసేవిధంగా చేయాలని కోరుతున్నాను .

•శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం)ః స్పీకర్ సర్, ప్రతిపక్షం తరఫున ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారు రెండున్నర గంటలు మాట్లాడారు . ప్రభుత్వం తరఫున అవునో కాదో తెలియదు గానీ కాంగ్రెస్‌పక్షం తరఫున డా డి ఎల్ రవీంద్రా రెడ్డిగారు గంటన్నర, రెండు గంటలు మాట్లాడారు . అప్పుడు రోశయ్యగారికి ఈ సమయం గుర్తుకు రాలేదు . వారుచెబుతున్న విషయాలు చాలా విలువైన విషయాలుగా, రాష్ట్రప్రాజెక్టులకు ఉపయోగపడే విషయాలుగా భావించారేమో తెలియదు . నేను మాత్రం ఆ విధంగా భావించడంలేదు .

శ్రీ కె రోశయ్య ః దయచేసి మిమ్ములను గానీ, మరొకరిని గానీ వచ్చేప్పటికి అడ్డు తగులుతున్నాను అనే ప్రశ్నే లేదు . సభ అభిప్రాయం ప్రకారం నడవడం ప్రభుత్వ విధానం దయచేసి ఎవరికీ అడ్డం రాదలచలేదు . ఛైర్‌ను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, ఓవరాల్‌గా మనకున్న టైం, ఇస్యూలు ఆలోచించమన్నాను గానీ స్పీకర్‌గారు ఎంత టైం ఇస్తే అంతసేపు నేను అడ్డం రాదు . నేను మీ టైంకు ఏ రకమైన వ్యవధి తగ్గించమని కోరను .

శ్రీ తమ్మినేని వీరభద్రం ః మేము కూడా మీకు ఇప్పుడే అడ్డం రాము . రాదలచలేదు . కానీ మీ నడక బాగుండాలనీ, మీ నడకలో లోపాలుంటే ఎత్తి చూపి సక్రమంగా ఐదేండ్లపాటు చక్కగా నడిపించి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలనే కోరికతో ఈ మాట చెబుతున్నాను . రెండున్నర గంటలు ఇటువైపు నుండి చెప్పినా, గంటన్నర అటువైపు నుండి చెప్పినా రాష్ట్రప్రాజెక్టులకు ఉపయోగపడే విషయాలు తప్పకుండా ఆహ్వానించాలి . కానీ విచారకరం ఏమింటే, ఒకరిని ఒకరు తిట్టిపోసుకోడానికి, మీరు చెప్పిన విషయాలన్నీ ప్రజలు టివిలలో చూచి మనలను తిట్టిపోయడానికి పనికివచ్చాయి తప్ప, అందులో ఒక్కటి కూడా ఉపయోగపడే విషయం ఉందని నేను భావించడంలేదు . కానీ అత్యధిక భాగం ఆ రకంగా సభా సమయాన్ని వృ ధాచేశారు . విషయానికి వచ్చి చర్చకు ప్రోత్సహించవలసింది పోయి సభా సమయాన్ని, సబ్జక్టు కుదించడానికి ప్రయత్నం చేయడం సరైనది కాదని భావిస్తున్నాను . అవసరం అయితే వర్కింగ్ లంచ్ పెట్టి సమయం ఇవ్వాలని కోరుతున్నాను . ప్రాజెక్టులు ఏ విధంగా పూర్తి చేయాలని, అట్లాగే టెండర్లు విషయం కూడా లఘుచర్చకు అవకాశం ఇచ్చారు . సంతోషం . రాష్ట్రంలో దాదాపు 26 ప్రాజెక్టులు రు 46 వేల కోట్ల ఖర్చుతో నిర్మించాలని డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం సంకల్పించడం చాలా సంతోషకరమైన విషయం . ఆ రకంగా వేగంగా పూర్తి కావడానికి మా పక్షం సంపూర్ణంగా సహకారం అందిస్తుంది . అందరూ సహకరించాలి . ప్రతిపక్షం కూడా సహకరించాలి, అధికార పక్షం కూడా సక్రమమైన పద్ధతిలో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను . అయితే, ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని సిపిఎం పార్టీ భావిస్తున్నది . దానితోపాటు ప్రజా ప్రయోజనాల రీత్యా, ప్రజాధనం రక్షణ రీత్యా కొన్ని లోపాలు, తప్పులు ఎత్తి చూపడానికి మేము సిద్ధపడుతున్నాము . మాట్లాడిన మాటలలో మేము స్పష్టంగా విమర్శ చేయదలచుకున్నది ఏమిటంటే, టెండర్ల గురించి, ఇందులో జరిగిన తప్పుల గురించి చంద్రబాబు నాయుడుగారు సోదాహరణంగా ఎత్తి చూపించారు . ఎత్తి చూపడానికి గత పరిపాలనా కాలంలో వారు చేసిన తప్పుల రీత్యా , నైతికహక్కులు ఉన్నాయా, లేవా అనే విషయాలు పక్కన ఉంచితే హక్కు లేదని భావిస్తున్నాను .
మ.12.10

• An asterisk before the name indicates confirmation by the Member.

చాలా తప్పులు వారు చేసారు. అయినా సరే, తప్పులు చేసారు కాబట్టి, గతంలో తప్పులు చేసి వున్న మనిషి కాబట్టి ఇప్పుడు చేసిన తప్పుల గురించి కాని, ఒప్పుల గురించి కాని మాట్లాడే అవకాశం లేదని చెప్పలేము. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన బాధ్యత ఆ విధంగా తప్పులను ఎత్తి చూపడం. అదే సమయంలో ఇంత పెద్దఎత్తున రు.46000 కోట్లను ప్రాజక్ట్‌ల కోసం కేటాయించినపుడు ఒక్క మాట కూడా రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వాన్ని ప్రశంసించే మాట చెప్పలేదు చంద్రబాబునాయుడు గారి ప్రసంగంలో.

తమ కాలంలో కేటాయించిన బడ్జెట్ కంటే కూడా చాలా ఎక్కువగా కేటాయించారు. వారి కాలంలోనే కాదు, మొత్తం లెక్కలను చూస్తే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 52 ఏళ్ల కాలంలో రు.13000 కోట్లు సాగునీటి ప్రాజక్ట్‌ల కోసం ఖర్చు పెట్టారు. 52 ఏళ్ల కాలంలో రు.13000 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే 5 ఏళ్ల కాలంలో రు.46000 కోట్లను ఖర్చు పెట్టడానికి ప్రతిపాదించారు ఈ ప్రభుత్వం వారు. అయితే ప్రతిపాదించబడిన ఖర్చు ఖర్చుపెడతారా లేదా అనే అనుమానం వున్నా, రు.4000 కోట్లను ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించి, నీటిపారుదల రంగంలోనే ఒక రికార్డు సృష్టించింది ఈ ప్రభుత్వం.

( సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం), కాంగ్రెస్ సభ్యుల నుంచి చప్పట్లు )

అందుకు మనమంతా అభినందించవలసిన అవసరం వుంది. దానికి సి.పి.ఐ.(ఎం) పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రాజక్ట్‌ల ప్రక్రియ సజావుగా సాగాలని కోరుకుంటున్నాను. దీనికి అడ్డం పడడాలూ,ఆటంకాలు పెట్టడాలూ, శాపనార్థాలూ, తిట్లు – ఇవన్నీ ప్రక్కన పెట్టాలని కోరుకుంటున్నాను. ఒకరినొకరు ఆడిపోసుకుంటున్నారు. ప్రాజక్ట్‌లకు అడ్డుపడుతున్నారు కాబట్టి మీరు నరకాని వెళతారని ఒకరు శాపం పెట్టారు. అసలు ప్రాజక్ట్‌లలో అంతా అవినీతి చేస్తున్నారు కాబట్టి, వందల కోట్ల రూపాయలు తినేస్తున్నారు కాబట్టి మీరే నరకానికి వెళతారని ప్రతి సవాలు విసిరారు. నిజమే, నరకానికి పోవచ్చు. ఆ లెక్కకు వస్తే, ప్రజలు ఏమనుకుంటున్నారంటే, ఇందాక ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్ల గురించి పెద్దలు వరదరాజులు రెడ్డి గారు చెప్పారు.

నిజమే, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లు చాలా మంది అవినీతిపరులుగా మారారు. మరి మన రాజకీయ నాయకులం ఎట్లా వున్నాం ? మన రాజకీయ నాయకుల గురించి ఆలోచిస్తే, మనలో చాలా మంది చచ్చిపోయిన తరువాత నరకానికి పోతారని నాకనిపిస్తుంది. తక్కువ మందికి మాత్రమే స్వర్గద్వారాలు వుంటాయి, స్వర్గం నరకం అనేవి వుంటే గింటే. ఆ స్వర్గాలు, నరకాలు ఎట్లా వున్నా, ఒక్క విషయం సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మనం మాట్లాడుకొన్న మాటలన్నీ, సవాళ్లు ప్రతిసవాళ్లు, అన్నీ మనం చచ్చిపోయిన తరువాత జరిగే విషయాల గురించే. కాణిపాకం దేవాలయానికి పోయినా, ఇంకెక్కడకి పోయినా, మనం వేసే ఒట్లు, తినే తిట్లు, ఇవన్నీ మనం చచ్చిపోయిన తరువాతే మన గతి నిర్ణయించేవి.

మన వాద ప్రతివాదాలు, ఆటంకాలు కల్పించుకోవడాలలోనే సమయమంతా వృథా చేస్తే, బ్రతికి వున్న 8 కోట్ల మంది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు, తమ బ్రతుకులలో ఇప్పుడే నరకం చూస్తున్నారు. మనం చచ్చిపోయిన తరువాత స్వర్గానికి వెళతామో, నరకానికి వెళతామో ప్రక్కన పెట్టండి. ప్రాజక్ట్‌లు లేక ఇప్పుడే వారు నరకం చూస్తున్నారు కాబట్టి ఆ నరకం నుంచి వారిని తప్పించడం కోసం, మన స్వర్గ నరకాలను ప్రక్కన పెట్టి, ప్రాజక్ట్‌లను త్వరితగతిన సక్రమంగా పూర్తి చేయడానికి, వేగంగా పూర్తి చేయడానికి మార్గాలు వెతకడం చాలా అవసరమని గట్టిగా మేము అభిప్రాయపడుతున్నాను.

ఇక్కడ ప్రాజక్టుల ప్రతిపాదనలు చూసినపుడు, మన దగ్గర డబ్బు వుంటే, మనకు అప్పులు ఇచ్చే అవకాశాలు వుంటే, వనరులు వుంటే, మొత్తం రాష్ట్రంలో వుండే ప్రాజక్టులన్నీ ఒకేసారి చేపట్టవచ్చు, వాటినన్నిటినీ పూర్తి చేయవచ్చు. ఇందులో రెండు సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజక్టుల గురించి చెప్పారు. 5 సంవత్సరాలలో పూర్తి చేసే ప్రాజక్టుల గురించి చెప్పారు. ఈ ప్రాజక్టుల యొక్క పద్ధతులను నిర్ణయించడంలో ప్రాధాన్యతలను గమనించారా అని ప్రభుత్వాన్ని నేను ప్రశ్నించదలచుకున్నాను. రాష్ట్రంలో దురదృష్టమో, అదృష్టమో కాని, కొన్ని చర్చలు జరుగుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల గురించి చర్చలు జరుగుతున్నాయి.

తెలంగాణా వెనుకబడి వుంది. రాయలసీమ వెనుకబడి వుంది. ఆంధ్ర ప్రాంతంలో కూడా కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ఏ ప్రాంతం ఎంత వెనుకబడి వుంది, ఏ ప్రాంతంలో ఏ ఏ భాగాలు ఎంత వెనుకబడ్డాయి అనే వివరాలు ప్రభుత్వం దగ్గర చాలా వున్నాయి. మనం ప్రాజక్టుల ద్వారా ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి పూనుకున్నపుడు ఈ వెనుకబాటు తనాన్ని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం వుంది. మొత్తం రాష్ట్రమంతా అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటే, వనరులు వుంటే, డబ్బు వుంటే, ఈ చర్చే అవసరం లేదు. ఆ విధంగా ప్రభుత్వం ప్రవర్తించట్లేదని నాకు అనిపిస్తోంది.

కాని కేటాయింపులు చూస్తే లక్ష్యం సాధ్యం కాదని అనిపిస్తోంది. మొత్తం 2 సంవత్సరాలలో పూర్తి చేయవలసిన ప్రాజక్టులు ఏమిటి, 5 సంవత్సరాలలో పూర్తి చేయవలసిన ప్రాజక్టులు ఏమిటి, ప్రకటించిన ప్రాజక్టులు ఏమిటి అనేది చూస్తే, గోదావరి నదిపైన అతి ముఖ్యమైన దుమ్ముగూడెం ప్రాజక్ట్ గురించిన ప్రస్తావన లేదు, ప్రకటించలేదు. ముఖ్యమంత్రిగారు రాజీవ్ పల్లెబాట సందర్భంగా భద్రాచలం వచ్చినపుడు దుమ్ముగూడెం ప్రాజక్టును రాజీవ్ సాగర్‌గా ప్రకటించారు. ఆ ప్రాజక్టును టేకప్ చేస్తామని చెప్పారు. అయితే ఆ ప్రాజక్టును టేకప్ చేస్తామని చేసిన ప్రకటనే తప్ప, దాని గురించి సర్వేలు పూర్తి కాలేదు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో 2 లక్షల ఎకరాల భూమి సాగయ్యే దుమ్ముగూడెం ప్రాజక్టును మార్చేసి, దానిని కేవలం హైడల్ ప్రాజక్టుగా, విద్యుదుత్పత్తికి ప్రాధాన్యత కలిగిన ప్రాజక్టుగా మార్చేసారు. ఆస్ట్రియా ప్రభుత్వంతో చర్చ అన్నారు. ఆస్ట్రియా ప్రభుత్వం ఎలక్ట్రిసిటీకి ప్రాధాన్యత ఇస్తుంది తప్ప, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

దాని ప్రకారంగా మొత్తం ప్లాన్ మార్చివేసి, 370 మె.వా. ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చేసే సామర్ధ్యంతో కేవలం 20,000 ఎకరాల సాగు అవకాశంతో దుమ్ముగూడెం ప్రాజక్ట్ ప్లాన్ తయారైంది. ఈ ప్రాజక్టుకు ఇరిగేషన్ ప్లాన్ తయారు కావాలి, ఇరిగేషన్ ప్రాధాన్యత కలిగిన ప్రాజక్టుగా నిర్మించాలని వత్తిడి చేస్తే, గౌరవనీయులైన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు భద్రాచలం పర్యటన సందర్భంగా వచ్చినపుడు, చాలా స్పష్టంగా ప్రకటించారు. తెలుగుదేశం ప్రభుత్వం కుదించిన ఈ హైడల్ ప్రాజక్ట్ ప్లాన్‌ను ఇరిగేషన్ ప్రాజక్టుగా రు.7,000 కోట్ల అంచనాతో ఈ ప్రాజక్ట్ నిర్మాణం చేస్తామని ప్రకటించారు. ప్రకటన బాగుంది. నేను ఆనాడే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను.

దాని సర్వే పూర్తి కాలేదు. అధికారులు చెబుతున్నారు, 4 లక్షల ఎకరాల భూమి సర్వే అయ్యే ప్రాజక్ట్ పూర్తి కావాలంటే, ఇంకా 2 సంవత్సరాల టైమ్ పడుతుంది, సర్వే చేయడానికని. బూర్గంపహాడ్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రిగారు ప్రకటించింది ఏమిటంటే, ఏరియల్ సర్వే చేయిస్తాము, వచ్చే మార్చి లోపల దుమ్ముగూడెం ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. మరి ప్రకటించిన దాని కార్యాచరణ ఎట్లా వుందంటే, 2 సంవత్సరాలలో పూర్తి కావలసిన 8ప్రాజక్టులు కాని, 5 ఏళ్లలో పూర్తి కావలసిన 16 ప్రాజక్టులు కాని, 18 ప్రాజక్టులు , పేరు లేని ప్రాజక్టులకు భూమి పూజలు అయిపోతున్నాయి, కాక కాంట్రాక్టులు అయిపోతున్నాయి, వారికి 10% అడ్వాన్స్‌మెంట్‌లు కూడా అయిపోతున్నాయి కాని, దుమ్ముగూడెం ప్రాజక్ట్ మాత్రం ఎక్కడ వేసింది అక్కడే వుంది.

వెనుకబడిన ఉత్తరాంధ్ర కాని, రాయలసీమ కాని, అక్కడ వుండే కీలకమైన ప్రాజక్ట్‌ల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదు. ఈ ప్రభుత్వమైనా శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. టెయిల్ పాండ్ గురించి గతంలో చాలా చర్చ జరిగింది. ఇప్పుడు ప్రకటిస్తున్న టెండర్లలో కాని, పనులలో కాని, అడ్వాన్స్‌మెంట్‌లలో కాని, టెయిల్ పాండ్ ప్రాజక్ట్ లేనే లేదు. టెయిల్ పాండ్ లేకుండా, దుమ్ముగూడెం లేకుండా, ఈ రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు సాగుతుందని అనుకుంటున్న ఈ ప్రభుత్వం, ప్రాజక్ట్‌లలో సమతుల్యత ఎట్లా సాధిస్తుందని నేను ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

ప్రాంతాల అసమానతలను, ప్రాంతాల వారీగా ఇవ్వవలసిన ప్రాధాన్యతలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఈ వాళ వుంది. ఆ విధంగా కాకుండా, ఇదే రకంగా కొనసాగితే, ఈ కేటాయింపులు సరిపోవు. మీరు ప్రకటించిన విధంగా చూస్తే 2 సంవత్సరాలలో 8 ప్రాజక్ట్‌లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ ప్రాజక్ట్‌ల అంచనా వ్యయం 5,776 కోట్లు కాగా, 2004 వరకూ ఖర్చయింది కేవలం రు.2,226. అంటే, ఇవి పూర్తి కావాలంటే, ఇంకా రు.3,750 కోట్లు కావాలి. ఈ సంవత్సరం కేటాయించింది రు.980 కోట్లు. ఆ రకంగా చూస్తే, ఇంకా 3, 4 సంవత్సరాల సమయం పట్టే అవకాశం వుంది కాని, 2 సంవత్సరాలలో పూర్తయ్యే అవకాశం లేదు. 5 సంవత్సరాలలో పూర్తయ్యే 18 ప్రాజక్ట్‌లకు రు.20,000 కోట్లు కావాలి. ఇప్పటికి ఖర్చు చేసింది రు.1790 కోట్లు మాత్రమే. ఇంకా రు.18,400 కోట్లు కావలసి వుంటే, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది రు.1332 కోట్లు. తక్కువ ఎందుకు కేటాయించారని అనడం లేదు. గత ప్రభుత్వాల కంటే ఎక్కువే కేటాయించారని మొదటే నేను మనవి చేసాను. కాని మనకు వున్న కేటాయింపులకు, వున్న వనరులకు గల వ్యత్యాసాన్ని చూస్తే, మనకు వున్న వనరుల కంటే ఎక్కువ లక్ష్యాలు నిర్ణయించుకున్నారా! అని ఆలోచించుకోవలసిన అవసరం వుంది.
మ.12. 20

ఒక వేళ అదే నిజమైతే, మనకున్న వనరులకు అవకాశాలకు మించి లక్ష్యాలు మీరు ప్రకటిస్తే, వాటిని తగ్గించుకుని అయినా, స్పష్టంగా, ఖచ్చితంగా, నిర్దిష్టంగా టైమ్ బౌండెడ్‌గా ప్రాజెక్టులు పూర్తి చేయాలని అంటే ఒక సమస్య ముందుకు వస్తుంది. ప్రకటించిన వాటిని తగ్గించుకుంటే లేదా. ప్రియారిటి ఇవ్వవలసి వస్తే, ఎక్కడ ప్రియారిటి ఇవ్వాలనే ప్రశ్న వస్తుంది? ఆ ప్రియారిటితో చూస్తే వెనక బడిన ప్రాంతాలకు ప్రియారిటి ఇవ్వాలని నేను స్పష్టంగా గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో జల వివాదాలు మొదలుకాకుండా ఉండాలంటే ప్రాంతాల మధ్య సమన్వయం పాటించబడాలంటే ప్రతీ జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవాలి. కేవలం ప్రాంతాలుగా అంటే తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమఅని కాదు. ప్రతీ జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవాలి. కనీసం ఆ జిల్లాలో ఒక పంటకయినా, ఆ ఒక్కపంటలో ఆరుతడి పంటకయినా నీరిచ్చే విధంగా ప్రభుత్వం ప్లాన్ రూపొందించాలి. ఆరుతడి పంటలకు నీరివ్వడానికి కాంటూర్స్‌లో పర్మిట్ చేయకో, ఆ జిల్లాలో తగు వనరులు లేకపోతే ఏమి చేయాలో కూడా చర్చ జరగాలి. ఆ విధంగా చేస్తే ఈ ప్రాజెక్టుల్లో సరిగ్గా నిర్వహించడ్డాయాఅనేది ఒకసారి పరిశీలన చేయాలి. తెలంగాణాలో, ఉత్తరాంధ్రలో, రాయలసీమలో కొన్ని ప్రాంతాలలో వెనకబడ్డ ప్రాంతాలలో సస్యశ్యామలం చేసే ప్రాజెక్టులు 5 సంవత్సరాల కాలపరిమితిలో పెట్టారు. తోటపల్లి, జంజావతి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో అవసరమైన ఈ ప్రాజెక్టులు చాలా వెనకబడిన ప్రాంతాలకు సంబంధించినవి. వాటిని 5 సంవత్సరాల్లో పూర్తి చేసే లిస్ట్‌లో పెట్టారు. తెలంగాణాకి సంబంధించి ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఈ జిల్లాలను సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్న కొన్ని ప్రాజెక్టులు ఏమున్నాయో, వాటికి 5 సంవత్సరాలు పెట్టారు. పోచంపాడు రెండవ దశ ఎన్నేళ్ల నుండో ఆ ప్రాంతంలో కలలు కంటున్నాము. కొన్ని కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తవుతుంది. వాటికి సెకండ్ ప్రియారిటి ఇచ్చారు. ఎస్.ఎల్.బి.సి వరద కాలువ ఉంది. వరంగల్, కరీంనగర్, నల్గొండ జిల్లాలకు అవసరం. దానిని 5 సంవత్సరాల్లో పూర్తి చేసే ప్రాజెక్టుల్లో పెట్టారు. అదే విధంగా, హెచ్.ఎల్.సి రెండవ దశకానీ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకానీ, ఎస్.ఎల్.బి.సి, ఎస్.ఆర్.ఎస్.పి రెండవ దశ కానీ నెట్టెంపాడు, ఎస్.ఆర్.ఎస్.పి వరద కాలువ కానీ ఈ8 కూడా 5 సంవత్సరాల్లో పూర్తి చేసే క్యాటగిరిలో పెట్టారు. ఇది సరైన ఆలోచనాఅని ప్రభుత్వాన్ని పునరాలోచించమని కోరుతున్నాను. కొన్ని విషయాలలో సెంటిమెంట్స్ ముందుకు వచ్చే అవకాశం ఉంది. సెంటిమెంట్స్‌తో రెచ్చగొట్టే పార్టీ మాది కాదనేది స్పష్టంగా అందరికి

తెలిసిందే.  ఆంధ్ర, తెలంగాణాఅనే వైశమ్యాలు రెచ్చగొట్టే అవసరంకానీ, అటువంటి విదానంకానీ మా పార్టీకి లేదు.  ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అందరూ ఐక్యంగా ఉండాలని సమైక్యంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగాలని సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందని గట్టిగా నమ్మే పార్టీ మాది.  కానీ ఈ ప్రభుత్వం తీసుకొన్న కొన్ని చర్యలు, ఆ రకమైన అపోహకు తావు ఇస్తున్నాయోమె ఒక్కసారి పరిశీలన చేసుకోవాలి.  దుమ్ముగూడెం ప్రాజెక్టు ప్రారంభం కాదు.  కానీ క్రింద ఉన్న పోలవరం ప్రాజెక్ట్ భూమి పూజ అవుతుంది.  కాలువలకు టెండర్స్ పిలుస్తారు.  డబ్బు కేటాయింపులు అవుతాయి.  10 శాతం అడ్వాన్స్ ఇస్తారు.  ఇది ఏ సిగ్నల్స్‌ని పంపిస్తుందో రాష్ట్ర ప్రజానీకానికే తెలియాలి?  వరద కాలువ మాత్రం 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అంటారు.  ఏ రకమైన సంకేతాలు  రాష్ట్రానికి వెళతాయో?  ఇది తెలంగాణా, ఆంధ్రఅనే తగాదా కానే కాదు. వెనకబడిన ప్రాంతాలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం వస్తుందని ఒక ఆరుతడి పంటకైనా నీరు ఇచ్చే బాధ్యత మనం తీసుకోకుండా పంట పండే ప్రాంతాలకు రెండవ పంటకు, మూడవ  పంటకు గ్యారెంటీగా నీరు ఇచ్చే బాధ్యత మనం తీసుకోవడం న్యాయమా, సబబాఅని ఒక్కసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.  పోలవరం నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు.  పులిచింతల నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు.  కొంత మంది వ్యతిరేకించినట్లుగా వాటిని ఆపుతామని ప్రకటించినట్లు ఈనాడు మేము ప్రకటించటం లేదు.  భవిష్యత్తులోనూ అటువంటి ప్రకటన చేయము.  కానీ స్పష్టంగా నేనొక ప్రకటన చేస్తాను.  గతంలో చెప్పాము. ఇప్పుడు, రేపు చెబుతాము. వెనకబడిన ప్రాంతాల్లో ముందు నిర్మాణం చేపట్టి ముందు వారిని సంతృప్తి పరచాలి.  ముందుగా ఉన్న వనరులను అభివృద్ధి చెందని ప్రాంతాలకు కేటాయించాలి, ఆ రకంగా కాకుండా ముందుకు వెళితే తప్పకుండా అపోహలు పెరిగే అవకాశం ఉందని చెప్పదలచాను.  ఈ రోజు పోలవరం ప్రాజెక్ట్‌కి మేము వ్యతిరేకం కాదని ముందే చెప్పాను.  ఇక్కడ రెండు సమస్యలు ఉన్నాయి.  పోలవరం ఎక్కడయితే డ్యాం కడుతున్నారో, ఆ కట్టిన దగ్గర నుండి పైన  మునక ప్రాంతమంతా తెలంగాణా ప్రాంతమే.  ఖమ్మం జిల్లాలోనే ఎక్కువగా ఉంది.  షుమారుగా ఏడెనిమిది మండలాలు పూర్తిగా మునిగిపోతాయి.  ఆ నిర్మాణం జరిగితే ఉపయోగపడే ప్రాంతమంతా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించింది.  దుమ్ముగూడెం ప్రాజెక్ట్ గత 20 సంవత్సరాల నుండి చర్చనీయాంశంగా ఉంది.  దానికి కాలువ తీయడంకానీ, డ్యాం కట్టడం కానీ ఏ రకమైన ప్రోగ్రెస్ లేకుండా, పోలవరం డ్యాం కడితే వెంటనే 8 మండలాలు, మునిగిపోయే ఈ ప్రజల సెంటిమెంట్స్ ఏ విధంగా ఉంటాయో ఆలోచించాలి.  ఒక నెల ముందు దీనినికట్టిన తరువాత ఇక్కడ నీరు పారించిన తరువాత పోలవరం కట్టమనండి.  పులిచింతల కట్టమనండి  అభ్యంతరం లేదు. కనీసం ఒక్కసారే ప్రారంభించే ప్రక్రియ అయినా ప్రారంభం చేయండి.  దీనికి మాత్రం మాటలు మాట్లాడి, వాగ్దానాలు చేసి చేతులు చాస్తే ఇది ఏ రకమైన పరిణామాలకు దారి తీస్తుందో ఆలోచించాలి.  పోలవరం ప్రాజెక్ట్ వీలయితే ఎత్తు తగ్గించి మునక లేకుండా చేసే అవకాశం ముందుగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది.  260 గ్రామాల వరకూ మునుగుతాయి.  పోలవరం ప్రాజెక్ట్ క్రింద పంట పండించేవారు సంతోషిస్తే మునిగిపోయినవారు బాధ పడే పరిస్థితి ఉంది.  ప్రాజెక్ట్ కట్టాలంటే మునక తప్పదు.  ఈ విషయం తెలుసు.  ఏ ప్రాజెక్ట్ కట్టాలన్నా కొన్ని ప్రాంతాలు మునగక తప్పదు.  మునిగిపోయిన దానికిగాను ఏమి ఆలోచిస్తున్నాము. వీలయితే ప్రత్యామ్నాయ అవకాశాలు  ఉంటే పోలవరంలో మునక ప్రాంతాలు లేకుండానే ముందుకు సాగవచ్చేమో ఆలోచించవలసిన అవసరం ఉంది. నిపుణులు చెబుతున్నారు.  ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌ని నిర్మాణం చేస్తే వరంగల్ జిల్లా పీఠ భూముల నుండి కాలువలకి మునక లేకుండా పోలవరం ప్రాంతానికి నీరందించే అవకాశం ఉందని ఒక ఇంజనీర్ చెబుతున్నారన్న విషయం ఉంది.  పత్రికలలో వచ్చింది.  1986లో ఆ నాడు ఇంజనీర్లు, బ్రిటిష్ ఇంజనీర్లు చిన్న చిన్న ఆనకట్టల ద్వారా పెద్ద మునక లేకుండా అనేక డిజైన్లు తయారు చేసిన చరిత్ర ఉంది.  ఇది పత్రికలలో వచ్చింది.  ఇప్పుడు కొత్త టెక్నాలజీ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ద్వారా మునక లేకుండానే నీరు తీసుకుపోయే అవకాశం ఉంది.  ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని మార్పులు చేర్పులు చేసే అవకాశం ఉందాఅని ఆలోచించాలి.  వీలయినంత తగ్గించే అవకాశానికి ప్రభుత్వం చర్యలు  తీసుకోవాలని మా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము.  మునిగిపోయిన ప్రాంతాలకు సంబంధించి నిర్వాసితుల సమస్య పరిశీలిస్తే, ప్రపంచంలో వివిధ దేశాలో, భారతదేశంలో,

( శ్రీ డి. శ్రీధర్ బాబు  అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

ఆంధ్ర దేశంలో ఒక ప్రాజెక్ట్ కట్టిన తరువాత మునిగిపోయిన ప్రాంతాలవారిని ఉద్దేశించి మాటలు బ్రహ్మాండంగా చెబుతున్నాము. కానీ ఆచరణలో మాత్రం ఏమీ లేదు. 50,70,80 సంవత్సరాలైనా నిర్వాసితులై మునిగిపోయిన వారికి భూములు లేక నష్టపరిహారం లేక చెప్పులు అరిగేటట్లు ఆఫీసుల చుట్టూ, మంత్రుల చుట్టూ, ప్రభుత్వాల చుట్టూ తిరిగిన సంధర్భాలు ఉన్నాయి. ఇప్పటికీ ఆంధ్ర దేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి నిర్వాసితులైన వారికి నష్టపరిహారం లేకుండా ఉంది. శ్రీశైలం డ్యాం క్రింద నష్టపరిహారం అందని వారు ఇప్పటికీ ఉన్నారు. తోటపల్లి డ్యాం క్రింద కూడా నష్టపరిహారం రాని వారున్నారు. ఈ విధంగా నష్టపరిహారం రాకుండా ఇబ్బంది పడుతున్న అనుభవాలు మనం చూస్తున్నాము. ఈ విధంగా ప్రాజెక్టుల నిర్మాణం చేసేటప్పుడు నిర్వాసితుల సమస్యను తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రాజశేఖరరెడ్డిగారు నిజాయితీతో, ఎంతో మంచి మాటలు మావద్ద చెప్పినందున మాకు కొంచెం ఆశ కలిగిస్తోంది. వారు భద్రాచలంకు రాజీవ్ పల్లెబాటకు వచ్చినప్పుడు మాగోడు వినండని పోలవరంకి చెందిన వారు, వారి బస్సుకు అడ్డంపడిపోయి అడిగితే, ఒక ఎకరం మెట్టభూమి నష్టపోతే ఇక్కడ ఒక ఎకరం మాగాణి భూమి ఇస్తామని ప్రకటన చేశారు. సంతృప్తికరమైన విషయమే. ఇల్లు పోతే రెండు, మూడు గదుల పక్కాఇల్లు ఇస్తామన్నారు. సమస్య ఏమిటంటే, గత అనుభవాలను పరిశీలిస్తే చట్టపరంగా ఒక రక్షణ ఉంటే తప్ప లాభం లేదు. మంత్రి, ముఖ్యమంత్రి వాగ్దానాల మీద ఆధారపడితే అవి చాలా సంధర్భాలలో అమలు జరగలేదు. అది గుర్తు పెట్టుకోవాలి. నిర్వాసితులు తమ భూములను, ఆస్తులను కోల్పోయిన తరువాత ప్రభుత్వం చుట్టూ అన్నమో, రామచంద్రాఅని తిరగవలసిన గతి లేదు. వారికి ఆ ఖర్మ అవసరం లేదు. ఆ రకంగా అడుక్కోవలసిన అవసరం లేదు. వారు ఆస్తులను కోల్పోతున్నారు. ప్రభుత్వం ఒక చట్టాన్ని తేవాలి. క్లియర్‌కట్‌గా ఒక ప్రొవిజన్ ఉండాలి. దీనికి సంబంధించి శాసనసభలో ఒక చట్టం తీసుకురావలసిన అవసరం ఉంది. కొన్ని రాష్ట్రాలలో చట్టాలు, ప్రొవిజన్స్ ఉన్నాయి. మనం వాటిని అధ్యయనం చేయాలి. డ్యాం కట్టకముందు కాలువలు తీయకముందు , మునిగిపోయే ముందే వారికి ఇళ్లు, పొలాలు వేరే చోట ఇప్పించి, పూర్తి రక్షణ ఆ నిర్వాసితులకి కల్పించాలి. ఆ తరువాతనే ప్రాజెక్ట్ కట్టే విధంగా చ ట్టాలు తీసుకురావాలితప్ప ముందు మీరు పొలం ఇవ్వండి, అక్విజిషన్ చేస్తాము, డ్యాం కడతాము, మీరు మునిగిపోతారు, బయటకు వెళ్లండి చెట్ల క్రింద ఉండండి తరువాత ఇళ్ల స్థలాలు, పొలాలు ఇస్తామని చెప్పటం సరైనది కాదు.

మ.12.30

ఆ రకమైన వైఖరి తీసుకొంటే అది ప్రజలకు న్యాయం చేయదని సభ దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. కాబట్టి మంత్రి గారు సమాధానం చెప్పేటప్పుడు తప్పక స్పందించాలని కోరుతున్నాను. నిర్వాసితులకు స్పష్టమైన హామి ఇచ్చే విధంగా ఈ సభలో చర్చ జరగాలని కోరుతున్నాను.

టెండర్ల వ్యవహారానికి సంబంధించిన విషయాలపై సభలో చర్చ జరుగుతోంది. ప్రాజెక్టులకు సంబంధించినంత వరకు, నీతిగా, నిజాయితీగా, ఆదర్శవంతంగా, ప్రజలను ఉత్సాహపరిచే విధంగా, ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఎంత ఘనత వహించిందో, ఆ ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ల విషయంలో, అంత పారదర్శకతతో వ్యవహరించడం లేదని చెపుతున్నాను. అవినీతి జరిగిందా? ఎంత జరిగింది? ఎన్ని వందల కోట్ల రూపాయల అవినీతి జరిగింది. చంద్రబాబునాయుడు గారంత లోతుగా స్టడీ చేయలేదు. కానీ, ఒక 'నీలి నీడ' ప్రభుత్వంపై వచ్చే అవకాశం కనిపిస్తోంది. అంతకు ముందు అనుమానం తక్కువగా ఉండేది. కానీ, సభలో జరిగిన చర్చ తీరు చూస్తుంటే నా అనుమానం బలపడుతోంది. ప్రతిపక్షాల వారు ఏమి చేస్తున్నారు. మీరు ఫలానా కి.మీ.కి రూ.213 కోట్ల నుండి 293 కోట్లకు కోట్ చేశారు. రూ.90 కోట్లు ఎక్స్‌ట్రా ఎస్టిమేషన్ కంటే ఎక్కువకు ఇచ్చారు. దీని విషయమేమిటి? టెండర్లలో 9 గ్రూపులు ఉన్నాయి. రూ.1300కోట్లకు ఎక్కువకు ఇచ్చారు. ప్యాకేజీ వారికి ఎక్కువగా ఇచ్చారని మీరు ఆరోపణ చేశారు. దానికి ప్రభుత్వ పక్షం నుండి రావాల్సిన సమాధానం ఏట్లా ఉండాలో ఆ విధంగా లేదు. ఎలా ఉందంటే 'ఈ రోజు మేము కేటాయించామని మీరు చెపుతున్నారు, కానీ మీరు నాలుగు సంవత్సరాల క్రితం ఫలానా పనుల నిమిత్తం రూ.430కోట్లకి ఎస్టిమేషన్ వేసి రూ. 540 కోట్లకి కేటాయించ లేదా? అని అంటున్నారు'. అంటే, దీని

అర్ధమేమిటి? ప్రజలు ఏమి అర్ధం చేసుకొంటారు. మీరు ఎక్స్‌ట్రాగా కోట్ చేస్తున్నారంటే, ఆ విమర్శలు తప్పని ఖండించాలి. దానికి కేటాయించిన కేటాయింపులు ఎంతో వివరించాలి. కానీ, మీరు అది వదిలేసి, వంద కోట్లు మీరు తిన్నారు కదా అని మాట్లాడితే ప్రజలేమి అర్ధం చేసుకొంటారు. పత్రికల్లో సంపాదకీయాలు, వార్తలు వచ్చాయని ప్రస్తావన చేసి చంద్రబాబునాయుడు గారు గంట సేపు చదివారు. వాస్తవం. పత్రికల్లో వచ్చాయి కాబట్టి అవి ఏ విధంగా కరక్టు కాదో మీరు చెపితే సంతోషించే వారం. కానీ ప్రభుత్వ పక్షం నుండి సమాధానం ఏమి వస్తోందంటే, మీరు ఈ రోజు పత్రికలను చూపిస్తున్నారు, మరి మీ ప్రభుత్వ హయాంలో వుండగా వచ్చిన వార్తలను మేము చదివి వినిపిస్తామంటూ, 50 పత్రికల్లో వచ్చిన వార్తలను డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి గారు చదివి వినిపించారు. దాని అర్ధమేమిటో మీరే అర్ధం చేసుకోవాలి. ఈ రోజు పత్రికల్లో వచ్చినవి తప్పే, అలాగే ఆ రోజు పత్రికల్లో వచ్చినవి తప్పే? మీరు నిజాయితీగా పనిచేస్తున్నారు? మేము నిజాయితీగా పనిచేస్తున్నామనా? లేక పత్రికల్లో అప్పుడప్పుడు అలాగే వస్తాయని, వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఈ లోకానికి మీరు చెప్పదలచుకొన్నారా? లేదు, ఈ రోజు పత్రికల్లో వచ్చింది కరెక్టు, మేము తప్పు చేస్తున్నామని, మమ్మల్ని విమర్శించే హక్కు మీకు లేదని.... ఎందుకంటే గతంలో మీరు చేశారు, కాబట్టే మీపైన పత్రికల్లో వచ్చింది అని చెప్పదలచుకొన్నారా అన్న విషయాలు స్పష్టం కావాల్సిన అవసరం ఉంది. ప్రజలు రెండవ విషయానికే ప్రాధాన్యత ఇస్తున్నారేమో. వీరు బుద్ధిమంతులు, వారు బుద్ధిమంతులని ప్రజలు అనుకోవడం లేదు. మా లీడర్ నర్సింహయ్య గారు అప్పుడప్పుడు 'వీరు వెజిటేరియన్ కాదు, వారు వెజిటేరియన్ కాదు ఇద్దరూ నాన్ వెజిటేరియన్' చెపుతుంటారు. ఎవర్నో జనరల్‌గా కమెంట్ చేసి, ఎవర్నో ఇరుకున పెట్టాలని నా ఉద్ధేశ్యం కాదు. రాష్ట్ర ప్రజలు తమకి అన్నం పెట్టె ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర శాసనసభలో చర్చ జరుగుతున్నప్పుడు ఆ చర్చ ఎలా ఉండాలని కోరుకొంటారో ఆలోచించండి. ప్రభుత్వమన్న తరువాత అవి,ఇవి నిర్వహిస్తున్నట్లు 46వేల కోట్ల రూపాయల పనులు నిర్వహిస్తున్నప్పుడు, ఆ పనుల్లో తప్పొప్పులు ఉండవా అని ప్రభుత్వ పక్షం వారు అనుకొంటున్నారు. తప్పనిసరిగా తప్పులు, లోపాలు ఉంటాయి. తప్పులను ఎత్తి చూపే వారు దొరికితే సంతోషించాలి. విమర్శకులను, ఎత్తి చూపించే వారిని ఆహ్వానించాలి. అప్పుడే ప్రభుత్వం యొక్క నిజాయితి రాటుదేలుతుంది. ఆ విధంగా నిష్పాక్షికంగా, పారదర్శకతతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈనాటి రాష్ట్ర రాజకీయ వాతావరణంలో ఆ రకమైన బాధ్యతాయుతమైన పాత్రని నిర్వహించాల్సిన అవసం ఉందని భావిస్తున్నాను. మరో ప్రక్క బాగా విమర్శించామని ప్రతిపక్ష నాయకులు అనుకోవచ్చు. ఒకవేళ గతంలో తప్పులు జరిగినా, ఇప్పుడు తప్పుల్ని ఎంచి చూపడంలో చూపిస్తున్న ఉత్సాహం, గతంలో తప్పై పోయింది, గతంలో పాఠాలు నేర్చుకొన్నాం, నీతిగా, నిజాయితీగా పరిపాలించే విధంగా చూడాలనే దృష్టితో, ఆ నిజాయితీతో చూస్తూ తప్పులు వెతికి, విమర్శిస్తున్నారా అంటే అదీ లేదు. మనకు ఆ ఛాన్సూ లేకుండా పోయింది. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టులు పూర్తి చేస్తే, అధికార పక్షం వారు చెప్పిన మాట కరెక్టు ఔతుంది. ఈ ప్రాజెక్టులు సక్రమంగా పూర్తైతే వచ్చే 5 సంవత్సరాలు ఇక్కడే కూర్చొంటారని భావనతో రాజకీయ లబ్ది పొందడానికే విమర్శలు చేస్తున్నారు. ఈ నాయకులలోఅంత నిజాయితి కనిపించడం లేదు. ఆ నిజాయితీనే వారికి ఉంటే, ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణ నిమిత్తం రూ.46వేల కోట్లను కేటాయించిందని, మేము చేయలేని పని వీరు చేస్తున్నందుకు నేను సంతోషిస్తున్నానని ఆయన చెప్పాల్సి ఉండేది. ఆయన ఆ మాట చెప్పకపోగా ' మీరేం చేశారు, మేము చేసిన వాటినే మీరు కొనసాగిస్తున్నారు' అన్నారు. మన చరిత్ర తెలియక కాదు. వ్యక్తిగతంగా ఎవర్నీ అగౌరవపరచడం లేదు. మన చరిత్ర అంటే, తెలుగుదేశం పార్టీ చరిత్ర, ప్రాజెక్టులపై ఆ పార్టీ వైఖరీ, రాష్ట్రానికి తెలియంది కాదు. స్పష్టంగా ప్రాజక్టుల నిర్మాణం చేయాల్సిన అవసరాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, రోడ్లు, భవనాలకు ప్రియారిటీ ఇచ్చారే తప్ప రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రియారిటీ ఇవ్వలేదు. అందుకే ప్రజలు శపించారు. మిమ్మల్ని అక్కడ (ప్రతిపక్షం) కూర్చోపెట్టారు. ఇది వాస్తవమైన విషయం. ఆ తప్పు మీది కాదు. మిమ్మల్ని నడిపించిన ప్రపంచ బ్యాంకుది. ప్రపంచ బ్యాంకు విధించిన షరతులు..... ' మా దగ్గర డబ్బు తీసుకు వెళ్లిన డబ్బు ఏ విధంగా ఖర్చు చేయాలో' ఆదేశించారు. భారీ నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేయడానికి ప్రపంచ బ్యాంకు ఒప్పుకోలేదు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలవొగ్గి చంద్రబాబునాయుడు ప్రభుత్వం నీటి ప్రాజెక్టులకు వెళ్లడం లేదని, ఇది నిజం కాదా అని నిలదీశాం. అయినా, ఆనాడు వారు సమాధానం చెప్పలేదు. ఈనాడైనా చెపుతారా? చెప్పలేరు. ప్రపంచ బ్యాంకును విమర్శించినందుకు ఆ ప్రాజెక్టులకు కండిషన్స్ పెట్టారు. ప్రపంచ బ్యాంకు అప్పుల్ని విమర్శించినందుకు మమల్ని పదేపదే

విమర్శించడం, అప్పు తేవడం కూడా ఒక ఆర్ట్ అన్నట్లు చెప్పారు. మా ముఖాలను చూడబట్టే అప్పులు ఇచ్చారని చెప్పారు. మేము ఏనాడు అప్పులను తేవడానికి విమర్శించలేదు. ఇప్పుడు కూడా రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం కూడా అప్పులు తేవడానికే ప్రయత్నిస్తోంది. అప్పులు తెచ్చిన కారణాలను ఆనాడు విమర్శించామే కానీ, అప్పు తెచ్చినందుకు విమర్శించలేదు. రాష్ట్రాభివృద్ధిని చేయాలంటే అప్పులు తీసుకోవచ్చు. ప్రపంచ బ్యాంకు అప్పుల గురించి జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రపంచ బ్యాంకు కేవలం పేద వారికి సహాయం చేసే ఉదారమైన సంస్థ మాత్రమే కాదు. ఆ బ్యాంకు తన కార్యకలాపాల ద్వారా , రాజకీయాలను అదుపుచేయడానికి, రాజకీయాలను తమ చేతుల్లో ఇముడ్చుకోడానికి ఆలోచిస్తున్న కొంతమంది చేతుల్లో ఒక పావు. ప్రపంచబ్యాంకు స్వాతంత్ర సంస్థ కాదు. కాబట్టి ఆనాడు విమర్శించాము. నేడూ చెపుతున్నాము. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అప్పులు తీసుకురావాలి. ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టుల కోసం కండిషన్స్ లేకుండా అప్పు ఇస్తే, ఆ అప్పుతోనే ఈ ప్రాజెక్టులు కట్టడానికి అభ్యంతరం లేదని చెపుతున్నాను. ప్రపంచ బ్యాంకు పెట్టే షరతులకు మేము వ్యతిరేకం. ఆ షరతులను తెలుగుదేశం ప్రభుత్వం పాటించింది. ఆ షరతుల ప్రకారం రాష్ట్రాన్ని అధోగతి పాలు జేసింది. రాష్ట్ర ప్రజల సౌకర్యాలను, సబ్సిడీలను దూరం చేశారు. పేద వారికి చదువును దూరం చేశారు. వైద్యం దూరం చేశారు. సబ్సిడీలను దూరం చేశారు. ఉద్యోగాలు దూరం చేశారు. అందుకే ప్రజలు వారిని (తెలుగుదేశం పార్టీని) దూరం చేశారు. ఆ పరిస్థితుల్లో ప్రాజెక్టులు పూర్తి చేయాడానికి ప్రయత్నం చేయడం, ఆ ప్రయత్నం చేసే వారిని ప్రశంసించడం మనం చేయాలి. నిజాయితీగా చేయాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం నుండి గానీ, మిగతా పక్షాలు గానీ, ప్రాజెక్టులు ముందుకు తీసుకు వెళతామని, తప్పు ఒప్పులు ఉంటాయి. వాటిని విమర్శించాలి. ఆ తప్పులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందే. ఈ విషయంలో ప్రభుత్వం నిజాయితీగా సమాధానం చెప్పాల్సిందే. ఈ ప్రాజెక్టులకు ఎవరూ అడ్డుపడే పని చేయరాదన్నది మా అభిప్రాయం. కాలయాపన జరిగే పరిస్థితిని చేయరాదు. మీరు సుప్రీం కోర్టుకి వెళ్లాలంటున్నారు. సుప్రీం కోర్టుకి వెళ్లాల్సిన అసరం ఏమిటి? ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకొంటే అభ్యంతరం లేదు ఆ 9మందికే ఇవ్వాలని ఏమీ తీర్పు చేప్పలేదు. ఆ 9మందికి మళ్లీ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికి, వీరికి కాకుండా అందరికి ఇవ్వడానికి నిర్ణయం తీసుకొన్నామని చెప్పి ప్రభుత్వం టెండర్లను క్యాన్సిల్ చేసినా కాదనే హక్కు ఎవరికీ లేదు. సుప్రీమ్ కోర్టు కూడా క్యాన్సిల్ చేస్తుంది.

మ. 12.40

ఆ రకమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా పారదర్శకత నిరూపించుకోవడం మన చేతుల్లోనే ఉంది. కోర్టు తీర్పులను కూడా ఎవరికి అనుకూలంగా వారు మార్చుకోవాలని చూస్తున్నారు. అవసరం లేదు. కోర్టు తీర్పులలో చాలా తప్పులు మొదటి కోర్టు తీర్పులోఇచ్చింది. రెండవ కోర్టు తీర్పు ఈ తప్పులన్నీ సర్దుబాటు చేసింది. బాగుందని చెప్పింది. బాగుందని చెప్పిన దానిని ఒకళ్లు ప్రశంసించడం, బాగులేదని చెప్పిన దానిని మరొకళ్లు ప్రశంసించడం. అసలు ఆ తీర్పులోనే ఉంది. అంటే, నేను కొత్త సభ్యుడిని కాబట్టి నిబంధనల గురించి నాకు తెలియదు. కోర్టు తీర్పు మీద ఏ కామెంట్సు చేయవచ్చో, చేయకూడదో అనేది ఒకసారి కోర్టు తీర్పు అడ్డంగా రాసిన దానిని సర్దుబాటు చేసి, చక్కగా ఉందని రాసినప్పుడు అంటూనే, ఈ చక్కగా ఉందని రాసిన తీర్పు పైన కూడా మళ్లీ అడ్డంగా రాసే అవకాశం ఇంకోచోట ఉంటుంది కదా! ఒకసారి ఒక కోర్టు తీర్పు చెప్పి, ఆ కామెంటును తనే సరి చేసిన తర్వాత, ఈ సరి చేసిన కామెంటును తానే మళ్లీ మార్చి, మళ్లీ తప్పు పట్టే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ కోర్టులు కాదు, మనం నిర్ణయించాలి. ప్రజల కోర్టు నిర్ణయించాలి. వాళ్లు తప్పు చేశారని, ఒప్పు చేశారని. మళ్లీ ప్రజల తీర్పును ఒప్పుకుని వుండేటట్లు మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే, మన ప్రజాస్వామ్యంలో ఎప్పటి కప్పుడు మళ్లీ తీర్పు చెప్పే అవకాశం లేదు. అయిదేళ్లలో ఐదు వందల సార్లు తీర్పు చెప్పే అవకాశం లేదు. కాబట్టి, ఐదేళ్లూ తాము మేము ఏమి చేసినా, కరెక్టు అనే అంచనాకు పోకుండా ఎప్పటికప్పుడు ప్రజాతీర్పును గౌరవిస్తూ, ఎప్పటికప్పుడు ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా ప్రజలు మెచ్చే విధంగా పరిపాలించడం అవసరం. ఈ పద్ధతిలో పోతే, ప్రజలు మెచ్చుతారని అంచనా వేయండి.

మేమనుకుంటున్నాం, మా పార్టీ అనుకుంటున్నది, వెంటనే ఆ మొత్తం టెండర్లు రద్దు చేసి మళ్లీ ఫ్రెష్‌గా నోటిఫికేషను ఇచ్చివుంటే ప్రజలు చక్కగా ప్రశంసించి ఉండేవారు. ఫస్టు కేటగిరీ టెండర్లకు, సెకండు కేటగిరీ టెండర్లకు వచ్చిన తేడాను ప్రజలు గమనిస్తున్నారు. ఒక కేటగిరీలో లెస్‌గా వచ్చిన వారు ఇంకొక కేటగిరీలో ఎక్సెస్ ఎలా వెడతారండీ? కాంపిటీషను తక్కువ ఉంది అన్నారు. దానికి మేము చెప్పాము, బహిరంగంగా పేపర్లో ప్రకటన ఇచ్చాము. ఏమంటే వీలైనంత ఎక్కువ మంది పాటదార్లు పాల్గొనే విధంగా గైడ్‌లైన్సు రూపొందించండి. వీలైనంత ఎక్కువ మంది పాల్గొనే విధంగా గైడ్‌లైన్సు సవరించండి. ఫ్లెక్సిబిలిటీ పాటించండి అని చెప్పి, బహిరంగంగా విజ్ఞప్తి చేశాము. ఉన్న టెండర్లను రద్దు చేసి, కొత్త టెండర్లను పిలవమని, కోర్టు తీర్పును గౌరవించండి అని చెప్పాము. ఈ విషయాలను స్పష్టంగా చర్చించడం కోసం అఖిలపక్ష సమావేశం పెట్టాలని మా పార్టీ చెప్పింది. అయినా, వీటిలో ఏ ఒక్కదానినీ కూడా పాటించలేదు. పాటించకపోవడానికి ప్రభుత్వానికి వచ్చిన అడ్డంకులు, ఇబ్బందులు ఏమిటో ఎక్కడా ప్రకటన చేయలేదు. మాకు ఎక్స్‌ప్లనేషన్ చేయలేదు. కాబట్టి, ఇలాంటి అనుమానాలు వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇలాంటి అనుమానాలు లేకుండా వ్యవహరించాలని చెప్పి మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

మూడు ముఖ్య విషయాలపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని మేము భావిస్తున్నాము. ప్రధాన ప్రతిపక్ష నాయకులు కోరినట్లుగా హైటెక్ సింగిల్ పవర్ కమిటీల విషయం అవసరం లేదని మా అభిప్రాయం. ఎందువల్లనంటే, ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం. ప్రజలు ఎన్నుకొన్న సంస్థలు జవాబుదారీగా ఉండాలి .ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొన్న వారికి సంబంధం లేకుండా ఇంకా ఎవరో ఆఫీసర్లు, టెక్నికల్ కమిటీలు వేసి, వాళ్ల పెత్తనాన్ని మనం భరించవలసిన అవసరం ఏమీ లేదు. కాంక్రీటుగా తప్పు జరిగిందంటే, ఎంక్వయిరీ చేయడానికి కమిటీలు వేయడం వేరు. కానీ, మొత్తం ప్రాసెస్ నియంత్రించే విధంగా టెక్నికల్ కమిటీల పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం సరైనది కాదు.

సుప్రీం కోర్టు అంటున్నారు. దానికి, పోకుండానే ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని మా అభిప్రాయం. కాంట్రాక్టర్లకు నష్టం జరిగిందని సుప్రీం కోర్టు చెప్పింది. నష్టం జరిగిందంటే నష్టం ఇవ్వకూడదని చెప్పడం లేదు. కాంట్రాక్టర్లు నష్టపోవాలని మేము చెప్పడం లేదు. కాంట్రాక్టర్లు పెట్టిన ఖర్చు అప్పటి వరకూ ఉంటే వాళ్లకు వాపసు ఇచ్చివేయవచ్చు. దానికి అభ్యంతరం లేదు. ఏదైతే వారు ఖర్చు పెట్టామని చెప్పారో, ఆ ఖర్చు పెట్టింది లెక్క చేసి, వారు పెట్టిన డబ్బును వాపసు చేయవచ్చు. మిగతా ప్రాసెస్ మనం నిర్వహించవచ్చు. అందుకు ప్రభుత్వం పూనుకోవాలి. కాబట్టి ఇలాంటి విషయాల గురించి సుప్రీం కోర్టుకు పోవాలన్న మాట ఏదైతే ఉందో అది డిలే ప్రాసెస్ తప్ప మరొకటి కాదు. అలాంటి అవసరం లేదు. ఈ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టుల గురించి, టెండర్ల గురించి, వెనుకబడిన ప్రాంతాల గురించి, ప్రాజెక్టులు టేకప్ చేసే పద్ధతుల గురించి, మనకు ఇచ్చే డబ్బు గురించి వివరంగా చెప్పాలి కెనడా కన్సార్టియం ఇస్తుందని అంటున్నారు. జపాను, ఎల్‌ఐసి ఇస్తుందని అంటున్నారు. వాళ్లు ఏమిస్తున్నారు? ఏమీ ఇవ్వడం లేదు. ఇంకొక ప్రక్క అసలు అనుమతులు లేని ప్రాజెక్టులలో డబ్బు ఎక్కడ వస్తుందని అడుగుతున్నారు. మేము అడగటం కాదు. ప్రభుత్వ భాగస్వాములు అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వ భాగస్వాములు టిఆర్ఎస్ పార్టీ ఈ సభలో ఈ ప్రాజెక్టుల చర్చలో పాల్గొంటారో లేదో నాకు తెలియదు. ప్రాజెక్టుల చర్చలో పాల్గొంటే, మరి నరేంద్ర గారి అభిప్రాయం చెబుతారా? లేకపోతే, ఇక్కడ విజయరామారావు అభిప్రాయం చెబుతారో నాకు తెలియదు. కాని వారు మాత్రం ఒక ప్రకటన చేశారు.

( సభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి నుంచి అభ్యంతరాలు)

సత్యనారాయణ రెడ్డి గారూ, ఓపిక పట్టండి కాస్త . ఒకటే అభిప్రాయం ఉంటే ఈ మాట మాట్లాడే అవకాశం నాకు వచ్చేది కాదు. ఒకటే అభిప్రాయం లేదన్నది స్పష్టం. కేంద్ర మంత్రిగా ఆయన ఉంటూ రాష్ట్ర ప్రభుత్వంలో టిఆర్ఎస్ భాగస్వామ్యంగా ఉంటూ, స్పష్టంగా ప్రకటన చేశారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల మాటలు నీటి మూటలు. అధ్యక్షా, ఈ ప్రాజెక్టుల మాట లన్నీ నీటి

మూటలని కేంద్ర మంత్రి నరేంద్ర గారు స్పష్టంగా ప్రకటన చేశారు. అసలు అనుమతులు లేకుండా డబ్బు ఎక్కడ నుంచి తెస్తారని ప్రకటన చేశారు. ఈ రకంగా ప్రకటన చేయడం రాష్ట్ర ప్రజలకు ఏ సంకేతం ఇస్తుంది? అంటే రెండు రకాల సంకేతాలిచ్చే అవకాశం ఉంది. రాజశేఖర రెడ్డి గారు చెప్పేవన్నీ అబద్ధాలు, అక్కడ పర్మిషన్లు లేవు, డబ్బులు లేవని. కాబట్టి ఇదేమీ జరగదని సంకేతం పోవచ్చు. లేదా రాజశేఖర రెడ్డి గారు మంచి ప్రయత్నం చేస్తున్నారు, సరే, టి.ఆర్.ఎస్. ప్రాంతం వారు అడ్డు పడుతున్నారు, లేదా అవాకులు చెవాకులు పేలుతున్నారని. ఇలాంటి పనికి మాలిన మాటలు టిఆర్ఎస్ మాట్లాడటం కరెక్టు కాదనే సంకేతం కూడా పోవచ్చు. ఇందులో మొదటి సంకేతం పోయినా, రెండవ సంకేతం పోయినా ఇక్కడ టిఆర్ఎస్ వారు ఈ ప్రభుత్వ భాగస్వామ్యం గురించి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఒకవేళ ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నా లేకపోయినా వాళ్లకు పౌరుషం ఉన్నా లేకపోయినా ఇలాంటి మాటలు మాట్లాడే వారిని భాగస్వాములుగా ఉంచుకోవలసిన అవసరం ఉందా లేదా అని కాంగ్రెస్ వాళ్లు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఇది టిఆర్ఎస్ మీద కోపంతో నేను చెప్పడం లేదు. టిఆర్ఎస్ మీద నాకు కోపం కాదు. టిఆర్ఎస్ ప్రత్యేక తెలంగాణా కావాలని అంటోంది. మేము సమైక్య ఆంధ్రప్రదేశ్ కావాలని అంటున్నాము. సమైక్య ఆంధ్రప్రదేశ్, సెపరేట్ తెలంగాణా విధాన పరమైన అంశాలు తప్ప, వేరే రకమైన వ్యక్తిగత ద్వేషాలు కాదు. పాలిటిక్సు అవసరం లేదు. కాని ఇక్కడ కనీసం ఉమ్మడి మంత్రి వర్గ బాధ్యతలని కొన్ని ఉంటాయి. కేంద్ర మంత్రిగా ఉంటూ, కేంద్ర ఉమ్మడి మంత్రి వర్గంలో భాగస్వాములుగా ఉంటూ కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం ఆమోదిస్తున్న ప్రాజెక్టుల గురించి అడ్డంగా మాట్లాడే హక్కు నరేంద్ర గారికి ఎవరిచ్చారు? అలాంటి ప్రకటన వస్తే ..

ఛైర్మన్ : సభ్యులు గమనించాలి. సభలో లేని వ్యక్తుల గురించి మనం మాట్లాడవద్దు. దయచేసి try to restrict your point.

శ్రీ టి. వీరభద్రం : అధ్యక్షా, సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడే వారి సంఖ్య లెక్కపెట్టుకుంటూ పోతే, నేను ఎన్ని వేళ్ల వాడిని అవుతానో. నేను వేల నెంబర్లో వస్తాను. నా సీరియల్ నెంబరు వేల సంఖ్యలో వస్తుంది. కాబట్టి, టెక్నికాలిటీస్ జోలికి పోవద్దు . స్పష్టంగా మీరు ఆన్సర్ చేయండి. ఇది తప్పయినా రైటయినా చెప్పండి. ఇప్పుడైనా అన్నారని చెప్పండి సత్యనారాయణ రెడ్డి గారూ. మీ మంత్రి గారు మాట్లాడింది రైటని మీరనుకుంటున్నారా? తప్పని మీరనుకుంటున్నారా చెప్పండి.

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ టి. వీరభద్రం : చెప్పలేరు. స్పీకరు అడిగినా ఎవరడిగినా చెప్పలేరు. ఇక్కడ అందరూ అడిగినా, అడగకపోయినా మిమ్మల్ని ప్రజలు అడుగుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పవలసిన బాధ్యత మీకు ఉంటుంది. With all respects, టిఆర్ఎస్ పార్టీ పట్ల, నాయకుల పట్ల ప్రత్యేకించి సత్యనారాయణ రెడ్డి గారి పట్ల అమితమైన గౌరవంతో చాలా వినమ్రంగా విజ్ఞతాపూర్వకంగా చెబుతున్న మాట తప్ప, కోపంగా చెబుతున్న మాట కాదు. ఒక బాధ్యత మనకు ఉంది. ఒక మాట మాట్లాడేటప్పుడే ఈ రాష్ట్ర ప్రాజెక్టుల గురించి ఎన్ని మాట లు గతంలో మాట్లాడేము? ఈ రోజు కొత్త మాటలు మాట్లాడుతున్నాము. దీనికి అర్థం ఏమిటి? దీనికి అర్థం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనకు ఉంది అని మాత్రం నేను చెప్పదలచుకున్నాను. కాబట్టి ఈ ప్రాజెక్టుల విషయంలో ఎవరైనా సరే, అది కేంద్ర మంత్రి గారు కావచ్చు, రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు కావచ్చు, ఎవరైనా సరే, ప్రాజెక్టుల స్పిరిట్‌ను బలహీన పరిచే విధంగా కాకుండా, ఎవరైనా తప్పులు ఉంటే విమర్శించండి. నిర్దిష్టంగా పాయింట్ అవుట్ చేయండి. కాని ప్రాజెక్టులు కొనసాగాలని కోరుకోండి. ప్రాజెక్టులు కొనసాగించడానికి అనుమతులు రాకపోతే అనుమతులు లేవు కాబట్టి సాగవు అని అనకండి . అనుమతులు లేకపోతే అందరం కలిసి ఢిల్లీ పోదాము. అందరం కలిసి ప్రభుత్వం వద్ద ధర్నా చేద్దాము. అనుమతులు తెచ్చుకుందామని మాట్లాడండి తప్ప, అనుమతులు లేవు కాబట్టి ప్రాజెక్టులు సాగవు అని సన్నాయి నొక్కులు నొక్కవద్దు.

డబ్బు లేదు, డబ్బు ఎవరిస్తారు? అని ఎందుకు అడుగుతున్నాము? ఒక స్పిరిట్‌తో మనం ప్రాజెక్టులు నిర్మించడానికి సోర్సు ఉందా లేదా అన్నది అనుమాన నివృత్తి కోసం అడగాలి తప్ప, డబ్బు రాకూడదు అన్న కోరికతో డబ్బు ఇచ్చేవాడి విశాలత్వాన్ని కుంచించుకుపోయే విధంగా ఆ ధోరణిలో మాట్లాడవద్దు.

చంద్రబాబు నాయుడు గారు పవర్‌లో ఉన్నపుడు పదే పదే ఒక మాట చెప్పే వారు. మీ మైండ్ సెట్ మార్చుకోండి, మీ మైండ్ సెట్ మార్చుకోండి. అని.

మ.12.50

అధ్యక్షా, ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు రోడ్లు బిల్డింగ్స్ నుంచి కాస్తా ప్రాజెక్టులవైపు, ఫ్యాక్టరీలవైపు మైండ్‌సెట్ మార్చుకోవడం మంచిదని నా సలహా. అట్లా మైండ్‌సెట్ సహకరిస్తే తప్పనిసరిగా ఈ రాష్ట్రం వీలైనంత ముందుకు సాగే అవకాశం వున్నది. ఈ నాడు లఘు చర్చ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ఎట్లా అని, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ముఖ్యమైన అవసరం డబ్బులతోబాటు, అనుమతులతోబాటు, ప్రతిపక్షాల సహకారం కూడా అవసరం . ఈ మూడు వుంటేనే ప్రాజెక్టులు ముందుకు సాగుతాయి అనేది నేను చెప్పదల్చుకున్న అంశం . ప్రాజెక్ట్సు విషయాలు అన్నిటితో ఒక శ్వేత పత్రం ప్రకటిస్తే మంచిది అనేది మా డిమాండ్. మొత్తం ప్రాజెక్టులు అన్నీ ఒకేసారి పూర్తి చేయాలన్నప్పుడు వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ వెనుకబడిన ప్రాంతాల్లో తెలంగాణాలో ప్రాజెక్టులు ఏమి ప్రారంభం చేశారు అండీ. ఎల్లంపల్లీ, దేవాదుల, దుమ్ముగూడెం ప్రాజెక్టులు. శ్రీరామ్‌సాగర్ రెండవ దశ, వరద కాలువ 5 సంవత్సరాల లిస్టులోకి పోయింది, శ్రీరామ్‌సాగర్ రెండవ దశ 5 సంవత్సరాల లిస్టులోకి పోయింది. దుమ్ముగూడెం ఏ లిస్టులో వున్నది అర్ధం కావడం లేదు. ఇచ్చంపల్లి లేదు, ఎల్లంపల్లి కొంత చేశారు. దేవాదుల మాత్రం 2 సంవత్సరాల లిస్టులో వున్నది. కాని దేవాదుల కూడా మొదట అనుకున్నట్లుగా కాకుండా చాలా సందేహాలు వస్తున్నాయి. బీమ్‌ఘనపురం నుంచి రామప్ప చెరువుకి వచ్చి తరువాత చలివాగు ప్రాజెక్టుకి వచ్చి తరువాత ధర్మసాగర్ అంటే 5 దశల ఎత్తిపోతుల పథకం . దానికి ఆ రూపంలో కాకుండా స్ట్రైట్ పైపు లైన్ వేసి చలివాగు ప్రాజెక్టును ఎత్తి వేస్తారు. రామప్ప చెరువుకి పోనేపోవడం లేదని దానివల్ల లక్ష జనాభా వున్న ప రికాలకు మంచినీటి సౌకర్యం దొరికే అవకాశం లేదని మొత్తం వరంగల్ జిల్లా ప్రజలు అంతా ఆంధోళన చెందుతున్నారు. కాబట్టి ఇవ్వక,ఇవ్వక తెలంగాణాకు ఒక ప్రాజెక్టు ఇచ్చి దానికి కూడా స్కీమ్ కోతవేసే విధానం కాకుండా స్పష్టంగా వెనుకబడిన తెలంగాణాకు ప్రాజెక్టులు ఇచ్చే విధంగా వెనుకబడిన ఉత్తరాంధ్రకు జంధ్యావతి, తోటపల్లి ప్రాజెక్టులు సకాలంలో పూర్తి అయ్యే విధంగా రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాలు అనంతపూర్, మహాబూబ్‌నగర్ జిల్లాలకు ప్రాజెక్టులు ఇచ్చే విధంగా ఆ రూపకల్పన ఉండాలి, ప్రయారిటి మార్చాలి, డబ్బు కేటాయింపులో కూడా ఆ రకమైన ప్రాధాన్యత ఉండాలి అప్పుడు మాత్రమే వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం చేకూరుతుందని మా డిమాండ్. నిర్వాసితులకు వాళ్ల అవసరాలు పూర్తి అయిన తరువాత మాత్రమే ప్రాజెక్టులు, డ్యామ్, కాల్వలు చేయాలి తప్ప, నిర్వాసితులకు ఇళ్లు చూపించకుండా, భూమి చూపించకుండా ప్రాజెక్టు పనులు చేపట్ట కూడదు. ఆ విధంగా చట్టం సవరణ చేయాలి . మహారాష్ట్రలో ఇట్లాంటి చట్టం కూడా తెచ్చారని ఈ మధ్య పిఎసి మీటింగ్‌లో చర్చ వచ్చింది. ఇట్లాంటి విషయాలను స్టడీ చేసి మహారాష్ట్రలో నిర్వాసితులకు సమస్యలను పరిష్కరించిన విధంగానే ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలనే విధంగా ఒక చట్టాన్ని తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ డిమాండ్ తోటి ప్రభుత్వం ఏకీభవించి అవసరమైన ప్రకటనలో జవాబు చెప్పాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ప్రజల ఆంకాంక్షల మేరకు మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా మన పాత్ర కూడా మారాలిఅన్ని పార్టీల వాళ్లు ఆలోచించుకోవటం అవసరం , ప్రాజెక్టులకు సహకరించి చేయూత ఇవ్వడం అవసరం అని మా పార్టీ తరుపున విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రాజెక్టులు టెండర్లుకు ఈ రోజు రాష్ట్రంలో చర్చ నియాంశంగా ఉన్నది. మన రాష్ట్రం ఒకప్పుడు అన్నపూర్ణగా పేరుపొందిన రాష్ట్రం . ఇప్పుడు దుర్భిక్షంగా కరువుకాటకాలకు నిలయంగా ఉన్న పరిస్థితిని ఒకసారి లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరం వున్నది. మన రాష్ట్రంలో కృష్ణ, గోదావరి, పెన్నా ప్రధానమైన నదులు. ఇంకా 37 చిన్ననదులు ఉన్నప్పటికి వీటిని ఉపయోగించుకోవడం లేదు. వీటిని మనం సాగు నీరు ప్రాజెక్టులుగా మల్చుకోవడంలో కొంత నిర్లక్ష్యం జరిగింది ఇవి అన్ని గమనించవలసిన అవసరం వున్నది. కృష్ణా జలాలకు సంబంధించి 1973లో బచావత్ ట్రిబునల్ ఏర్పాటు చేయబడింది. 1976లో వారు రిపోర్టు ఇచ్చారు. స్పష్టంగా వారు సుదీర్ఘంగా చర్చించి అంతర్ రాష్ట్రాలను పరిశీలనలోకి తీసుకొని 749 టిఎంసిలు అప్పటికే ప్రాజెక్టులు వాడుకోవడానికి నిర్మించబడి ఉన్నాయి. కాబట్టి 811 టిఎంసిలు నీరు వాడుకోవాడానికి అవకాశం వున్నదని చాల స్పష్టంగా చెప్పారు. అలాగే గోదావరి జలాలను సంబంధించి 1976 నుంచి 1982 వరకు సుదీర్ఘంగా పరిశీలన చేసి 1480 టిఎంసిల నీరు ఉపయోగించుకోడానికి అవకాశం వుందని తీర్పు ఇచ్చారు. ఈ రోజు చూస్తే కృష్ణ జలాలను పూర్తిగా వినియోగించుకుంటున్నాము. కాకపోతే కర్నాటక వాళ్లు ఆల్‌మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు నిర్మించిన తరువాత మనకు నీరు రాకుండా పోయాయి. నాగార్జునసాగర్, శ్రీసైలం ప్రాజెక్టులలో నీరు లేకుండా తపించే పరిస్థితి వున్నది. ఈ సంవత్సరం అందరం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని నివేదించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మనం గోదావరి జలాలకు సంబంధించి పరిశీలన లోతుగా ఆలోచిస్తే 1480 టిఎంసి నీటిని ఉపయోగించుకోమని బచావత్ ట్రిబునల్ 1980లో చెబితే 24 సంవత్సరాలుగా ఇప్పుడిప్పుడే మనం చూసుకుంటే కేవలం 663 టిఎంసిల నీటిని ఉపయోగించుకుంటున్నాము. మిగతా నీరు ఎందుకు ఉపయోగించుకోలేకపోయాము. ఇవాళ తెలంగాణా ప్రాంతంలో ఒక పెద్ద చర్చ ఉన్నది. తెలంగాణా చారిత్రాత్మకంగా వెనకబ డ్డది, నిజాం కాలంలో దగాపడ్డది. ఇవాల్టికి కూడా భారత కమ్యునిష్టు పార్టీ అనేక సందర్భాలలో ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చింది. గోదావరి జలాలను వినియోగంలోకి తీసుకురండి, తెలంగాణా ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేయండి. గోదావరి నది వంపులో ప్రవహిస్తున్నది, తెలంగాణా మెరక మీద ఉన్నది అందువల్ల దీనికి ప్రత్యామ్నాయ మార్గం లేదా, ఎత్తిపోతల ద్వారా తప్పితే మార్గం లేదా అని చెబుతూ వచ్చాము. ఇక్కడ ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఏర్పడుతున్నది. మనకు తెలుసు 1964 సంవత్సరంలో శ్రీరామ్‌సాగర్, పోచంపాడు ప్రాజెక్టులకు నెహ్రూగారు శంఖుస్థాపన చేశారు. ఇప్పటికి రెండవ ఫేజ్ పూర్తి కాని దశలో ఉన్నది అంటే ఇవాళ చర్చించుకోవలసిన అవసరం ఉన్నది. అలాగే గోదావరి జలాల వినియోగానికి సంబంధించి కూడా మనం ఉపయోగించుకోవలసిన అవసరం వున్నదని చెప్పి అనేక సందర్భాలలో మేము పోరాట ఉద్యమాలు నిర్వహించాము. 1999 సంవత్సరంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు ఇందిరాపార్కు వద్ద అమరణ నిరాహారదీక్ష చేశారు. అప్పుడు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నారు. ఈ సభలో పెద్ద చర్చ జరిగింది అన్ని పార్టీల వాళ్లు కూడా పాల్గొన్నారు. నిజంగా తెలంగాణాకి అన్యాయం జరుగుతావున్నది గోదావరి జలాలు వినియోగం చేసుకోవలసిన అవసరం వున్నది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు గోదావరి జలాల వినియోగ అథారిటికి వారే చైర్మన్‌గా ఉండి అతి త్వరగా గోదావరి జలాలు వినియోగంలోకి తీసుకొచ్చి తెలంగాణా ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేస్తామని చెప్పారు. నేను అడుగుతున్నాను ఏమి చేశారు? గోదావరి జలాలు వినియోగం ఎందుకు చేయలేకపోయారు? ఎందుకు నిర్లక్ష్యం చేశారు? మేము చెబుతూ వచ్చాము, తెలంగాణా వెనుకబడ్డది అని 2000 డిసెంబరు 15 వతేదీన చెప్పాము. ఇవాళ చారిత్రాత్మక వెనుబడ్డ తెలంగాణాను, రాయలసీమ ప్రాంతంలో చాలా వెనుకబడ్డ ప్రాంతాలకు ఒకే గాటినకట్టకూడదు. చారిత్రాకంగా వెనుకబడిన తెలంగాణా పట్ల ప్రత్యే కమైన ప్రయత్నం చేయండి అని మేము ప్రభుత్వానికి చెబితే, చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లుగానే నిర్లక్ష్యం చేశారు. అందువల్ల ఇవాళ టిఆర్ఎస్ పార్టీ పుట్టింది అంటే చంద్రబాబునాయుడుగారు అనుసరించిన విధానం మూలంగానే టిఆర్ఎస్ పార్టీ అవిర్భవించిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. గోదావరి జలాల వినియెగానికి సంబంధించి ఏమి జరిగింది. శ్రీరామ్‌సాగర్ వరద కాలువ 1993లో శంఖుస్థాపన చేశారు.1997లో అనుమతులు వచ్చాయి. ఇవాళ ఎన్ని సంవత్సరాలు అవుతున్నాయి. ప్రతి సంవత్సరం 20 కోట్ల రూపాయలు కేటాయించారు. మొన్న లెక్క చూస్తే 60 కోట్లరూపాయలుఖర్చు పెట్టారు. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేసింది అనే విషయాన్ని గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉన్నది.

మ.1.00

1480 టి.ఎం.సి.ల నీటిలో 667 టి.ఎం.సి.లు మాత్రమే ఉపయోగించుకుంటున్నాము. మిగతా నీటికి సంబంధించి హడావుడిగా దేవాదులకు శంఖుస్థాపన చేసి రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తామన్నారు. ఎత్తిపోతల పథకంద్వారా కరీంనగర్, వరంగల్ జిల్లాలకు నీరందించటానికి ప్లాన్‌చేశారు. అది ఇంకా పూర్తికాలేదు. అది ఏ దశలో ఉన్నది? రెండు సంవత్సరాల్లో పూర్తిచేస్తామన్నది మూడున్నర సంవత్సరాలు దాటినా పూర్తికాలేదు. మండల, జిల్లాపరిషత్ ఎన్నికలకు ముందు శంఖుస్థాపన చేశారు.

దుమ్ముగూడెంకు సంబంధించి పెద్ద చర్చే జరుగుతోంది. దాని పరిస్థితి ఏమిటి? ఆ ప్రాజెక్ట్‌లయొక్క పర్యవసానం ఏమిటి? విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి అది ఆనాడు ప్లాన్ చేయటం జరిగింది. సర్ ఆర్థర్ కాటన్ లాకులద్వారా పడవలు నడుస్తున్న బ్యారేజ్ అది. ఈనాడు దానిని కేవలం 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేసే ప్రాజెక్ట్‌గా మాత్రమే ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆస్ట్రియా ప్రభుత్వంకూడా అంగీకరించిందని ప్రభుత్వంద్వారా తెలిసింది. దానిని బహుళార్థసాధక ప్రాజెక్ట్‌గా రూపకల్పనచేసి అందుకు అనుగుణంగా సర్వే చేయించి ప్రాజెక్ట్ నిర్మించాలి. నిజానికి అక్కడ 34.5 టి.ఎం.సి.ల నీటిని నిల్వచేసుకోవటానికి అవకాశం ఉన్నది. దుమ్ముగూడెంనుండి 118 టి.ఎం.సి.ల నీటిని నాగార్జునసాగర్‌కు తరలించే పథకం కూడా ఒకటి ఉన్నది. 157 అడుగుల ఎత్తుకు దీనిని పెంచటానికి, నీరు బ్యారేజ్‌నుండి తీసుకుపోవటానికి అవకాశం ఉన్నది. దీనిద్వారా ఖమ్మం జిల్లాలో 2,70,000 ఎకరాల్లో, కృష్ణా జిల్లాలో 20,000 ఎకరాల్లో, పశ్చిమగోదావరి జిల్లాలో 30,000 ఎకరాల్లో నీరు పారటానికి అవకాశం ఉన్నది. కనుక ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రత్యేకంగా పరిశీలనచేసి నిర్ణయాలు తీసుకోవాలి.

పులిచింతలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు హడావుడిగా భూమిపూజ చేయటంవల్ల రాష్ట్రంలో, తెలంగాణా ప్రాంతంలో కొంత చర్చ జరిగింది. ఈ పులిచింతలను ఎందుకు ఇంత తొందరగా చేస్తున్నారని బడ్జెట్ సందర్భంగా, గవర్నర్ ప్రసంగం సందర్భంగా మేము ప్రస్తావించటం జరిగింది. మా పార్టీ వైఖరి స్పష్టంగా చెప్పాము. నాగార్జునసాగర్‌లో విద్యుదుత్పాదనకు ఉపయోగిస్తున్న 11 టి.ఎం.సి.ల నీటిని తిరిగి ఉపయోగించుకోవటానికి వీలుగా టేల్ పాండ్ నిర్మాణాన్ని చేపట్టమని చెప్పాము. టేల్ పాండ్ నిర్మాణం తరువాత పులిచింతల నిర్మాణం చేపడితే అభ్యంతరం లేదని చెప్పాము. ప్రభుత్వం ఇటువంటి నిర్లక్ష్య వైఖరి ఎందుకు తీసుకుంటుందనేది తెలంగాణా ప్రాంతంలో చర్చకు రావటం జరిగింది. టేల్ పాండ్ నిర్మాణాన్ని చేపట్టటంతోపాటు పులిచింతల ప్రాజెక్ట్‌క్రింద ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న నిర్వాసితులు నష్టపరిహారం కోసం కోర్టులచుట్టూ తిరగే గతి పట్టించకుండా తక్షణమే ఇప్పంచే ప్రయత్నం చేయాలి.

పోలవరం ప్రాజెక్ట్‌కు భూమిపూజ చేసినప్పుడు మరోమారు ఈ ప్రభుత్వం ఎటుపోతోంది, ఏమిటి అనే చర్చ జరిగింది. పోలవరంనుండి నాగార్జునసాగర్‌కు 84 టి.ఎం.సి.ల నీటిని తరలించి కృష్ణా డెల్టా అవసరాలకు వినియోగించాలనే ఆలోచన చేస్తున్నారు. పోలవరంను 157 అడుగుల ఎత్తుకు పెంచటంవలన ఖమ్మం జిల్లాలో 279 గ్రామాలు ముంపుకు గురవుతాయి. 1,09,000 మంది ప్రజలు నిర్వాసితులు అవుతారు. అందులో సుమారు 50,000 మంది ఎస్.టి. జనాభా ముంపుకు గురవుతుంది. దీనికి సంబంధించి 720 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుందని ప్రభుత్వం లెక్కలు చెబుతుంది. గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ముంపుకు గురవుతున్నాయి కాబట్టి ఈ ముంపుకు గురయ్యే ప్రాంతాన్ని తగ్గించటానికి ప్రయత్నించాలి. ఇందుకుగాను ప్రాజెక్ట్ ఎత్తును 110 అడుగుల ఎత్తుకు పరిమితం చేసినట్లయితే 8 మండలాలను ముంపునుండి తప్పించే అవకాశం ఉన్నది. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఆలోచన చేయాలి.

హంద్రీ–నీవాకు సంబంధించి కూడా ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉండవలసిన అవసరం ఉన్నది. 8 ప్రాజెక్ట్‌లను 2 సంవత్సరాల కాలంలో పూర్తిచేస్తామని చెప్పారు. మొత్తం 26 ప్రాజెక్ట్‌లను 5 సంవత్సరాల కాలవ్యవధిలో పూర్తిచేస్తామని అన్నారు.

ఇవికాకుండా ఇంకా 4 ప్రాజెక్ట్‌లను అదనంగా తీసుకున్నారు. పోలవరం, దుమ్ముగూడెం, ఎల్లంపల్లి, ఇచ్చంపల్లి కూడా చెప్పారు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కు సర్వే ఉందా, లేదా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. ఇచ్చంపల్లి మూడు రాష్ట్రాలకు సంబంధించిన అంశం. ఇది కొంత వివాదంలో ఉన్నది. రూ.46,000 కోట్లు వెచ్చించి ఈ ప్రాజెక్ట్‌లన్నీ 5 సంవత్సరాల కాలంలో పూర్తిచేస్తామనే హామీ ప్రభుత్వం ఇచ్చింది. ఈ ప్రభుత్వం ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందనే విషయం నేడు చర్చనీయాంశంగా మారింది. రూ.46,000 కోట్లు వెచ్చించి ఈ ప్రాజెక్ట్‌లన్నీ 5 సంవత్సరాల కాలంలో పూర్తిచేస్తామని ప్రభుత్వం ముందుకురావటం అభినందనీయం. అయితే దీనిపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. కాబట్టి వాట న్నింటినీ కూలంకషంగా చర్చించాలి. రూ.46,000 కోట్లు ఎక్కడనుండి తెస్తారు, ఏవిధంగా సమీకరిస్తారనేది పరిశీలించాలి. ముఖ్యమంత్రిగారితో రెండు, మూడు సందర్భాలలో మాట్లాడినప్పుడు బ్యాంకులు, వివిధ సంస్థలు డబ్బు సమకూర్చటానికి ముందుకురావటం జరిగిందని, జలయజ్ఞం మాదిరిగా దీనిని చేస్తామని, రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా చేయాలనే చిత్తశద్ధితో తాము ఉన్నామని చెబుతూ వచ్చారు. ఈనాడు వాటిని పరిశీలనచేయవలసిన అవసరం ఉన్నది. ఈ సంవత్సరం అందుకొరకు రూ.4,000 కోట్లు కేటాయించారు. మిగిలిన నాలుగు సంవత్సరాల్లో ప్రతి సంవత్సరం సుమారు 16,000 కోట్లు కేటాయిస్తే తప్పితే ఈ 5 సంవత్సరాల కాలంలో ప్రాజెక్ట్‌లు పూర్తిచేసుకోలేమనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము.

సిబ్బంది విషయానికొస్తే సాంకేతిక నైపుణ్యం కలిగిన ఎ.ఇ., జె.ఇ. కేటగిరీలో సుమారు 1900 ఖాళీలు ఉన్నాయి. 300 పోస్ట్‌లు భర్తీచేశారు, మరో 700 పోస్ట్‌లు భర్తీచేసామంటున్నారు. చాలామంది ఇ.ఇ.లుగా, ఎస్.ఇ.లుగా, సి.ఇ.లుగా ప్రమోట్ అయ్యారు. ప్రమోషన్స్‌వలన మరో 300, 400 ఖాళీలు ఏర్పడ్డాయి. సమారు 1900 ఖాళీలను ఉంచుకుని ప్రాజెక్ట్‌ల నిర్మాణం ఏవిధంగా పూర్తిచేస్తారు? సాంకేతికపరమైన నిపుణులు లేకుండా, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న టెక్నికల్ ఆఫీసర్స్ లేకుండా ప్రాజెక్ట్‌ల నిర్మాణం ఎలా సాగుతుంది? మా పార్టీకే కాదు చాలామంది ప్రజలకు ఈ అనుమానాలు ఉన్నాయి. ఎవరైనా కాంట్రాక్టర్ ద్వారా లేక కన్‌సల్టింగ్ ఏజెంట్‌ను తీసుకుంటున్నారా, వారిద్వారానే చేపిస్తారా అనే అనుమానాలు ఉన్నాయి. ఆవిధంగా చేపిస్తే నాణ్యత ఉండదనేందుకు కె.సి. కెనాల్ పనులే ఉదాహరణ. కె.సి. కెనాల్ పనుల్లో నాణ్యత లేని పనులు జరిగాయనే విషయంలో అనేకసార్లు చర్చ జరిగింది. మెట్‌పల్లివద్ద ఉన్న కెనాల్‌కు గండిపడ్డ విషయం ఈరోజు పేపర్‌లో కూడా వచ్చింది. అధునాతన పద్ధతుల్లో కెనాల్ పనులు చేపిస్తామని ఆనాడు చెప్పినప్పటికీ పనుల్లో నాణ్యత లేనందువల్ల గండ్లుపడుతున్నాయి. ప్రాజెక్ట్‌లు నాలుగు రోజులకొరకో లేక సంవత్సరం కొరకో ఏర్పాటుచేసుకునేవి కావు. సంవత్సరాల తరబడి త్రాగునీరు, సాగునీరు అందించే ఉద్దేశ్యంతో మనం ప్రాజెక్ట్‌లు ఏర్పాటుచేసుకోదలచాము. అందుకుగాను సాంకేతిక సిబ్బందికి సంబంధించి ప్రభుత్వంవైపునుండి స్పష్టమైన ఆలోచన రావాలి.

ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విషయంలో మరోరకమైన చర్చ కూడా జరుగుతోంది. టెండర్స్‌కు సంబంధించి ఇ.పి.సి. సిస్టమ్ అనేది ప్రవేశపెట్టబడింది. దేవాదులనుండే ఈ సిస్టమ్ ప్రవేశపెట్టబడింది. టెండర్స్‌కు సంబంధించి రూ.100 కోట్ల ఇరిగేషన్ వర్క్స్‌పై ఒకే సంవత్సరంలో పనిచేసినవారు, రూ.400 కోట్లు ఇరిగేషన్ వర్క్స్‌పై రెండు సంవత్సరాల్లో పనిచేసినవారు, మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఉన్నవారు, ఐ.ఎస్.ఓ. సర్టిఫికేషన్ ఉన్నవారందరూ అర్హులని మొట్టమొదట నిబంధనలుగా పెట్టుకోవటం జరిగింది.

మ.1.10

దాని పైన రెండు కంపెనీలు మాత్రమే వచ్చాయి. మళ్లీ దానిని రిలాక్స్ చేసి మన రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ లేకున్నా పరవాలేదని, జాయింట్ వెంచర్‌లో ఒకరికున్నా పరవాలేదనే పద్ధతుల్లో నిబంధనలను సడలించడం వల్ల మరో ఏడు కంపెనీలు వస్తే మొత్తం తొమ్మిది కంపెనీలకే ఈ టెండర్లను కట్టబెట్టడం జరిగిందని ఈ రకమైన చర్చ వచ్చింది. వాళ్లు హైకోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్న విషయం గురించి, తొమ్మిది కంపెనీలకే టెండర్లు కట్టబెట్టడం గురించి ప్రతిపక్ష నాయకులుచా లా లోతుగా వివరంగా మాట్లాడారు.గతంలో ముఖ్యమంత్రిగా పని చేశారు కాబట్టి ఆ అనుభవంతో వారు మాట్లాడి వుంటారు. అయితే గతంలో కూడా

ఈ టెండర్స్ విషయంలో అనేక అవకతవకలు జరిగిన విషయాలను మనం గుర్తుంచుకోవలసిన అవసరముంది. ఈరకంగా రాష్ట్రంలో కాంట్రాక్టర్ల రాజ్యం కొనసాగుతున్నదని వారు చెప్పిన విషయాలను,టెండర్ల విషయంలో గతంలో జరిగిన తప్పులను గుర్తు చేస్తున్నాను. అయితే గతంలో తప్పులు జరిగాయి కాబట్టి అలాంటి తప్పులు ఇప్పుడు కూడా జరగవలసిన అవసరం లేదని నా భావన. కాబట్టి ఈ ప్రభుత్వం గతంలో జరిగిన తప్పులు జరగకుండా పారదర్శకతతో, జవాబుదారీతనంతో ఈ పనులు చేపట్టాలని నా అభిప్రాయం. అయితే చిన్న చిన్న తప్పుల్ని కూడా చిలవలు పలవలు చేసి మాట్లాడడం సమంజసం కాదు. హై కోర్టు నుండి సుప్రీం కోర్టుకు ఎందుకుపోలేదని, అలా పోయివుంటే రు. 1300 కోట్ల భారం ఈ ఖజానాపై పడివుండేది కాదని ప్రధాన ప్రతిపక్ష నాయకులు చెప్పారు.అయితే వాస్తవంగా ఏమైంది అసలు? దీనికి సంబంధించి వాస్తవవిషయాలనుప్రజలకు చెప్పవలసిన అవసరముంది. ఈ టెండర్స్ జరిగిన వాటికి సంబంధించి ఎస్టిమెట్స్ ఎవరు వేశారు? కన్సల్టింగ్ ఏజన్సీస్ వేశారా? లేకపోతే మన ఇంజనీర్లే వేశారా? అసలు వీటిని ధృవీకరించారా? ఈ ఎస్టిమేట్స్‌ను ఏరకంగాప్రిపేర్ చేశారు? ఏరకంగా నిర్ధారించారు? ఎస్టిమేట్స్‌లో కోట్ చేసిన రేట్స్‌కు, టెండర్స్‌లో కోట్ చేసిన రేట్స్‌కు డిఫరెన్స్ వుందా? వుంటే ఎక్కువ వుందా లేక తక్కువ వుందా? ఎర్త్‌వర్క్ పనులను మాన్యువల్‌గా చేస్తే తక్కువ అవుతుందా లేక మిషనరీ కాని పొక్లెయిన్స్ కాని వుపయోగించి చేస్తే తక్కువ అవుతుందా?మాన్యువల్‌గా కంటే మిషనరీతో చేస్తేనే తక్కువ అవుతుందంటున్నారు. ఇలాంటి విషయాలకు సంబంధించిన అనుమానాలున్నాయి. ఇలాంటి అన్ని విషయాల్లో ప్రభుత్వం పారదర్శకత పాటించవలసిన అవసరముంది. ఉదాహరణకు గతంలో వరద కాలువ ఎర్త్ వర్క్ విషయంలో నిపుణులతో మాట్లాడినప్పుడు ఒక కిలోమీటర్ త్రవ్వకానికి నాలుగు కోట్ల రూపాయలు అవుతుందని మొదట చెప్పడం జరిగింది. తీరా చూస్తే అది ఇంప్లిమెంట్ చేసినప్పుడు తొమ్మిది కోట్ల నుండి 11 కోట్లకు చేరుకుంది. తరువాతవాస్తవ విషయాలుపూర్తిగా తెలుసుకుంటే కాలువ త్రవ్వకమే కాదు ప్రాజెక్ట్స్ పనులుఅన్నీ పూర్తి చేయడానికి ఈ రకమైన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఈ విధంగా డిఫరెన్స్ ఆఫ్ రేట్స్ గురించి, ఇలాంటి విషయాల గురించి చాలా స్పష్టంగా ఏదో తెలుగుదేశం పార్టీవాళ్లు ఆరోపణలు చేశారనో, ఏదో

మాట్లాడుతున్నారనో కాకుండా ప్రజలకు పారదర్శకతతో అన్ని విషయాలు ప్రజలకు చెప్పవలసిన అవసరముందని నా అభిప్రాయం . గతంలో వున్న సిస్టంకు ఇప్పుడున్న సిస్టంకు మార్పు వచ్చిందా? వస్తే ఎలాంటి మార్పు వచ్చింది? ఈ ప్రభుత్వం మార్చి వే సిన అంశాల గురించి సవివరమైన పద్ధతిలో చెబితే ప్రజలకు ఎలాంటి అనుమానాలకు కాని సందేహాలకు కాని లోను కాకుండా వుంటారు. ఈ సిస్టంలో వున్న వాటికి గతంలో వున్న వాటికీ తేడాలంటే వాటిని చాలా స్పష్టంగా వివరించాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఇ పి సి కి సంబంధించిప్రజల్లో ఒక రకమైన అనుమానాలు, సందేహాలున్నాయి. మొత్తం ఎస్టిమేట్స్, తరువాత ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ అనీ వారే చేస్తారా? దానికి సంబంధించి అజమాయిషీ, దానిపై ఎప్పటికప్పుడు చెకప్ చేసే విధానానికి సంబంధించి మన ఇంజనీర్లలో పరిపూర్ణమైన అవగాహన, చైతన్యం సమకూర్చుకునేదానికి తగిన వాతావరణం మనం వాళ్లకు ఏర్పాటు చేస్తున్నామా లేదా? ఇలాంటి విషయాల్లో మన ఇంజనీర్ల అనుభవం చాలకపోతే కనీసం ట్రెయినింగ్ అయినా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామా? ఇలాంటి ప్రాజెక్టు నిర్మాణాల విషయంలో ఇతర రాష్ట్రాల్లో కాని లేదా ఇతర దేశాల్లో కాని అనుసరించే విధానాల గురించిన అవగాహన, శిక్షణ మన ఇంజనీర్లకు కల్పించే విషయాలకు సంబంధించి లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరముంది. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన విషయానికి వస్తే ప్రాజెక్టులు లేకపోతే టెండర్లు లేవు, టెండర్లు లేకపోతే ప్రాజెక్టుల నిర్మాణం జరగదు. మా పార్టీఒకవైపు ప్రాజెక్టుల నిర్మాణం ప్రాధాన్యతా క్రమంలో కొనసాగాలని కోరుతూనే మరోవైపు గోదావరి జలాల వినియోగం విషయంలో తెలంగాణా ప్రజలకున్న అనుమానాలను నివృత్తి చేయడానికి ప్రాధాన్యత నివ్వవలసిన అవసరముందని అభిప్రాయపడుతున్నది.మేము ఇలా అడగానికి కూడా అర్థం వున్నది. ఒక ప్రాముఖ్యత వున్నది. మేము అడగడంలో వాస్తవాలున్నాయి. 1480 టి ఎమ్ సిల నీటిని వుపయోగించుకోవచ్చునన్న బచావత్ ట్రిబ్యునల్ అవార్డును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం అందరికీ తెలుసు.కాని ఈ ప్రభుత్వం ( ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నది కాబట్టి ఎప్పటికప్పుడు వాటి నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం లేకుండా ఆ ప్రాజెక్టులకు సంబంధించిన ఇంజనీర్ల రిక్రూట్‌మెంట్ విషయంలో కాని మిగతా విషయాలలో కాని అనేక జాగ్రతలు తీసుకోవలసిన అవసరముంది. అట్లాగే క్రిష్ణా జలాలకు సంబంధించి పోలవరం

నీటిని అక్కడికి తీసుకుపోయే విషయంలో కొన్ని అనుమానాలున్నాయి. ఇలాంటి విషయాలను లోతుగా అధ్యయనం చేయాలి. ఎందుకంటే తెలంగాణాలో నీటిసరఫరా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామంటే అక్కడ నుండి నీరు తీసుకొనిపోయి గోదావరి జలాల నీరు మూడు వేల టి.యం.సిలు వృథాగా సముద్రంలో కలిసిపోతుంటే దానిని వృథాగా పోకుండా సద్వినియోగం చేస్తుంటే తెలంగాణ ప్రజలు గుడ్డిగా వ్యతిరేకించేవారు కాదు. 1480 టి.యం.సిల నీరు ఉపయోగించుకోవచ్చునని బచావత్ ట్రిబునల్ చెప్పినప్పటికీ గత 24 సంవత్సరాలు అశ్రద్ధ చేయడం వల్ల చుక్క నీరు కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఎస్.ఆర్.ఎస్.పిని చూస్తే దాన్ని పై లెవల్‌లో నిర్మించడం వల్ల మహారాష్ట్రలో వర్షాలు వస్తే తప్ప దానికి నీరు రాదు.

ఈ ప్రాజెక్టు లో నీరు సక్రమంగా చేరకపోవడం వలన అదిలాబాద్, కరీంగనర్, వరంగల్ , నిజామాబాద్, మెదక్ జిల్లాలలో నీటి కొరత ఏర్పడింది. దీనిని దృష్టిల పెట్టుకొనిఎల్లంపల్లి వద్ద ముఖ్యమంత్రి గారు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కి శంఖుస్థాపన చేసారు. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారికి అప్పుడే చెప్పాము. 148 అడుగుల ఎత్తుతో నిర్మాణం చేస్తేనే 63 టి.యం.సీల నీరు నిల్వ ఉండడానికి అవకాశం ఉంటుంది. తద్వారా కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాలకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పాము. అయితే, 143.5 అడుగులకే నిర్మాణం చేయడానికి టెండర్స్ పిలిచారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా శాసనసభ్యులందరం ముఖ్యమంత్రి గారికి విన్నవించగా ఆయన అక్కడే చెప్పడం జరిగింది. దీనికి148 అడుగులకే ఫౌండేషన్స్ వేస్తామని దానికి శ్రీపాదరావు ప్రాజెక్టుగా నామకరణం చేసి నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటన చేసారు. అయితే దానికి సంబంధించి 148 అడుగుల ఎత్తు తోటే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తేనే తప్ప వరద కాలువతో అనుసంధానం చేయడానికి వీలవుతుంది.తద్వారా కరీంనగర్ జిల్లా మెట్ట ప్రాంతాలలో కాని కరీంనగర్ మరియు సిరిసిల్ల నియోజక వర్గాలకు సాగునీరు రాదు. అందుకే ఇటీవం సహచర శాసనసభ్యులు కె. లింగయ్య గారు అసెంబ్లీకి పాదయాత్ర చేసారు. అప్పర్ మానేరు డ్యామ్‌లో నీటి చుక్క లేదు కాబట్టి అక్కడ వరద కాలువకు మానువాడ వద్ద మిడిల్ మానేరు డ్యామ్ నిర్మాణం చేస్తే తప్ప అక్కడికి లిఫ్ట్ ద్వారా నీరు పోయే అవకాశం ఉంది. కాబట్టి దీనిని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది.నిర్మాణానికి కనీసం రెండు మూడేళ్లు పడుతుంది. అయితేమా బాధల్లా దీనికి ఇంతవరకు భూసేకరణేఇంకా ప్రారంభం కాలేదు. ఒక్క వద కాలువ భూసేకరణ కార్యక్రమమే కాయండా ప్రభుత్వం ఇప్పడు చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటి విషయంలోనూ సత్వరమే భూసేకరణ పనులు ప్రారంభించాలి. అలాగే భూ నిర్వాసితులకు ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం ఎలాంటి మధ్యదళారుల ప్రమేయం లేకుండా లోక్‌అదాలత్‌ల ద్వారా ప్రభుత్వం వారితో నేరుగా మాట్లాడిపరిహారం చెల్లింపు విషయంలో తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఎందుకంటే గతంలో ఎల్ ఎమ్ డి విషయంలో అడ్వకేట్లు మధ్య దళారులుగా వ్యవహరించి కోట్ల రూపాయలు జేబుల్లో వేసుకోవడం జరిగింది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండాకట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవరముంది. ఇక ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ ఒక భాగమైతే, ఎస్టిమేట్లు ఒక భాగం, టెండర్ల ప్రక్రియ ఒక భాగముయితే ఇంజినీర్ల రిక్రూట్‌మెంట్ వారికి తగిన శిక్షణ, నైపుణ్యం వంటివి మరో భాగంగా వుంటాయి. ఇలాంటి వాటిలోనూ మరియు టెక్నికాలిటీస్ విషయంలో కాని ఎలాంటి లోటుపాట్లకు, విమర్శలకు తావులేని పద్ధతుల్లో ఈ 30 ప్రాజెక్టులను రాబోయే ఐదు సంవత్సరాల్లో పూర్తి చేయగలిగితే కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో శాశ్వతంగా విశ్వాసం ఏర్పడుతుంది.

మ.1.20

ఇంకా ఏపార్టీకి అవకాశం వచ్చేటటువంటి పరిస్థితి ఉండదని చాలా స్పష్టంగా చెబుతున్నాను. గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచి వరుసగా కరువు బారిన పడుతున్న ప్రజలు చాలా ఆవేదనలో వున్నారు. త్రాగడానికి నీరు లేదు, సాగునీరు లేదు. ఆకలితో అలమటిస్తున్నారు, తినడానికి తిండి లే దు . అటువంటి దశలో ఈ సాగునీటి ప్రాజెక్టులను నిర్మించడానికి పూనుకోవడమంటే ఇంతకంటె మంచి కార్యక్రమం మరొకటి వుంటుందని మేము భావించడం లేదు. అయితే ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అపోహాలు, సందేహాలు, అనుమానాలు నివృత్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధాసక్తులు కనబరచవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆంధ్రప్రాంతంలో కూడా మెట్ట ప్రాంతాలున్నాయి. అలాగే రాయలసీమలో వున్న తెలుగుగంగ ప్రాజెక్టు

ఎన్ని సంవత్సరాల నుంచి నడుస్తోందో నేను ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంటే, వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో నడిచే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోనే ఈ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని చెబుతుంటే సహజంగానే అనుమానాలు ఏర్పడతాయి. కాబట్టి ఒకసారి గతాన్ని నెమరు వేసుకుని గత నిర్మాణ పనుల్లోని జాప్యాన్ని, ఆలస్యాన్ని నివారించడానికి, అందులో వుండే లొసుగులను పరిగణలోకి తీసుకుని, అక్కడ జరిగిన తప్పులను అధ్యయనం చేయడం ద్వారా కొత్తగా చేపట్టే ప్రాజెక్టుల విషయంలో జాగరూకత వహించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అధ్యక్షా, ఒక్కొక్కసారి చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఎందుకంటే పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో ఒక విషయం మా దృష్టికి వచ్చింది, ఒక వర్క్‌కు సంబంధించి రివైజ్డ్ ఎస్టిమేట్స్ అనుకుంటూ దాన్ని రూ. 8 కోట్ల వరకు తీసుకెళ్లారు, ఇటువంటి ఉదాహరణలు చాలా కనబడుతున్నాయి. ఇక కె.సి. కెనాల్ విషయం చూస్తే, అది అనేక అవకతవకలకు నిలయంగా మారిపోయిన పరిస్థితి వుంది. కెనాల్స్ ఆధునీకరణకు ఎన్ని కోట్లు ఖర్చు చేశారో, ఎన్ని కోట్లు వృధా చేశారో చెప్పలేని పరిస్థితులున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకుని, గతంలో జరిగినవి మంచివైతే స్వీకరించండి, తప్పులు జరిగింటే వాటిని త్యజించండి. హంస ఏవిధంగానైతే పాలను స్వీకరించి నీటిని వదలేస్తుందో ఆవిధంగా ప్రభుత్వం వీలైనంతవరకు ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో వ్యవహరించాలి. ఐదు సంవత్సరాలలో ఈ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామనే ప్రకటనలతో ఏవిధంగానైతే మీరు ప్రజల ముందుకు వచ్చారో, అదే వేగంతో, అదే లక్ష్యంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని సమస్యలు వచ్చినా ఎప్పటికపుడు వాటిని అధిగమిస్తూ, పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోవాలి. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవడం ద్వారా మన రాష్ట్రంలో 65 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చే అవకాశాలున్నాయి. నీళ్లు లేవని కాదు, నీళ్లున్నాయి. ఇచ్చంపల్లికి సంబంధించి ఎంతమేరకు వీలైతే అంతమేరకు నీటిని లిఫ్ట్ చేసి గోదావరి జలాలను వినియోగించుకోవచ్చు . గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటే తప్ప మన రాష్ట్రానికి భవిష్యత్తు లేదు, ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలను మన రాష్ట్రంలో ఉపయోగించుకోవడం తప్ప మరొకదారి లేదని రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శివరామకృష్ణయ్యగారు రిపోర్టులు, స్కెచ్‌లు, మ్యాప్‌లతో సహా వివరించారు. వీటిని దృష్టిలో పెట్టుకుని, ఈ గోదావరి జలాల వినియోగంలో ప్రత్యేకమైన ప్రాధాన్యతను తీసుకుని ఒక చుక్క నీరు కూడా వృధా పోకుండా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెబుతున్నాను.

అలాగే మెట్ట ప్రాంతాలకు సంబంధించి త్రాగునీరు, సాగునీటికి ప్రభుత్వం ప్రత్యేకమైన కృషి చేయవలసిన అవసరం వుందని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు టెండర్సు కు సంబంధించి నేను ఇంతకు ముందే చాలా వివరంగా చెప్పినట్లు, దీంట్లో తప్పొప్పులు జరిగాయనే ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వంలో అనేక కుంభకోణాలు జరగలేదా?
అప్పుడు వారేమీ చేశారనే దానికంటే ఇప్పుడు జాగ్రత్తగా వ్యవహరిస్తే బాగుంటుంది. గత ప్రభుత్వంలో తప్పుల జరిగాయి కాబట్టే ప్రజలు వారిని ప్రక్కన కూర్చోబెట్టారు. అందువల్ల ఈ ప్రభుత్వంలో అటువంటి తప్పులు జరగకుండా, వాస్తవాలను ప్రజల ముందుంచే పద్ధతులు అవలంబించాలి. కాంట్రాక్టర్లు ఎప్పటికపుడు రింగ్ అయ్యే పరిస్థితికి అవకాశం లేకుండా, ఈనాడు కంప్యూటర్స్‌లో టెండర్స్ పిలిచే అవకాశం వుంది కాబట్టి పారదర్శకత పెంచుకోవడానికి, జవాబుదారీతనం పెంచుకోవడానికి, ఎటువంటి అవకతవకలు జరగడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం వుందని నేను అభిప్రాయపడుతున్నాను.

అధ్యక్షా, నిజానికి ఈరోజు తెలంగాణా ప్రజలలో చాలా నిరాశ, నిస్పృహలున్నాయి. దానికి సంబంధించి మాపార్టీ తరపున అనేక సంవత్సరాల నుంచి ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తూనే వున్నాం, ఇప్పుడు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాం . మేము కొన్ని విషయాలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాం . తాడిపూడి, పుష్కర్ ఎత్తిపోతల పథకాలు పోలవరం ప్రాజెక్టులో కలుస్తాయి కాబట్టి వాటిని ఇక్కడ కలపలేదు. వాటి గురించి కూడా పరిశీలన చేయమని చెబుతున్నాం . పోలవరం నుంచి కృష్ణా డెల్టాకు తరలించే 80 టిఎంసిలు నాగార్జునసాగర్ నుంచి రావు కాబట్టి కలుపలేదు. వీటిని పరిశీలించి ఏవిధంగా చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో ఆలోచించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించడంలో

తెలంగాణా ప్రాంతంలో కొన్ని వేరే ఉద్దేశ్యాలున్నప్పటికీ , తెలంగాణాకు నీరందించిన తర్వాత గోదావరి కృష్ణా జలాలను కలిపితే ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. కాకపోతే తెలంగాణాకు ప్రాధాన్యతనిచ్చి, కేటాయింపులు చేసి గోదావరి జలాలను వినియోగించుకోవాలి. మిగిలిన నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి కాబట్టి, గోదావరి జలాలను ముందు తెలంగాణాకు ఇచ్చిన తర్వాత కృష్ణా డెల్టాకు తరలించడంలో తప్పులేదని మాపార్టీ అభిప్రాయం . నదుల అనుసంధానం, ప్రాజెక్టుల నిర్మాణం వంటి విషయాల మీద గతంలో కూడా రెండు సార్లు చర్చించుకున్నాం . మళ్లీ మరొకసారి చర్చించుకుంటూ సమయం వృధా చేయకుండా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో సహేతుకంగా ఆలోచిస్తూ, చిత్తశుద్ధితో అమలుచేయడానికి నడుం కట్టాలి. టెండర్స్‌కు సంబంధించిన అనుమానాలు, నవగ్రహాలు, 46 మంది కాంట్రాక్టర్స్‌కు కట్టబెట్టారని, అన్యాయంగా కట్టబెట్టారనే తదితర ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి కాబట్టి ఇరిగేషన్ శాఖామాత్యులు, అలాగే ముఖ్యమంత్రిగారు ఎప్పటికపుడు దీనిపై లోతుగా అధ్యయనం చేస్తున్నారు కాబట్టి, ఎప్పటికపుడు ప్రతి ప్రాజెక్టుపై పరిశీలన చేస్తున్నారు కాబట్టి పూర్తి సమాచారాన్ని ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎంతవరకైతే మనకు చిత్తశుద్ధి ఉండదో , అంతవరకు మనకున్న లక్ష్యం నెరవేర్చలేము. ఈ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో నిర్మించాలని మరొకసారి ప్రత్యేకంగా చెబుతూ, టెండర్స్‌కు సంబంధించి ఈ అనుమానాలు ఎందుకు వచ్చాయి, ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎస్టిమేషన్స్ ప్రిపరేషన్స్‌లో వున్నటువంటి తేడాలేమిటి? ఇపిసి ఎస్టిమేట్స్‌కు, మన ఇంజినీర్స్ ఎస్టిమేట్స్‌కు తేడాలేమిటి? పారదర్శకత ఏమిటి, గతంలో వున్న ఎస్టిమేట్స్‌కు, ఇప్పుడున్న ఎస్టిమేట్స్‌కు ఏమి డిఫరెన్స్ వుంది? తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలి. ఒక ఇంజినీర్ చెబుతున్నారు, ఎస్టిమేట్స్‌లో ఒక ఐదు శాతం గతంలో కంటె ఎక్కువగా వుందని. దానికి గల కారణాలేమిటో పరిశీలించండి. ఈ ఎస్టిమేట్స్‌లో వుండే తేడాలు, టెండర్స్‌లో జరిగిన అవకతవకల మీద ఏదో ప్రధాన ప్రతిపక్షమో, లేక మరెవరో విమర్శిస్తున్నారన్నది కాకుండా ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందుంచవలసిన అవసరం వుంది. టెండర్స్ విషయంలో, ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తూ, ఈ తెలంగాణా ప్రాంతం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. వెనుకబడ్డ రాయలసీమ, ఆంధ్ర ప్రాంతంలోని మెట్ట ప్రాంతాలను తీసుకోవద్దనడం లేదు, వాటిని కూడా తీసుకోవలసిన అవసరం వుంది. కాకపోతే, తెలంగాణా చారిత్రాత్మకంగా వెనుబడిన ప్రాంతం . దీనిపై ఒక ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రాజెక్టులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN : Now, the House is adjourned to meet again tomorrow at 8.30 a.m.

**(The House then adjourned at 1.27 p.m. to meet again tomorrow i.e. on Tuesday, the 14th December, 2004 at 8.30 a.m.)**

**************